RNI.No.TELTEL/2000/00272
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
www.ashishmediaservices.blogspot.com
Contant No. :9247698676

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తిగల, అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 28 || సంచిక :109 || హైదరాబాద్ || బుధవారం, మే 28, 2025 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



## టీపీసీసీలో సామాజిక న్యాయం
# సాధ్యమా?



తెలంగాణలో కుల గణన ఇటీవలే జరిగింది.
ఇది దేశమంతటా అమలు చేయాలని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ డిమాండ్
తెలంగాణ మోడల్ అనుసరించి దేశ వ్యాప్తంగా జన గణన సమయంలోనే కుల గణన జరపాలని డిమాండ్
ముందు ససేమిరా అన్న ఎన్డీఏ ప్రభుత్వం జన గణనతో పాటు కుల గణన చేస్తామని చెప్పి ఓ కొత్త రాజకీయ వ్యూహాన్ని ముందుకు తెచ్చింది.
ప్రస్తుతం బీసీ నాయకుడు అయిన బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఈ పదవిలో కొనసాగుతున్నారు.

*తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు - ఇది తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించే అత్యంత కీలకమైన పదవి. ప్రస్తుతం బీసీ నాయకుడు అయిన బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఈ పదవిలో కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రసిడెండ్ లేదా కార్యనిర్వాహక అధ్యక్షులు - పార్టీ అధ్యక్షుడికి పార్టీ కార్యక్రమాల్లో సహాయకారిగా ఉండేందుకు ఈ పదవిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం నలుగురు వర్కింగ్ ప్రసిడెంట్లను నియమిస్తున్నారు. ఇందులో పార్టీ సీనియారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ కోటాలను పరిగణలోకి తీసుకుని వర్కింగ్ ప్రసిడెంట్లను పార్టీ నియమిస్తుంది. వైస్ ప్రసిడెంట్స్ లేదా ఉపాధ్యక్షులు - టీపీసీసీలో వర్కింగ్ ప్రసిడంట్స్ తర్వాత కీలక పదవి ఇది. వీరు పార్టీ కార్యకలాపాల్లో కీలక పాత్ర వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు. అటు పీసీసీ చీఫ్ తో పాటు వర్కింగ్ ప్రసిడెంట్లతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను నిర్వర్తిస్తారు.*



## పాక్‌కు దమ్ము లేదు..

- అందుకే ఉగ్రవాదులను పంపుతోంది
- 1947లో భారతమాత రెండు ముక్కలుగా విడిపోయింది
- ఆ రాత్రే కశ్మీర్ గడ్డపై మొదటి ఉగ్ర దాడి జరిగింది
- ముజాహిదీన్ పేరుతో ఉగ్రవాదుల సహాయం తీసుకుని పాకిస్తాన్ ఇండియాలో కొంత భాగాన్ని స్వాధీనం చేసుకుంది.
- శరీరం ఎంత బలంగా లేదా ఆరోగ్యంగా ఉన్నా.. ఒక ముల్లు(ఉగ్రవాదం) నిరంతర నొప్పిని కలిగిస్తుంది

## ఒకేసారి మూడు నెలల
# సన్న బియ్యం పంపిణీ

- జూన్ ఒకటి నుంచి 30వరకు సరఫరా
- ఐదు జిల్లాల నుంచి బియ్యం దిగుమతి
- ప్రతి నెలా ఇచ్చేది 5,782 మెట్రిక్ టన్నులు
- మూడు నెలల కోటాకు 17 వేల మెట్రిక్ టన్నులు అవసరం
- స్టాక్ నిల్వకు గోదాముల కొరత



హైదరాబాద్

ఒకేసారి మూడు నెలల(జూన్, జూలై, ఆగస్టు)కు సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. జూన్ ఒకటి నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అయితే మన రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో కొంత ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. క్షేత్రస్థాయిలో వచ్చే సమస్యలను అధిగమించి మూడు నెలల కోటా ఒకేసారి ఇచ్చేందుకు జిల్లా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ విషయమై కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) లింగ్యానాయక్ పౌరసరఫరాల శాఖ అధికారులతో చర్చించారు. అనంతరం క్షేత్రస్థాయి అధికారులు, డీలర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. పంపిణీలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. సాధారణంగా నెలలో 15 రోజులు మాత్రమే బియ్యం పంపిణీ చేసేవారు.. ప్రస్తుతం ఒకేసారి మూడు నెలల కోటా ఇస్తున్నందున దువుతో సంబంధం లేకుండా లబ్ధిదారులు తీసుకెళ్లే వరకు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వం మూడు నెలల రేషన్ బియ్యం ఒకే నెలలో పంపిణీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో పలు సమస్యలు ఎదురుకానున్నాయి. గతంలో కోవిడ్ సమయంలో మాత్రమే ఒకేసారి రెండు నెలల కోటా ఇచ్చారు. ప్రస్తుతం .

## జూన్ 2న కవిత కొత్త పార్టీ ప్రకటిస్తారు

- రఘునందన్ రావు జోస్యం
- షర్మిల మాదిరి కవిత పాదయాత్ర చేస్తారన్న రఘునందన్ రావు
- దెయ్యాల మధ్య కవిత పదేళ్లు ఎలా ఉన్నారని ప్రశ్న
- తండ్రీకూతుళ్ల మధ్య మధ్యవర్తులు ఎందుకన్న రఘునందన్ రావు



## మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారు



- మోదీ పాలనలో 4వ అతిపెద్ద ఎకానమీ దేశంగా ఎదిగింది
- కాంగ్రెస్ మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయింది
- కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిందని తెలుస్తోంది
- బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్



## సిందూర రేఖ ఎంత ముఖ్యమో ప్రపంచానికి చాటాం

- ఉగ్రవాద నిర్మూలనకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉంది
- పహల్గాం ఉగ్రదాడి వెనుక ఎవరున్నా వారిని అంతమొందిస్తాం
- ముష్కరులు ఎక్కడ దాక్కున్నా విడిచిపెట్టే ప్రసక్తి లేదు
- దేశ సాయుధ బలగాలు, పౌరులు, సరిహద్దుల విషయంలో తాము ఎలాంటి రాజీ పడం



## జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను
# ఘనంగా నిర్వహించాలి

- గులాబీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు
- పార్టీ పతాకాన్ని ఎగురవేసి, పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలి
- పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా జరపాలి
- 14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలి

# సంపాదకీయం

## ప్రమాదంలో న్యాయవ్యవస్థ

దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం చాలా బలహీనపడింది. ప్రజల ప్రాతినిధ్యం అంతకంతకూ నామమాత్రంగా మారిపోయింది. అధ్యక్ష తరహా పాలనను బీజేపీ కోరుకుంటున్నదంటే అది నియంతృత్వం నెలకొల్పటానికే. దాని రాజకీయ దృక్పథం సమానత్వానికి, సమాన అవకాశాలకు, సామాజిక న్యాయానికి వ్యతిరేకం. అధికారాన్ని అడ్డం పెట్టుకుని గత పదకొండేళ్లుగా రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తూ వస్తున్నది. అందులో భాగమే ఇటీవల కాలంలో దేశ అత్యున్నత న్యాయవ్యవస్థపై మోదీ- ఆయన పరివారం దాడి. తమిళనాడు శాసనసభ ఆమోదం పొందిన పది బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదించకుండా తన వద్ద ఉంచుకోవటం సరికాదని, మూడునెలల్లోపు ఏ విషయమైనా తేల్చిచెప్పాలని ఏప్రిల్ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది, ఆ బిల్లులను ఆమో దించింది. 415 పేజీల తీర్పులో సమైక్య స్వభావం గల రాజ్యాంగ వ్యవస్థలో రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి, గవర్నర్లు గరిష్ఠంగా మూడు నెలల్లోపు ఆమోదించ టమో లేదా తిప్పి పంపిచడమో చేయాలని, అయితే వెనక్కి పంపితే తగిన కారణాలను కూడా చెప్పాలని పేర్కొంది. అంతే కాక గవర్నర్ల వ్యవహార శైలిపై రాష్ట్రాలు సుప్రీంకోర్టును ఆశ్రయించ వచ్చని రాష్ట్రాలకు స్పష్టం చేసింది. వాస్తవానికి దేశ సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగ సమైక్య స్వభావాన్ని , రాష్ట్రాల హక్కులను పరిరక్షిస్తూ తీర్పు ఇచ్చింది. గవర్నర్ చేసిన తప్పులను సరిచేసింది. గవర్నర్లు రాజ్యాంగ సహకార సమైక్య వ్యవస్థను పరిరక్షిస్తూ, రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా పనిచేయాలి అలాకాకుండా మోదీ నుండి కేంద్రం చేతుల్లో కీలుబొమ్మగా మారి రాష్ట్రాల్లో వేరే ప్రభుత్వాలు ఉన్నపుడు కేంద్రం ఆదేశాలకు అనుగుణంగా, రాజ్యాంగ విరుద్ధంగా ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేయకుండా అడుగడుగునా అడ్డుకోవడం చేస్తున్నారు.1967 తర్వాత అనేక రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు అధికారంలోకి రావడంతో కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాలు, వనరుల మధ్య తరచూ వివాదాలు తలెత్తాయి. ముఖ్యంగా 1983 తర్వాత అనేక రాష్ట్రాల్లో కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడటంతో వివాదాలు మరింత ముదిరాయి. దీంతో కేంద్ర రాష్ట్ర సంబంధాలు పరిశీలించి, మంచి సలహాలు, సమ న్వయం కోసం 1970లో తమిళనాడు ప్రభుత్వం రాజమన్నార్ కమిషన్ వేసింది.1973లో పంజాబ్లో అకాలీదళ్ ప్రభుత్వం 1973లో ఆనందపుర సాహెబ్ తీర్మానం చేసింది. ఇందిరాగాంధీ 1983లో సర్కారియా కమిషన్, తర్వాత వాజ్పేయి పూంఛ్ కమిషన్లు వేశారు. ఈ కమిషన్లు కేంద్ర రాష్ట్రాల మధ్య అధికారాలు, ఆదాయ వనరుల పంపిణీపై మంచి సలహాలు, సూచనలిచ్చాయి. కానీ ఇవన్నీ బుట్ట దాఖలయ్యాయి. రాష్ట్రాల్లో గవర్నర్ల మితిమీరిన జోక్యం ఎక్కువైంది. రాష్ట్రపతి పాలన విధించే నిబంధన 356 దుర్వినియోగమైంది. ఉమ్మడి ఏపీలో అప్పటి గవర్నర్ రాంలాల్ ప్రజాస్వామికంగా ఎన్నికైన ఎన్టీ రామారావు ప్రభుత్వాన్ని రద్దుచేసి, నాదెండ్ల భాస్కరరావును ముఖ్యమంత్రిగా నియ మించారు. అలాగే 1994లో కర్నాటకలో బొమ్మరు ప్రభు త్వాన్ని గవర్నర్ సిఫార్సులతో రాష్ట్రపతి పాలన విధించారు. ఈ పరిణామాలను న్యాయస్థానాలు ఆక్షేపించాయి. గవర్నర్లు రాజ్యాంగబద్ధ అధికారాలను అపహాస్యం చేయడంతో ,రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా రాజ్యాంగ ప్రజాస్వామిక విలువలు కాపా డాలని హితవు పలికాయి.

ఇక ప్రస్తుత విషయానికొస్తే తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి బిల్లులు అట్టిపెట్టుకోవడంపై కోర్టు తీర్పు వెలువడగానే ఉప రాష్ట్రపతి ధన్ఖర్ "న్యాయవ్యవస్థ కంటే చట్టసభలే ఎక్కువ అని, రాష్ట్రపతి నిర్ణయాలను కోర్టులు ఆక్షేపించటం సరికాదని" సుప్రీం కోర్టు తీర్పుపై ధ్వజమెత్తారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిబంధన 142 ప్రకారం పద్నాలుగు అంశాలతో సర్వోన్నత న్యాయస్థానాన్ని ప్రశ్నించారు. ఇదంతా కేంద్రంలోని బీజేపీ సర్కార్ కనుసన్నల్లోనే జరిగిందనేది వాస్తవం! మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజాస్వామ్య మూలస్తంభాలైన చట్టసభలు, కార్యనిర్వాహకవర్గం, చివరకు న్యాయ వ్యవస్థను కూడా తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టుకే సవాల్ విసరటం, సర్వోన్నత న్యాయస్థానం నిర్ణయాలను ప్రశ్నించడం ముమ్మాటికీ సరైనది కాదు. రాష్ట్రపతి ప్రశ్నలపై పరోక్షంగానైనా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ స్పందించారు. "మన ప్రజాస్వామ్య దేశంలో ఏ వ్యవస్థ గొప్పది కాదని?% భారత రాజ్యాంగం మాత్రమే సర్వోన్నతమైనదని, ప్రజాస్వామ్యంలో కీలక స్తంభాలైన శాసన, కార్యనిర్వాహక ,న్యాయ వ్యవస్థలు మూడు సమానమే"నని అన్నారు. ఈమూడు పరస్పరం గౌరవించు కోవాలని స్పష్టం చేశారు. చట్టాలు చేసే అధికారం పార్లమెంటుకు ఉందని అయితే అవి రాజ్యాంగ పరిధిలో ఉండాలని, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే అధికారం పార్లమెంటుకు లేదని, రాజ్యాంగమే అత్యున్నతమైనదని తేల్చిచెప్పారు. ఈ విషయం 1973లో కేశవనంద భారతి కేసులో పదముడు మంది సుప్రీం కోర్టు న్యాయమూర్తుల విస్తృత ధర్మాసనం కూడా ఇదే స్పష్టం చేసింది. ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా కూడా పలు వేది కలపై ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ న్యాయమూర్తుల మాటలు ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం సడలకుండా చేశాయనడంలో సందేహం లేదు.

ఇక రాష్ట్రపతి లేవనెత్తిన ప్రశ్నలకు న్యాయమూర్తులు తీర్పులోనే సమాధానమిచ్చారు. 2016లో రాష్ట్రపతికి బిల్లుల ఆమోదంపై మూడు నెలల కాల పరిమితి విధిస్తూ హోం వ్యవ హారాల శాఖ జారీ చేసిన మార్గదర్శకాల మేరకు ( మెమోరాండం) అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులు రాష్ట్రపతి మూడు నెలల్లోగా ఆమోదించాలనే గడువు ప్రకారం తీర్పు ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే ఈ తీర్పు భారత రాజ్యాంగాన్ని, సమైక్య స్ఫూర్తిని , రాష్ట్ర ప్రభుత్వాల హక్కులను కాపాడిందని, ఇది ఎంతో ఆదర్శవంతమైన తీర్పు అని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ జాస్తి చలమేశ్వర్ తిరుపతిలో ఇటీవల పాల్గొన్న ఓ కార్యక్రమంలో ప్రశంసించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కాదని న్యాయవ్యవస్థ పైనే రాష్ట్రపతి ప్రశ్నలు సంధిస్తున్న పరిస్థితులు నేడు దేశంలో ఉన్నాయని ఆయన బాధపడ్డారు. రూపంలో ఆది నుండి భారతదేశం ప్రజాస్వామికం కానీ, సారంలో నియంతృత్వంగా ఉంది. మరి ముఖ్యంగా బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటినుండి రాజ్యాంగంపైనే దాడి మొదలు పట్టింది. ఈ పార్టీ మాతృ సంస్థ ఆరెస్సెస్ రాజ్యాంగాన్ని అంగీకరించదు. సనాతన ధర్మం, మనుస్మృతి వీరికి శిరోధార్యం. రాజ్యాంగ ఆశయాలు, విలు వలకు కాషాయ నేతలు కట్టుబడరు. మన రాజ్యాంగ ఆశయాలు, విలువలు ప్రజలకు అందకపోతే ప్రజలు తిరుగుబాటు చేస్తారని బాబాసాహెబ్ అంబేద్కర్ ఆనాడే ప్రకటించారు."1950 జనవరి 26 మనం వైరుధ్యాల్లోకి ప్రవేశిస్తున్నాం.రాజకీయాల్లో సమానత్వం కానీ సామాజిక, ఆర్థిక రంగాల్లో అసమానత్వం ఉన్నాయి. ఈ వైరుధ్యాన్ని మనం పరిష్కరించకపోతే అసమానత్వంతో బాధ పడుతున్న ప్రజలు ఈవ్యవస్థలను బద్దలు కొడతారు" అని అన్నారు. ఏమైనా బలమైన సామాజిక ఉద్యమాల ద్వారానే రాజ్యాంగ ఆశయాలు, విలువలు, హక్కులు రక్షించబడతాయి.

# నటపరిపాలనా సార్వభౌముడు

## నందమూరి తారక రాముడు



తెలుగువారు "అన్నగారు" అని అభిమానంతో, ప్రేమతో, ముద్దుగా పిలుచుకునే నందమూరి తారక రామారావు, అటు సినీరంగంలో అటు రాజకీయ రంగంలో మకుట రహిత మహారాజుగా ఖ్యాతిని ఆర్జించారు. తెలుగు, తమిళం, హిందీ భాషలలో కలిపి దాదాపు 400 చిత్రాలలో తన నటనా చాతుర్యాన్ని ప్రదర్శించారు. నటనకే పరిమితం కాక, పలు చిత్రాలను నిర్మించి, మరి ఎన్నింటికో దర్శకత్వం బాధ్యతలు చేపట్టారు. సినీ కళామతల్లి సేవలతో పాటు, ప్రజా సేవ కూడా చేయాలని నిర్ణయించుకొని, రాజకీయ పార్టీని స్థాపించి కేవలం తొమ్మిది మాసాల్లో నే ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెరదించి, హస్తానికి అధికారాన్ని గతం చేసి, తెలుగుదేశం పక్షాన హస్తగతం చేసుకున్నారు. మూడు విడతలు గా ఏడు సంవత్సరాల పాటు అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రిగా పని చేశారు. పట్టుదలకు, క్రమశిక్షణకు మారుపేరుగా తెలుగు భాషకు, తెలుగు జాతికి, దేశవ్యాప్త గుర్తింపు తెచ్చిన బహుముఖ ప్రజ్ఞాశాలి, అఖిలాంధ్ర అందాల నటుడు నందమూరి తారక రాముడు. నాలుగు దశాబ్దాల సినీ ప్రస్థానంలో, పదమూడేళ్ల రాజకీయ జీవితంలో చిరస్మరణీయునిగా వెలుగొందారు ఆయన. ఎన్టీఆర్, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు"గా ఖ్యాతిగాంచారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, సుయోధనుడు రావణుని వంటి పౌరాణిక పాత్రల తో బాటు వైవిధ్య భరిత సాంఘిక, జానపద చిత్రాలలో విభిన్న పాత్రలను పోషించారు. సాటిలేని మేటిగా "చిత్రసీమ రారాజుగా భాసిల్లిన స్థితప్రజ్ఞులు రామారావు, 33 ఏళ్ల సినీ ప్రస్థానంలో, 13 చారిత్రక, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలతో పాటు పలు తెలుగు, తమిళ చలన చిత్రాలలో విభిన్న పాత్రలకు జీవం పోశారు. 1982 మార్చి 29న తెలుగుదేశం పార్టీని స్థాపించి, కేవలం తొమ్మిది మాసాల కాల వ్యవధి లోనే, అప్పటి వరకు అప్రతిహతంగా కొనసాగిన కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడించి, ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా పగ్గాలు చేత బుచ్చుకుని, ఎనిమి దేళ్ళు ముఖ్యమంత్రిగా, ప్రజల హృదయాలలో స్థిర స్థానం పొందారు. 1923 మే 27 న కృష్ణాజిల్లా పామూరు మండలం నిమ్మకూరులో లక్ష్మయ్య, వెంకట రామమ్మ దంపతులకు జన్మించి, తారక రాముని"గా నామాంకితులై, విజయవాడ మున్సిపల్ స్కూల్లో, తర్వాత ఎస్.ఆర్.ఆర్ కళాశాలలో చదివారు. "కవి సామ్రాట్" విశ్వనాథ సత్య నారాయణ తెలుగు భాష ఉపాధ్యాయునిగా రామారావుకు "ఆడ వేషం" వేసే అవకాశం కల్పిస్తే, మీసాలు తీయకనే నటించి, "మీసాల నాగమ్మ" పిలువ బడ్డారు. విద్యాభ్యాస సమయంలో ఆస్తి హరించుకు పోగా, కొద్ది రోజులు పాల వ్యాపారం, కిరాణా షాపు, ఒక ముద్రణాలయాన్ని నడిపారు. 1942 లో మేనరికంగా బసవ తారకంను వివాహ మాడారు. నాటి ప్రఖ్యాత నటులు "కొంగర జగ్గయ్య, రక్త కన్నీరు నాగభూషణం, కె.వి.ఎస్. ముక్కామల" లాంటి నటులతో "నేషనల్ ఆర్ట్ థియేటర్" నాటక సంస్థను స్థాపించారు. తర్వాత కాలంలో సదరు సంస్థ కొన్ని చిత్రాలు కూడా తీసింది. జయకృష్ణ, సాయికృష్ణ, హరికృష్ణ మోహన కృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ, జయశంకర్ కృష్ణ, కుమారులు కాగా, పురంధరేశ్వరి, భువనేశ్వరి, ఉమా మహేశ్వరి కూతుళ్ళు కలిగారు. 1947 లో పట్టభద్రులై మద్రాసు సర్వీస్ కమిషన్ పరీక్షలు రాసి 1100 మందికి, ఏడుగురిలో ఎంపికై సబ్ రిజిస్ట్రార్ ఉద్యోగం పొంది, తన కార్యక్షేత్రం సినీ రంగంగా ఎంచి, ఉద్యోగాన్ని వదిలారు. ప్రముఖ సినీ నిర్మాత బి.ఎ.సుబ్బారావు రామారావును మద్రాసు పిలిపించి, "పల్లెటూరి పిల్ల" చిత్రంలో కథానాయకుడి పాత్రను 116 రూపాయల పారితోషకం అందించారు. అయితే 1949 లో విడుదలైన "మన దేశం" ఎన్టీఆర్ కెమెరా ముందు నిలిచిన తొలి చిత్రం అయింది. తర్వాత దర్శకుడు యోగానంద్ కలిసి మద్రాసులో చిన్న గదికి మకాం మార్చారు. 1951లో నటించిన, నాటికీ నేటికీ తెలుగు ప్రజల హృదయాలలో నిలిచిన పాతాళభైరవి" చిత్రం. 10 కేంద్రాలలో శత దినోత్సవాలు జరుపుకుంది. 1956 లో 'మాయాబజార్' చిత్రానికి ఎన్టీఆర్ తీసుకున్న 7500 రూపాయల పారితోషికం నాడు అత్యధికం. తర్వాత భూకైలాస్" "వెంకటేశ్వర మహత్యం" భారీ విజయాలు సాధించగా, "శ్రీమద్విరాటపర్వం"లో ఐదు పాత్రలు పోషించి ఔరా అనిపించు కున్నారు. 1952 నుండి ఎన్టీఆర్ పారితోషికం లక్షల్లోకి చేరింది. "లవకుశ", "సీతారామ కళ్యాణం", "దాన వీర శూర కర్ణ", "నర్తనశాల", "విశ్వామిత్ర" లాంటి చిత్ర రాజాలు, ఆయన నటనకు కలికి తురాయిలుగా నిలిచాయి. "న భూతో న భవిష్యతి" అనిపిం చాయి. "అడవి రాముడు" "యమగోల" బాక్సాఫీసు విజయా లు సాధించాయి. చిత్ర సీమలో రారాజుగా ఉన్న ఎన్టీఆర్ "ప్రజా సేవ" వైపు తమ దృష్టిని మరల్చా రు. 1978లో రాష్ట్ర కాంగ్రెస్ లో కుమ్ములాటలు, ఐదేళ్ల లో 4గురు సీఎంలు మారడం, ఢిల్లీలో అధిష్టాన నిర్ణయానుసారం, సీఎంలు ఎన్నుకోబడిన సాంప్రదా యం, కాంగ్రెసు ప్రతిష్టను దిగజార్చడం జరిగింది. ఈ క్రమంలోనే 1982 మార్చి 21న హైదరాబాద్ కు చేరి, మార్చి 29 సాయంత్రం, రాజకీయ పార్టీని స్థాపించ నున్నట్లు ప్రకటించి, "తెలుగు దేశం" అని పేరు ఖాయం చేశారు. తన "చేవ్రోలెట్" కారునే "చైతన్య రథం"గా మార్పించి, దానిపై నలు మూలలా ఆంధ్రదేశ మంతటా పర్యటించి, ప్రచారం చేశారు. ఆంధ్రుల ఆత్మగౌరవ నినాదంతో, ప్రజల మనోభావాలను ప్రభావితం చేసి "ఢిల్లీలో తాకట్టు పెట్టిన ఆత్మగౌరవ పునరుద్ధరణ" పార్టీ లక్ష్యమని చాటి, ఎన్నికల బరిలో దిగి సర్వం తానే అయి, ప్రజాకర్షణతో, ఉద్వేగ భరితంగా, ఉద్రేక పూరితంగా ప్రసంగాలతో ప్రజా మద్దతు పొందారు. 1983 జనవరి 7న ప్రకటిత శాసన సభ ఫలితాలలో, 199 స్థానాలను సునాయాసంగా గెలుచుకొని, 97 ఏళ్ల కాంగ్రెస్ పాలనకు బ్రేక్ వేయ గలిగారు. టిడిపి వ్యవస్థాపక నేతలలో ఒకరైన నాదెండ్ల భాస్కర్ రావు, 1986 ఆగస్టు 16న, నాటి దేశ ప్రధాని ఇందిర, ఆంధ్ర ప్రదేశ్ గవర్నర్ రాంలాల్ సహకారంతో, ఎన్టీఆర్ ను పదవీచ్యుతుని గావించి, అధికారం హస్తగతం చేసుకోగా, ప్రజాస్వామ్య పునరు ద్ధరణ ఉద్యమ ఫలితంగా, సెప్టెంబర్ 16న తెలుగుదేశం అధినేత ఎన్టీఆర్ తిరిగి ముఖ్య మంత్రి అయినారు. ఎన్టీఆర్ ఎందరో ప్రస్తుత ప్రజా ప్రతినిధులకు రాజకీయ జీవితా లను ప్రసాదించారు. విడి పోయిన తెలుగు రాష్ట్రాలకు సంబంధించి, ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నారా బాబు నాయుడు, దివంగత ఎన్టీఆర్ మంత్రివర్గంలో పని చేసిన వారే కావడం విశేషం. 1985 జూన్ 1న శాసన మండలి రద్దు, హుస్సేన్ సాగర్ కట్టపై ప్రసిద్ధుల విగ్రహాల ఏర్పాట్లు, సినిమా థియేటర్లకు స్లాబ్ విధానం, 1989 లో మొత్తం మంత్రివర్గాన్ని ఏకపక్షంగా రద్దు పరచి, కొత్త మంత్రి మండలి ఏర్పాటు, నేషనల్ ఫ్రంట్ ఏర్పాటు లో కీలక పాత్ర, రెండు రూపాయల కిలో బియ్యం పథకం, సంపూర్ణ మద్య నిషేధం, స్త్రీలకు ఆస్తిలో వాటా 1991 నంద్యాలలో గౌరవ సూచకంగా, నాటి ప్రధాన మంత్రి పీవీ నరసింహారావుకు పోటీ పెట్టక పోవడం, 1989... 1994 మధ్య ప్రతిపక్ష పార్టీ నేతగా వ్యవహరించడం, 1993లో లక్ష్మీపార్వతిని వివాహ మాడటం, ఆమె సహచర్యం, తారకరాముని రాజకీయ ప్రస్థానంలో, ముఖ్యాతి ముఖ్య అంశాలుగా మిగిలాయి. ముప్పైమూడేళ్ళ తెర జీవితం లోను, పదమూడేళ్ళ రాజకీయ నాయకుడిగా వెలిగిన చిరస్మరణీ యుడు ఎన్టీఆర్ 1996 జనవరి 18న 73 సంవత్సరాల వయసులో గుండెపోటుతో మరణించారు.


రామ కిష్టయ్య సంగన భట్ల...

# భారత జలాంతర్గాముల అసమాన సేవలు



భారతీయ నౌకా దళం భారత సాయుధ బలగాలలో ఒక శాఖ. దేశ రాష్ట్రపతి దీనికి అధిపతిగా వ్యవహరిస్తారు. 5000 మంది నౌకా వైమానిక దళ సభ్యులు, 2000 మంది నౌకా దళ కమెండోలతో సహా యుద్ధ సన్నద్ధంగా ఉండే 55,000 మంది సభ్యులు గలిగి ప్రపంచంలో 5వ పెద్ద నౌకాదళంగా వుంది. భారత నౌకా దళం 155 నౌకల్ని కలిగి ఉంది. ఆసియాలో జెట్ యుద్ధ విమానాల్ని కలిగి ఉన్న విమాన వాహక నౌకని, నడిపే ఏకైక నావికా దళం. ఐ.ఎన్.ఎస్. షంకుల్ అనేది భారత నౌకా దళానికి చెందిన డీజిల్-ఎలక్ట్రిక్ జలాంతర్గామి. ఇది భారత దేశంలో నిర్మించిన రెండవ జలాంతర్గామి. మజగావ్ డాక్ లిమిటెడ్ ద్వారా నిర్మించబడింది.1992 మార్చి 21 ప్రారంభించ బడి, 1994 మే 28న సేవలో ప్రవేశం పొందింది. ప్రస్తుతం భారత నావికా దళంలో చురుకుగా సేవలో ఉంది. జలాంతర్గాములు... ఐ.ఎన్.ఎస్. శిశుమార్, ఐ.ఎన్.ఎస్. షంకుష్, ఐ.ఎన్.ఎస్. షల్కి కూడా ఈ తరగతికి చెందినవే. ఐ.ఎన్.ఎస్. షంకుల్, ఇతర శిశుమార్-తరగతి జలాంతర్గాములతో పాటు, భారత నావికాదళం యొక్క సముద్ర భద్రత మరియు వ్యూహాత్మక ప్రయోజనాలలో కీలక పాత్ర పోషిస్తుంది. భారత రక్షణ వ్యవస్థలో భాగమయిన భారత నావికా దళం (ఇండియన్ నేవీ) కేవలం దేశరక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. ఇండియన్ నేవీలో 16 సబ్‌మెరైన్‌లు (జలాంతర్గాములు) ఉన్నాయి. ఇందులో ఎక్కువ రష్యా, జర్మనీలనుండి కొనుగోలు చేసినవి. ఇందులో ప్రధాన మయినవి సింధుఘోష్ తరగతికి చెందినవి. ఈ తరగతిలో మొత్తం 10 సబ్‌మెరైన్‌లు ఉన్నాయి. వీటి బరువు 3,000 టన్నులు. ప్రతి సబ్‌మెరైన్‌లో 220 కిమీ దూరంలోపు ఉన్న నౌకల పైన ప్రయోగించ గలిగే మిస్సైళ్ళు ఉన్నాయి. ఈ సబ్‌మెరైన్‌లు సముద్రంలో 300 మీటర్ల లోతువరకు వెళ్లగలగి, 18 నాట్ల వేగంతో 45 రోజుల పాటు సముద్ర ఉపరితలాన్ని చేరుకోకుండా ప్రయాణించ గలవు. 1985 నుండి అణు సబ్‌మెరైన్‌లను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవీ కృషి చేస్తున్నది. 2010 నాటికి 6,000 టన్నులు బరువు కలిగి, పూర్తి అణు సామర్థ్యం కలిగిన సబ్‌మెరైన్‌ను, 2010-2025 నాటికి ఇలాంటివి మరో నాలుగు నిర్మించడానికి అవసరమైన చర్యలు చేపట్టడం జరిగింది. భారత నౌకాదళం లోని అన్ని యుద్ధ నౌకలకు ముందు 'ఇండియన్ నేవల్ షిప్' (ఐ.ఎన్.ఎస్), జలాంతర్గాములకు ముందు 'ఇండియన్ నేవల్ సబ్ మెరైన్ (ఐ.ఎన్.ఎస్.) ' అని చేరుస్తారు. నీటిలో మునిగి ప్రయాణం చెయ్యగల వాహనం. వివిధ దేశాల నావికా రక్షణ దళాల్లో జలాంతర్గామి ఒక ముఖ్య భాగం. జలాంతర్గామిని మొదటగా మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో విస్తృతంగా ఉపయోగించారు. జలాంతర్గాములు అనేక రకాలైన మిషన్లను చేపట్ట గలవు. యాంటీ-సర్ఫేస్ వార్‌ఫేర్, యాంటీ- సబ్‌మెరైన్ వార్‌ఫేర్, ఇంటెలిజెన్స్ సేకరణ, మైన్ లేయింగ్, తీర ప్రాంతాల్లో నిఘా తదితర మిషన్లు చేపట్టవచ్చు. భారత నౌకాదళంలో చేరిన కొన్ని జలాంతర్గాములు - వాటి తేదీల వివరాలు ఇలా ఉన్నాయి...ఐ.ఎన్.ఎస్.సింధుధ్వజ్... 12 జనవరి,1987, ఐ.ఎన్.ఎస్. షల్కి...07 ఫిబ్రవరి 1992, ఐ.ఎన్.ఎస్. సింధుఘోష్ ...30 ఏప్రిల్ 1986, ఐ.ఎన్.ఎస్. షంకుల్ ....28 మే 1994, ఐ.ఎన్.ఎస్.సింధు వీర్...11 జూన్ 1988, ఐ.ఎన్.ఎస్. సింధుశస్త్ర...19 జూలై 2000, ఐ.ఎన్.ఎస్. వగ్లి ....10 ఆగష్టు 1974, ఐ.ఎన్.ఎస్. వేల ....31 ఆగష్టు 1973, ఐ.ఎన్.ఎస్. శాతవాహన... 21 డిసెంబర్1974, ఐ.ఎన్.ఎస్. షిషుమార్...22 సెప్టెంబరు1986, ఐ.ఎన్.ఎస్. సింధురాజ్ ...20 అక్టోబరు 1987, ఐ.ఎన్.ఎస్. సింధురత్న...19 నవంబరు 1988, ఐ.ఎన్.ఎస్. షంకుష్ ...20 నవంబరు1986, ఐ.ఎన్.ఎస్. సింధుకీర్తి ...09 డిసెంబరు1989, ఐ.ఎన్.ఎస్. సింధు విజయ్...17డిసెంబర్1990, ఐ.ఎన్.ఎస్.సింధు కేసరి... 19డిసెంబర్1988, ఐ.ఎన్.ఎస్.సింధు రక్షక్ ...24 డిసెంబర్1997, ఐ.ఎన్.ఎస్ విరాట్...27 సంవత్సరాల సేవ తరువాత 2016 లో ఈ నౌకను నౌకాదళం నుండి విరమింప జేసారు. 2013 లో ఐ.ఎన్.ఎస్ విక్రమాదిత్య కమిషను కాకముందు, విరాట్‌యే భారత నౌకాదళపు ఫ్లాగ్‌షిప్ నౌక. పని విరమించే ముందు వరకూ ఇది ప్రపంచంలోనే అత్యంత పాత విమాన వాహక నౌక. 1959 లో బ్రిటిషు నౌకాదళంలో హెచ్ ఎం ఎస్ హెర్మెస్‌గా చేరిన ఈ నౌకను 1987లో భారత్ కొని, 1987 మే 12 న ఐ ఎన్ ఎస్ విరాట్‌గా పేరు పెట్టింది. ఐ.ఎన్.ఎస్వి విక్రమాదిత్య...విక్రమాదిత్య భారత్ రష్యా నుండి కొనుగోలు చేసిన విమాన వాహక నౌక. కీయెవ్ తరగతికి చెందిన అడ్మిరల్ గోర్ష్‌కోవ్ విమాన వాహక నౌకను విక్రమాదిత్యగా పునర్నిర్మించారు. ఇది 2013 లో భారతీయ నౌకాదళం లోకి ప్రవేశించింది. ఐ.ఎన్.ఎస్. విక్రాంత్ (2013)...భారత్‌లో నిర్మించిన మొదటి విమాన వాహక నౌక. 2013 లో దీన్ని నిర్మించారు. ఇది తేలిక పాటి విమాన వాహక నౌక. ఐ.ఎన్.ఎస్ చక్ర...అణు జలాంతర్గామి...ఐఎన్ఎస్ అరిహంత్ ...నూక్లియర్ సబ్‌మెరైన్. నూక్లియర్ మిస్సైల్స్‌ను ప్రయోగించే సబ్‌మెరైన్ల కోసం ఇక్కడ సముద్ర గర్భంలో అధునాతన బెర్తులు రూపుదిద్దు కుంటున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా స్వదేశీ పరిజ్ఞానంతో తొలి నూక్లియర్ సబ్‌మెరైన్ అరిహంత్ నిర్మాణం జరిగింది. సముద్రంపైన, భూమిపైన యుద్ధం చేయగల ఐఎన్ఎస్ జలాశ్వతో పాటు అణు ఇంధనంతో పనిచేసే సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ చక్ర ఇక్కడి నుంచే సేవలు అందిస్తోంది. చైనా వద్ద 56 సబ్‌మెరైన్లు ఉండగా మన దగ్గర 14 మాత్రమే వున్నాయి. చైనా ఇప్పటికే ఐదు న్యూక్లియర్ సబ్‌మెరైన్లను సమకూర్చు కోగా మనం తొలి న్యూక్లియర్ జలాంతర్గామి (అరిహంత్) నిర్మాణంలో ఉన్నాయి. ఫ్రెంచ్ నావికాదళ రక్షణ, ఇంధన సంస్థ డీసీఎన్ఎస్ రూపొందించిన జలంతార్గములను భారత నేవీ ఫోర్స్ ప్రాజెక్ట్ 75లో భాగంగా ముంబైలోని మజగాన్ డాక్ లిమిటెడ్ (ఎండీఎల్) నిర్మిస్తోంది. ఆరు స్కార్పీన్ క్లాస్ జలాంతర్గాము ల్లోని మొదటిదైన ఐఎన్ఎస్ కల్వరిని 2017 డిసెంబర్‌లో భారత నావికాదళం లోకి ప్రవేశ పెట్టారు. ఇది డీజిల్ ఎలక్ట్రిక్ అటాక్ జలాంతర్గామి. 2017లో ప్రవేశపెట్టిన ఐఎన్ఎస్ ఖండేరి రెండవది కాగా.. మూడోది ఐఎన్ఎస్ కరంజ్ 2018 నేవీ దళంలో చేరింది. ఇక, నాల్గోది ఐఎన్ఎస్ వెలా 2019 నుంచి సేవలందిస్తుంది. శత్రు దేశాల క్షిపణులు, జలాంతర్గాముల కళ్లుగప్పే స్టెల్త్ సాంకేతిక పరిజ్ఞానంతో, ప్రాజెక్ట్ 75లో భాగంగా రూపొందించిన ఐదో స్కార్పీన్ తరగతి జలాంతర్గామి ఇటీవలే మజగావ్ డాక్ వద్ద అరేబియా సముద్ర జలాల్లో జల ప్రవేశం చేసింది. ప్రస్తుతం సబ్‌మెరైన్ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు చర్యలు జరుగు తున్నాయి. ఇందులో భాగంగా రాబోవు 30 సంవత్సరాలలో 24 సబ్‌మెరైన్‌లు నేవీ అమ్ముల పొదిలో చేరబోతున్నాయి. ప్రస్తుత మార్పులను బట్టి హిందూ మహాసముద్ర ప్రాంతంలోని అన్ని దేశలలో భారత నావికా దళం అత్యంత బలమయినదిగా తయారవుతున్నదని చెప్పవచ్చు.

# గాల్లో దీపమైన మహిళా, బాలికల ఆరోగ్యం



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ప్రకృతి మహిళలపై వివక్ష చూపింది. సృష్టిలోనే ఆమెకు కష్టాలను అంటగట్టింది. పురుషుడితో పోల్చితే మహిళలకు పుట్టుకతోనే కొన్ని శారీరక, జీవ వ్యవస్థలకు సంబంధించిన అసౌకర్యాలను కల్పించడం జరిగింది. మహిళ గర్భం దాల్చడం, నవ మాసాలు మోయడం, ప్రసవ వేదనను అనుభవించడం, ప్రతి ప్రసవంలో పునర్జన్మను పొందడం, రొమ్ముపాలు ఇస్తూ పిల్లల్ని పెంచడం, ఆరోగ్య ప్రతికూలాల నడి అబార్షన్ చేయించుకోవడం, నెలసరి రుతుస్రావాన్ని నెలకు ఒకసారి (చొప్పున 5 రోజుల వరకు) అనుభవించడం, శారీరక అవయాల్లో తేడాలతో వివక్షకు గురి కావడం లాంటివి మహిళలకు మాత్రమే కేటాయించిన సృష్టి కర్త పురుషున్ని రారాజుగా, కుటుంబ పెద్దగా నిలపడం జరిగింది. లౌంగిక, పునరుత్పత్తి ఆరోగ్యం, మహిళల ఆరోగ్య హక్కులను ప్రచారం చేయడానికి, మహిళల్ని చైతన్యవంతులుగా మార్చడానికి 1987 నుంచి ప్రతి ఏట 28 మే రోజున "అంతర్జాతీయ మహిళా ఆరోగ్య చర్యల దినం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ ఆక్షన్ ఫర్ వుమెన్స్ హెల్త్"ను పాటించడం ఆనవాయితీగా మారింది. మహిళా సాధికారత, మహిళా సమానత్వం, మహిళా ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వకపోవడం, సెక్స్ ఎడ్యుకేషన్ పట్ల కనీస అవగాహన కొరవడడం లాంటి సమస్యలు అనాదిగా మహిళా లోకాన్ని వేదిస్తున్నాయి. "సెక్స్ అండ్ రిప్రొడక్టివ్ హెల్త్ అండ్ రైట్ (ఎస్ఆర్‌హెచ్ఆర్)" అంశాన్ని అవగాహన పర్చడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి.

మహిళల్ని వేధిస్తున్న ప్రధాన అనారోగ్యాలు:

మహిళలు, బాలికలు ఆజన్మాంతం వివక్ష వలయంలో చిక్కి నరకయాతన అనుభవిస్తున్నారు. మహిళ గోడును వినే నాధుడే కరువైనాడు. ఆమెకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం లేవు. పెళ్లి చేసుకోవడానికి ఆమె అంగీకారం అవసరం లేదు. గృహ హింసకు ఆమె వీపు ఓ దెబ్బలకు వేదిక. గర్భం దాల్చడానికి లేదా అబార్షన్ చేసుకోవడానికి ఆమె అనుమతి అవసరం లేదు.

చివరకు భర్తతో లౌంగిక సంబంధానికి ఆమె అనుమతి అవసరం లేదు. ఆమెకు ఇష్టం లేకపోయినా, అనారోగ్యంతో ఉన్నా ఆయన చేతిలో నలిగి పోవాల్సిందే. రుతుస్రావ చక్రంలో తగు ఆరోగ్య సురక్షలు అందుబాటులో లేవు. అనారోగ్యానికి ఆమె శరీరమే వేదిక. ప్రసవ సమయంలోనే మరణించే మహిళల సంఖ్య కూడా ఎక్కువే. గర్భాశయ/ రొమ్ము/జననేంద్రియ క్యాన్సర్, స్థూలకాయం, మధుమేహం, జననేంద్రియ అనారోగ్యాలు, తల్లిగా అనారోగ్యం, రుతువిరతి, నిరాశ/ ఆందోళన, ఆస్టియోపోరెసిస్, ఆటోఇమ్యూన్ వ్యాధులు, పోషకాహారలోపం, శారీర వ్యాయాల లోపం, థైరాయిడ్ రుగ్మతలు, గుండె జబ్బులకు ఆమె దేహమే అనుకూలం. రక్తహీనత, లింగ వివక్ష, మూత్రనాళ అనారోగ్యాలు, మూత్రశాలలు తగినన్ని లేకపోవడం, స్థూలకాయం, లౌంగిక సంబంధ వ్యాధులు, రుతుస్రావ అనారోగ్యాలు, గర్భస్థ సమస్యలు, సంతానలేమికి ఆమె కారణం అంటూ వేధించడం, లౌంగిక విజ్ఞానం లోపించడం లాంటి అంశాలతో పాటు పలు రకాల లౌంగిక సంబంధ వ్యాధులకు మహిళ లేదా బాలిక శరీరం ఓ ప్రయోగశాలగా మారింది.

లౌంగిక, పునరుత్పత్తి ఆరోగ్య హక్కులను మహిళలకు విధిగా కల్పిస్తేనే సామాజిక న్యాయం, లింగ సమానత్వం, సుస్థిరాభివృద్ధి సుసాధ్యం అవుతాయి. నా శరీరం, నా హక్కు అనే నినాదం మహిళకు రక్షణ కావాలి. పురుషులు మహిళల అభిప్రాయాలకు గౌకరవం ఇవ్వాలి. అంతర్జాతీయ మహిళా ఆరోగ్య చర్యల దినం-2025 ఇతివృత్తంగా "ఇన్ సాలిడారిటీ వి రెసిస్ట్ : అవర్ ఫైట్, అవర్ రైట్" అనే అంశం తీసుకొని తగు విధంగా ప్రచారం చేస్తున్నారు. మహిళల లౌంగిక, పునరుత్పత్తి ఆరోగ్య హక్కును పురుషాధిక్య సమాజం కాపాడాలి. మహిళలకు తగు స్వేచ్ఛను ఇవ్వడం, వివక్షకు దూరంగా ఉండడం, గృహ హింసకు తావులేకుండా ఉండడం నేటి పురుషాధిక్య సమాజ కనీస బాధ్యత.

## లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ







దేవరకద్ర నియోజకవర్గ మే27(ప్రుదయం ప్రతినిధి): చిన్నచింతకుంట కౌకుంట్ల మండల లబ్ధిదారులకు మంగళవారం దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేశారు

మరియు సమావేశంలో మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తామని ఎవరు కూడా నిరాశ చెందొద్దని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్న

# అశ్వరావుపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు

దమ్మపేట, మే27(ప్రుదయం ప్రతినిధి):
అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వారావుపేట నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో దమ్మపేట మండలంలోని పర్యటించి ముందుగా లంకాలపల్లి గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ కాలువపై నిర్మించనున్న బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేశారు ఈ నిర్మాణం పూర్తయితే స్థానిక రైతుల రాకపోకలకు వారి పంట రవాణాకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని తెలిపారు అనంతరం దమ్మపేట మండల కేంద్రంలో పేరంటాల చెరువును పరిశీలించి అక్కడ జరుగుతున్న మరమ్మత్తుల గురించి అధికారులతో సమీక్షించారు చెరువు మరమ్మత్తులు పూర్తయితే నీటి నిల్వ సామర్థ్యం పెరగనుందని అధిక వర్షాలను దృష్టిలో పెట్టుకొని అలుగు కాలువలను పటిష్టంగా నిర్మించాలని అధికారులకు సూచించారు

అలాగే కోమాల చెరువు అలుగు కాలువ మరమ్మత్తుల పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ అభివృద్ధి కార్యక్రమాలన్నీ రైతుల సంక్షేమం కోసం వారి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాల కల్పన వ్యవసాయానికి సంవృద్ధిగా సాగునీరు అందించడం పంటపొలాలకు రహదారుల సౌకర్యం వంటి ఉపయోగకర పనులు నియోజకవర్గ వ్యాప్తంగా కొనసాగుతున్నాయన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో వ్యవసాయరంగాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో రావు గంగాధర్ రావు, కేక్కిరాల రమేష్ , చిన్నశెట్టి యుగంధర్ , వాసం శ్రీనివాసరావు , సొంగ ఏసుమని , సోయం ప్రసాద్ ,పగడాల రాంబాబు ,చిన్నశెట్టి చిట్టిబాబు గ, పర్వతనేని ప్రసాద్ , కొయ్యల అచ్యుత్ రావు , సాయిల





నర్సి , రొయ్యల కుమార్ గ,ఇరిగేషన్ డి డి ఈ కృష్ణ , ఏఈ కృష్ణ ,కాంట్రాక్టర్ బుజ్జిబాబు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు ఆయకట్టు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ బుద్ధుని తల, చేయి తొలగించిన నిందితులను అరెస్ట్ చేయాలి

నారాయణఖేడ్, మే27(ప్రుదయం ప్రతినిధి): గౌతమ బుద్ధుని తల చెయ్యి తొలగించిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని మంగళవారం నారాయణఖేడ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్ గ్రామ యువజన సంఘం భీమ్ ఆర్మీ తాలూకు అధ్యక్షులు అనుముల తుకారం, భీమ్సేన మాజీ ఎంపీటీసీ శంకర్, యాదగిరి, నాందేవ్, బేగరి పండరి, పోతుల నామ్దేవ్, అంజయ్య, పలువురు గ్రామస్తులతో కలిసి దీక్ష కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం వారిని అరెస్ట్ చేయాలన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న పటాన్ చెరు ఎమ్మెల్యే

పటాన్చెరు, మే27(ప్రుదయం ప్రతినిధి): యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామిని మంగళవారం ఉదయం పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికి స్వామి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.

## ఘనంగా భారత మాజీ ప్రధాని వర్ధంతి

శేరిలింగంపల్లి, మే27(ప్రుదయం ప్రతినిధి): రామచంద్రపురం డివిజన్ ఓల్డ్ రామచంద్రపురంలో భారతదేశ మొదటి ప్రధాని, భారతరత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని చేసిన సేవలను ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్, సామ్రాట్, శ్రీకాంత్, రాంజీ, తదితరులు ఉన్నారు.

## గోవధ కేంద్రాలను మూసివేయాలి

జన్నారం, మే 27(ప్రుదయం విలేకరి) గోవధ కేంద్రాలను తక్షణమే మూసివేయాలంటూ హిందూ సంఘ నాయకులు అన్నారు. జన్నారం మండలంలో ఎటువంటి అనుమతి లేకుండా నిర్వహిస్తున్నటువంటి గోవధ కేంద్రాలను పూర్తిస్థాయిలో



మూసివేయాలంటూ హిందూ వాహిని నాయకులు మంగళవారం రోజున తహసిల్దార్ రాజ మనోహర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. మండలంలోని పొన్కల్, గాంధీనగర్, రాంనగర్,ఎన్ టి ఆర్ నగర్,ప్రభుత్వ దవాఖాన,స్థానిక మసీదు పరిసర ప్రాంతాలలో అలాగే కవ్వాల్ గ్రామాల్లో అక్రమంగా గోవులను వధిస్తున్నారని తక్షణమే అట్టి వాటిపై చర్యలు తీసుకోవాలంటే వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల హిందూ వాహిని నాయకులు పాల్గొన్నారు.

# కాకర్లకు డాక్టరేట్ గొప్ప వరం

## నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి

నారాయణపేట టౌన్ మే 27 (ప్రుదయం ప్రతినిధి) కాకర్ల భీమయ్యకు డాక్టర్ రావడం ఒక వరం అని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పరిణిక రెడ్డి అన్నారు. ముదిరాజ్ అభినందన సన్మాన కార్యక్రమ మహోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా కాకర్ల భీమయ్యను ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో



ఆమె మాట్లాడుతూ తెలంగాణ బార్డర్ కర్ణాటక రాష్ట్ర సమీపాన ఉన్న నారాయణపేట లోని సామాన్య వ్యక్తికి డాక్టర్ రావడం నిజంగా నారాయణపేటకు అదృష్టమని ఆమె అన్నారు. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ వేసవిలో దాహార్తిని తీర్చేందుకు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఉచిత తాగునీటి సౌకర్యం ఇలాంటి తదితర కార్యక్రమాలు చేపడుతున్నందుకు డాక్టరేట్ అవార్డు అందించారని గుర్తు చేశారు. అఖిలభారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న ఆయనకు డాక్టర్ రావడం గొప్ప వరమని ఆమె కొనియాడారు. ఇలాంటి అవార్డులు మరెన్నో ఆయనకు రావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాకర్ల భీమయ్య సేవలు స్ఫూర్తిదాయకం.

డాక్టరేటు అవార్డు గ్రహీత కాకర్ల భీమయ్య సేవలు పలువురికి స్ఫూర్తిదాయకమని మేఫా విద్యా ఉద్యోగసాధికారిత వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ అన్నారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో డాక్టరేట్ అవార్డు గ్రహీత కాకర్ల భీమయ్యను ఘనంగాసన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణపేట పట్టణంలో పలు సామాజిక సేవా చేపట్టి డాక్టరేట్ అందుకోవడంఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ప్రొఫెషనల్ అసోసియేషన్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి ఇంటర్మీడియట్ ఉన్నత చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అంతేకాకుండా నూతనంగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు ఉద్యోగాల్లో ఉన్న పదోన్నతులు పొందిన ఉద్యోగులకు గత సంవత్సర కాలంలో పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు ఘనంగా సన్మానించారు. తమిళనాడులోని కన్యాకుమారి యూనివర్సిటీ వారు నారాయణపేటలో గత కొన్ని సంవత్సరాల నుండి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదింటి మహిళలకు తాళిబొట్టలను అందిస్తూ అంతేకాకుండా వికలాంగులకు చేనేత కార్మికులకు చేదోడు వాదోడుగా ఉంటూ వారికి సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నారు. దీంతోపాటు సామాజిక సేవలతో పాటు మాజీ కౌన్సిలర్ కాకర్ల నారాయణమ్మ మూడవ వార్డులో తన హయాములో వార్డులో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. వార్డులో రోడ్లు నీటి సౌకర్యం తో పాటు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సేవా కార్యక్రమాలను గుర్తించిన యూనివర్సిటీ వారు కాకర్ల భీమయ్యకు డాక్టర్ అవార్డు అందుకున్నారని సేవలు మరింత విస్తృతపరచాలన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు రాబోయే రోజుల్లో మరెన్నో చేపట్టి ప్రజల మనసులో నిలిచిపోవాలని ఆయన అన్నారు.

# నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు అందుబాటులో ఉండాలి

**– జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ, మే 27(ప్రుదయం జిల్లా ప్రతినిధి) : ఖరీఫ్ సీజన్ లో రైతులు సాగు చేసేందుకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను సరిపోను విత్తన, ఎరువులు, పురుగుమందుల దుకాణాలలో అందుబాటులో ఉంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని లక్ష్మి ఫర్టిలైజర్స్, ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా



విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలు, విక్రయాలకు సంబంధించిన రికార్డులు, బిల్లు బుక్కులను కలెక్టర్ తనిఖీ చేశారు. గోదాములో నిల్వ చేసి ఉన్న విత్తనాలు, ఎరువులు, మందులను కలెక్టర్ పరిశీలించారు. ఈ-పాస్ మిషన్ వినియోగం గురించి విత్తన, ఎరువుల దుకాణాదారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలలో విత్తన, ఎరువులు, పురుగు మందుల నిల్వలకు సంబంధించిన స్టాక్ బోర్డులను పరిశీలించారు. పత్తి విత్తన ప్యాకెట్లకు ఉన్న లేబుల్స్ ను పరిశీలించారు. అదేవిధంగా పత్తి విత్తనాలకు సంబంధించి ఎన్ని రకాలు నిల్వ ఉన్నాయి, ఏ రకం ఎక్కువగా విక్రయిస్తున్నారనే వివరాలను దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పంటల సాగులో సస్యరక్షణ చర్యలకు డ్రోన్ల ద్వారా నానో యూరియాను చల్లే విధంగా రైతులను ప్రోత్సహించాలని దుకాణదారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, మండల వ్యవసాయ అధికారి అనురాధ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# శిక్షణలో సర్వే అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలి.!


**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

హనుమకొండ, మే 27(ప్రుదయం జిల్లా ప్రతినిధి ) : లైసెన్స్ సర్వేయర్ శిక్షణా కార్యక్రమంలో సర్వేకు సంబంధించిన అంశాలను క్షుణ్ణంగా తెలుసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.

మంగళవారం రోజున హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలోని సాంకేతిక శిక్షణాభివృద్ధి కేంద్రం (టిటిడిసి)లో జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో లైసెన్స్ సర్వేయర్లకు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

శిక్షణ కార్యక్రమంలో సర్వే నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలపై నిర్వహిస్తున్న బోధనా తరగతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బోధనా అంశాలను కలెక్టర్ విన్నారు. శిక్షణార్థులతో కలెక్టర్ సంభాషించారు. శిక్షణ కార్యక్రమం గురించి శిక్షణార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణకు సంబంధించిన మెటీరియల్ను కలెక్టర్ చేతుల మీదుగా అభ్యర్థులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ లైసెన్స్ సర్వేయర్లకు 50 రోజులపాటు నిర్వహించే శిక్షణ కాలంలో సర్వేకు సంబంధించిన అన్ని అంశాలపై పట్టు సాధించే విధంగా శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలిపారు. సర్వేకు



సంబంధించిన అంశాలపై శిక్షణార్థులకు 50 రోజుల పాటు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమం అనంతరం అభ్యర్థులకు పరీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎలాంటి భూవివాదాలు పరిష్కరించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది అన్నారు. భూ వివాదాలు లేకుండా ఉండాలంటే ఫీల్డ్ సర్వే చేయడం ద్వారా సాధ్యమవుతుందన్నారు. శిక్షణ అనంతరం పరీక్షను నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి భూభారతి సర్వే చేసేందుకు అవకాశం లభిస్తుందన్నారు. భూ వివాదాల పరిష్కారానికి సర్వే రిపోర్ట్ ఎంతో ప్రాముఖ్యత ఉంటుందన్నారు. శిక్షణార్థుల హాజరు అన్ని రోజులపాటు అటెండెన్స్ పక్కాగా తీసుకోవాలన్నారు. శిక్షణ అనంతరం క్షేత్రస్థాయిలో బాగా పనిచేయాలని సూచించారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే వాటిని గురించి నివృత్తి చేసుకోవాలన్నారు. సర్వే సంబంధించిన అన్ని విషయాలను తెలుసుకునే విధంగా తరగతులను మిస్ చేసుకోవద్దని అన్నారు. శిక్షణ తరగతులను సరిగ్గా వింటేనే ప్రాక్టికల్ గా చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు.

ఈ సందర్భంగా ల్యాండ్ సర్వే రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో ఇంటర్ పరీక్షకేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ

జుక్కల్, మే27(ప్రుదయం ప్రతినిధి): ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షల నేపథ్యంలో కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఐపీఎస్ ఎల్లారెడ్డిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలని సందర్శించారు. అక్కడ భద్రతా ఏర్పాట్లు, బందోబస్తును సమీక్షించారు. అక్కడ బందోబస్తూ పోలీసు అధికారులకు కీలక సూచనలు చేశారు.

## షాద్ నగర్ ఎమ్మెల్యేకు సన్మానం

షాద్నగర్, మే27(ప్రుదయం ప్రతినిధి): చటాన్ పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి రూ 184 కోట్లు మంజూరు చేయించిన సందర్భంగా షాద్ నగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, బీసీ మహాసభ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తున్న ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిసి మహాసభ ప్రధాన కార్యదర్శి మన పార్టీ ప్రదీప్ కుమార్ రంగారెడ్డి జిల్లా బీసీ మహాసభ నాయకులు క్యాసెట్ శ్రీను పాల్గొన్నారు.

## శనీశ్వరుడికి ఎమ్మెల్యే శంకర్ తైలాభిషేకం

రాజేంద్రనగర్, మే27(ప్రుదయం ప్రతినిధి):: రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదనపల్లి గ్రామంలో మంగళవారం శని జయంతి సందర్భంగా ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ శనికి తైలాభిషేకం గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. శనీశ్వర దేవుడిని ఆరాధించడం వల్ల జీవితంలో సుఖ సంతోషాలు కలుగుతాయి. శనీశ్వరుడి అనుగ్రహం వల్ల మనిషికి కీర్తి, ఐశ్వర్యం లభిస్తాయి అని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే శంకర్ ను సన్మానించారు.

## నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

యాకత్పురా, మే27(ప్రుదయం ప్రతినిధి):శాంతిభద్రతల పరిరక్షణకు సహకరించాలని సైదాబాద్ నూతన ఏసీపీ సోమ వెంకట్రెడ్డి పేర్కొన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్లో ఎస్ఓపీఓగా విధులు నిర్వహిస్తున్న ఆయన సైదాబాద్కు బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన సోమ వెంకట్రెడ్డిని సైదాబాద్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, పలువురు ఎస్ఐలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బోనాల వేడుకలు, బక్రీద్ పండుగ వస్తున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ సూచించారు.

# సర్పంచులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు




హుస్నాబాద్ మే27(ప్రుదయం ప్రతినిధి): హుస్నాబాద్ మండలానికి సంబంధించిన అన్ని గ్రామాల సర్పంచులను ఈరోజు హుస్నాబాద్ పోలీస్ శాఖ వారు ముందస్తు అరెస్టు చేయడం జరిగింది.... గ్రామాల అభివృద్ధి విషయంలో జరిగిన పనులకు బిల్లుల చెల్లింపులు జరగకపోవడంతో సర్పంచులు అందరూ అప్పుల పాలు కావడం జరిగింది సర్పంచుల పదవీకాలం ముగిసి 18 నెలలు కావస్తున్న ఇప్పటివరకు బిల్లులు రావడం లేదు. పెండింగ్ బిల్లుల చెల్లింపులు చేయాలని ఆలోచనతో నేడు చలో హైదరాబాద్ కార్యక్రమం ఉందని ముందస్తు సమాచారంతో సర్పంచులను అరెస్టు చేయడం బాధాకరం.

ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండి నిరంతర గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర వహించిన సర్పంచులను ఇబ్బంది పెట్టడం మరియు వారికి సంబంధించిన బిల్లులు చెల్లింపులు చేయకపోవడం చాలా బాధాకరం ఇప్పటికే ఎంతోమంది సర్పంచులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. కాబట్టి ఇప్పటికైనా సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని హుస్నాబాద్ మండలం సర్పంచ్ లు [illegible] జరిగింది. సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు గంగం మోహన్ రెడ్డి, మాజీ సర్పంచులు విజయ వెంకటరామిరెడ్డి గారు,

తోడేటి రమేష్ గారు బత్తిని సాయిలు గారు బత్తుల మల్లయ్య గారు బత్తుల సునీత శ్రీనివాస్ గారు పోలవేణి లత సంపత్ గారు దొంద్ర భారతి యాదగిరి గారు ఎడపల్లి ప్రేమలత మధుసూదన్ గారు గీకురు రాజేశ్వరి వెంకటేశం గారు వీరందరూ ముందస్తు అరెస్టు చేసిన వారిలో ఉన్నారు..

## స్టేట్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలుగా పర్ణిక రెడ్డి

మక్తల్, మే27(ప్రుదయం ప్రతినిధి): రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసే పనిలో రాష్ట్ర, జాతీయ కాంగ్రెస్ నాయకులు కసరత్తు చేస్తున్నారు. కాగా యువరక్తం, కొత్తతరం నేతలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని రాహుల్ గాంధీ సూచించినట్లు కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. ఇదే జరిగితే విద్యావంతురాలు, చిన్న వయసులో నారాయణపేట ఎమ్మెల్యేగా గెలిచిన చిట్టెం పర్ణిక రెడ్డికి ఉపాధ్యక్ష పదవి వరించే అవకాశాలు మెండుగా ఉన్నాయని స్థానిక నాయకులు చెబుతున్నారు.

## ఉపాధ్యాయులు టెక్నాలజీ ఉపయోగించుకుని బోధించాలి

సంగారెడ్డి, మే27(ప్రుదయం ప్రతినిధి): ఉపాధ్యాయులు నూతన టెక్నాలజీ ఉపయోగించుకొని బోధన చేయాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి లోని పోతిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల శిక్షణ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని పేర్కొన్నారు. సమావేశంలో డిఈఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ విద్యాసాగర్, నోడల్ అధికారి లింబాజీ పాల్గొన్నారు.

## జవహర్లాల్ నెహ్రూకు సీఎం రేవంత్ నివాళులు

నాంపల్లి, మే27(ప్రుదయం ప్రతినిధి): స్వాతంత్ర్య పోరాటయోధుడు, నవ భారత నిర్మాత, దేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ప్రజాస్వామిక, ప్రగతిశీల భారతావనికి పునాది వేసిన మహనీయుడు స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూని సీఎం రేవంత్ స్మరించుకున్నారు.

దూరదృష్టితో దేశాభివృద్ధికి ప్రణాళికలు అందించిన మార్గదర్శి నెహ్రూ అని సీఎం రేవంత్ వెల్లడించారు.

# ముందస్తు అరెస్టులు సరికాదు






కాసిపేట మే 27 (వుదయం విలేకరి) ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని మండలంలోని కాసిపేట దేవాపూర్ పోలీస్ స్టేషన్లలో మాజీ సర్పంచులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు.గ్రామ పంచాయతీలో చేసిన పనులకు సంబంధించిన బకాయిలను తక్షణమే చెల్లించాలని కోరుతూ మాజీ సర్పంచులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ వెళ్లకుండా అడ్డుకొని స్థానిక పోలీస్ స్టేషన్ లకు తరలించారు. గ్రామ అభివృద్ధి కోసం చేపట్టిన పనులకు సంబంధించిన బకాయిలను చెల్లించాలని న్యాయంగా అడిగితే పోలీసులు వెళ్లకుండా అడ్డుకోవడమేమిటని మాజీ సర్పంచులు ప్రశ్నించారు. తమ బకాయిలను చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పేటలో యోగ పై అవగాహన సదస్సు



నారాయణపేట టౌన్ మే 27 (వుదయం ప్రతినిధి) యోగ పై నారాయణపేట జిల్లా కేంద్రంలో మంగళవారం అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పట్టణ ఆరోగ్య కేంద్రం డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో ఆశలు ఏఎన్ఎంఎస్, యు పి హెచ్ సి సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి జయచంద్ర మోహన్ మాట్లాడుతూ

ప్రపంచవ్యాప్తంగా 198 దేశాలలో వచ్చే నెల జూన్ 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. యోగా ప్రతిరోజు మనము జీవితంలో భాగస్వామి చేసుకుని మన కుటుంబము ఆరోగ్యవంతంగా ఉంటే సమాజానికి ఆరోగ్యవంతంగా ఉంచడానికి ప్రయత్నించడంలో సఫలీకృతం అవుతామని అన్నారు. ఈ యోగా వల్ల మానసిక శారీరిక వత్తిడీ లను అంగవైకల్యాలను బిపి, షుగర్, మానసిక వ్యాధులను నియంత్రించడంలో ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. దీనివల్ల శరీరానికి ఎంతో మేలు చేకూరుతుందని మనమందరము ఆరోగ్య కార్యకర్తలు, సంఘ సేవకులు, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని యోగ ప్రతిరోజు నిత్యజీవితంలో ఒక నిత్యవసరంగా చేసుకోవాలన్నారు.

ప్రతిరోజు ఉదయం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏడు గంటలకు యోగా క్లాసులు జరుగుతున్నాయని ఈ సదవకాశాన్ని అందరూ ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో యూ పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ నరసింహారావు సగరి డిపిఓ బిక్షపతి, యోగా ఇన్స్ట్రక్టర్ నరసింహులు, పతంజలి యోగ సమితి అధ్యక్షులు సురేష్ యు పి హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో నమోదును పెంచాలి

## రాష్ట్ర వ్యాప్తంగా నర్సరీ పాఠశాలలు విద్యను అమలు చేయాలి:టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు షేక్ రంజాన్



మధిర మే 27 (వుదయం ప్రతినిధి) తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని, ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీ షేక్ రంజాన్, జిల్లా కార్యదర్శులు షేక్ నాగూర్ వలి, జి రామకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం నాడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ప్రచార జాత మధిర మండలంలో సిరిపురం కృష్ణాపురం మధిర మధిర హరిజనవాడ మడుపల్లి దెందుకూరు గ్రామాల్లో కొనసాగినది. విద్యా జాతాలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని, విశాలమైన తరగతి గదులు , ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,నోటు పుస్తకాలు, వర్క్ బుక్కులు, ఏకరూప దుస్తులు ఉచితంగాఅందించబడుతున్నాయని, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు సార్లు కోడిగుడ్లు, రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి, ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని, విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గుడి, మసీదు,చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు ఈరోజు నుండి పది రోజులు పాటు ప్రచారం నిర్వహిస్తాయని మధిర మండల అధ్యక్షులు బి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ జాతాలో తెలియజేశారు. మధిర ప్రాంతీయ కార్యాలయం కన్వీనర్ ఏ వినోద్ రావు, మండల ప్రధాన కార్యదర్శి ఈ వీరయ్యలు మాట్లాడుతూ ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన, ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని, అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు.

తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని,చదువుల నాణ్యతలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని, సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని, మన ఊరు,మనబడి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌళిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని, ఏఐ ఆధారిత బోధన, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో, ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో, నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని, పిల్లల మానసిక ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని, మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఏరియాలలో తొలిరోజు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార జాతాలో సంఘ జిల్లా కమిటీ సభ్యులు యు నాగేశ్వరరావు, మధిర మండల ఉపాధ్యక్షులు షేక్ ఇబ్రహీం, కోశాధికారి బి చెన్నయ్య, కార్యదర్శులు వి కొండలరావు, ఎండి రఫీ, ఎస్.కృష్ణాంజనేయులు, డీ భాస్కర్ రావు, ఎం శ్రీనివాసరావు, డి శివాజీ, పఠాన్ బాజీఖాన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మడుపల్లి ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు, ఉపాధ్యాయులు రామచంద్రరావు, ప్రాథమిక పాఠశాల మడుపల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఎన్ జానకి దేవి, సిరిపురం ఉపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బొబ్బిలి రాజు గౌడ్ ఎంపిక.



భూపాలపల్లి మే27(వుదయం ప్రతినిధి): భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బొబ్బిలి రాజు గౌడ్ నియామక పత్రం అందజేసిన అనంతరం శుభాకాంక్షలు తెలియజేసిరు. శుభాకాంక్షలు తెలియజేసిన వారు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె భాగ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ తదితరులు ఉన్నారు. భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జిల్లాలోని మహాముత్తారం మండలం సింగారం గ్రామానికి చెందిన బొబ్బిలి రాజు గౌడ్ నియమితులయ్యారు ఈ మేరకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె భాగ్యమ్మ ఫౌండేషన్ చైర్మన్ గిద్దె రాజేష్ ఆదివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు ఈ –సందర్భంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన బొబ్బిలి రాజు గౌడ్ మాట్లాడుతూ మారు మూల గ్రామంలో ఉండే తనని గుర్తించి తనపై నమ్మకంతో జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించిన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ కి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపిన ఆయన తనపై రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి ఆదేశాల మేరకు నడుచుకుంటూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సంఘం బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాని త్వరలో రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల్లో నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేస్తానని తెలిపారు.

# గంజాయి డ్రగ్స్ మాదిక ద్రవ్యాలు నిర్మూలించాలని యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్



మధిర మే 27 (వుదయం ప్రతినిధి) గంజాయి డ్రగ్స్ మాదిక ద్రవ్యాలు నిర్మూలించాలని ఈనెల 30వ తేదీ నుంచి డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామం నుంచి జిల్లా వ్యాప్తంగా యువ చైతన్య సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు తెలియజేశారు. రామిశెట్టి పుల్లయ్య భవనం నందు సమావేశం జరిగింది ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో యువతి యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది. ఈ సర్వేలో ప్రధానంగా వచ్చిన సమస్య యువత చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని డ్రగ్స్ గంజాయి మద్యం మాదక ద్రవ్యాలు లాంటివి ముఖ్యంగా జిల్లాలో పట్నాల్లో గ్రామాల్లో కూడా డ్రగ్స్ గంజాయి విస్తరిస్తుందని ఇది మహామ్మారిగా మారి యువత,విద్యార్థులను బానిసలుగా మారుస్తుందని ఈ మత్తులో 17 సంవత్సరాల వయస్సు నుండి 40 సంవత్సరాల వయసున్న వారు ఎక్కువగా ఉన్నారని ఈ మాదక ద్రవ్యాలు వాడటం వలన అనేక శరీరక మానసిక ఆరోగ్య సమస్యలు వచ్చి చనిపోతు కుటుంబాలను విషాదంలో ము%శీ%చుతున్నారని. ఈ మాదక ద్రవ్యాల వల్ల యువత ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని యువత గంజాయి డ్రగ్స్ చెడు వ్యసనాలకి బానిస కావద్దని ఉద్దేశంతో యువతను చైతన్యవంతం చేయడం కోసమే ఈ సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని యాత్ర ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం లో ప్రారంభమై జిల్లా వ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నామని ఈ సైకిల్ యాత్రలో యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో చింతనిప్పుల తరుణ్, దూదిగం సాయి, ఆంజనేయులు ప్రవీణ్ పవన్ కిరణ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ లు పంపిణీ చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు



మధిర మే 27 (వుదయం ప్రతినిధి) బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామంలో వివిధ ఆస్పత్రిలో వైద్య సేవలు తీసుకొని ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి సిఫార్సు ద్వారా మంజూరు అయిన సీఎం సహాయ నిధి చెక్ లను జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు పంపిణీ చేశారు. వివిధ గ్రామాలకు చెందిన 30 మంది లబ్ధిదారులకు 11 లక్షల విలువ గల చెక్ లను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు. ఎంపీ రఘురామ్ రెడ్డి కృషితో చెక్ లు వచ్చిన సందర్భంగా వారికి మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ తుళ్లూరి లక్ష్మీనారాయణ, నల్లమోతు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనుమోలు వెంకటేశ్వరరావు, కన్నేటి సురేష్, గొడుగు కృష్ణ, బోయినపల్లి మురళి, సాదినేని రాంబాబు, బండి వెంకటేశ్వర్లు, చంద్ర వెంకట్రావు,నర్సయ్య శాస్త్రి, చిగులుపాటి కృష్ణ, గాలి కృష్ణ, తుళ్లూరి రామయ్య, కమతం లక్ష్మయ్య, తుళ్లూరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కల్పిస్తాయి.!

## – సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ



హనుమకొండ, మే 27(వుదయం జిల్లా ప్రతినిధి) : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని సుబేదారి సర్కిల్ ఇన్స్పెక్టర్ పి సత్యనారాయణ రెడ్డి అన్నారు.వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,తనయుడు స్వర్గీయ నాయిని విశాల్ పేరిట ప్రతి ఏటా నిర్వహించే క్రికెట్ పోటీలలో భాగంగా మంగళవారం ఆర్ట్స్ %డ%సైన్స్ కళాశాల మైదానంలో నాయిని యువసేన ఆధ్వర్యంలో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్ కు సీఐ పి.సత్యనారాయణ రెడ్డిహాజరై టాస్ వేసి మ్యాచ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబేదారి సిఐ సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ..క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు.పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని తెలిపారు, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్పూర్తిని చాటాలన్నారు.క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు..

..యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో ప్రయాణించి తల్లిదండ్రులు గర్వించే విధంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటగాళ్లతో పాటు నిర్వాహకులు,నాయిని యువసేన టీం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద కొత్త కల్వర్టర్ నిర్మించండి

## కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన లడక్ బజార్ మహిళలు



మధిర మే 27 (వుదయం ప్రతినిధి) మధిర పట్టణంలోని 18 డివిజన్ లడక్ బజార్ నందు రైల్వే మూడో లైన్ నిర్మాణం వల్ల కల్వర్టర్ మూసుకొని పోయి వరద నీరు వెళ్లే పరిస్థితి లేనందున కొత్త కల్వర్టర్ నిర్మించి వరద నుండి నివాస ప్రాంతాలను కాపాడవలసినదిగా, అలాగే కాలవలో పూడిక తీపించి వరద నీరు ప్రవహించే విధంగా చూడాలని ఈరోజు 18 డివిజన్ లడక బజార్ మహిళలు మున్సిపల్ కమిషనర్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ గారు వెంటనే పరిశీలించి వరద నీరు నివాస ప్రాంతాలను ముంపునకు గురికాకుండా తగు చర్యలు తీసుకుంటామన్నారు. 18వ డివిజన్ మహిళలు వనపర్తి కళావతి, సాజిదా, హనీఫా బి, బేగం, జానబీ, ఖాసీంబి, మరియమ్మ, వినతిపత్రం అందచేశారు

# ఇల్లు కాలిపోయిన నిరుపేద దళిత కుటుంబానికి అండగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్.



భూపాలపల్లి మే27(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన మల్యాల రామకృష్ణ ఇల్లు మూడు రోజుల క్రితం కరెంట్ షాట్ సర్కిట్ తో ఇల్లు మరియు ఇంటిలోని సామాను మొత్తం కాలిపోవడం జరిగింది వారి పరిస్థితిని తెలుసుకున్న ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి కుటుంబానికి మనోధైర్యం కల్పించి వారికీ నిత్యవసర సరుకులు, మరియు 25 కిలోల రైస్ బ్యాగ్ అలాగే బట్టలను వారి కుటుంబానికి అందజేయడం జరిగింది ఆలాగే వారు ఇల్లు కట్టుకోవడానికి మరియు వారి పిల్లను చదివిపించడానికి కూడా మా ఫౌండేషన్ ద్వారా మీ కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తామని వారికి భరోసా కల్పించారు

# ఇబ్రహీంపట్నం మండల నూతన తహసిల్దార్ గా వరప్రసాద్







మెట్ పల్లి మే 27 (వుదయం విలేఖరి) మెట్పల్లి మండల నూతన తాహసిల్దార్ గా బాధ్యతలు తీసుకున్న వరప్రసాద్ మంగళవారం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడ నరసింహారావుని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు

నూతన ఎమ్మార్వోను సన్మానించిన ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ నేతలు...

ఇబ్రహీంపట్నం మండలం నూతన ఎమ్మార్వో గా పదవి బాధ్యతలు చేపట్టిన వరప్రసాద్ను ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ ఫేస్ చైర్మన్ శ్రావణ్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గంగాధర్లు శాలువాతో సత్కరించారు%న

# మున్సిపల్ ప్రత్యేక అధికారి గా బిఎస్ లత

## డంపింగ్ యార్డ్ లోని బయో మైనింగ్ ద్వారా వచ్చే ఎరువు పరిశీలన...



మెట్ పల్లి మే 27 (వుదయం విలేఖరి) రెవెన్యూ ఏ సి ఎల్ బి మెట్ పల్లి మున్సిపల్ ప్రత్యేక అధికారిగా బిఎస్ లత డంపింగ్ యార్డ్ లోని బయో మైనింగ్ ద్వారా వచ్చే ఎరువు పరిశీలించి రేగుంట లో ఉన్నటువంటి నర్సరీని పరిశీలించారు అనంతరం బిఎస్ లత మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఇచ్చే రకరకాల పూల మొక్కలను నాటాలని రోడ్డుకు ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ నాటాలని ఆదేశించారు ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆర్డీవో ఎన్ శ్రీనివాస్ ఎమ్మార్వో శ్రీనివాస్ డిఈ నాగేశ్వర్ రావు ఏఈ తిరుపతి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ తదితరులు పాల్గొన్నారు

# మహిళా సాఫ్ట్వేర్ ఇంజినీర్ల క్యాబ్‌పై ఆగంతకుల దాడి

సనత్‌నగర్, మే27(వుదయం ప్రతినిధి):మహిళా సాఫ్ట్వేర్ ఇంజినీర్ల క్యాబ్‌పై దాడి జరిగింది. బాధితులు తెలిపిన వివరాలు. బంజారాహిల్స్లో ఉంటున్న నలుగురు యువతులు కోకాపేటలోని ఓ సాఫ్ట్వేర్ సంస్థలో పనిచేస్తున్నారు. తెల్లవారుజామున డ్యూటీ ముగించుకుని క్యాబ్లో బయలుదేరారు. కారును మద్యం మత్తులో ఉన్న ముగ్గురు యువకులు అడ్డగించి, అద్దాలను పగులగొట్టారు. కారు తాళాలు లాక్కొని బెదిరించారు. దీంతో బాధితులు బంజారాహిల్స్ P Sలో ఫిర్యాదు చేశారు.

# విత్తన దుకాణాలపై జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ,

నాగర్ కర్నూల్ మే 27(వుదయం ప్రతినిధి) జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీనివాస ఫెర్టిలైజర్ షాపును తనిఖీ చేశారు. సందర్శించిన క్రమంలో దుకాణంలో అందుబాటులో ఉన్న విత్తనాలు, ఎరువులు, రైతులకు విక్రయిస్తున్న తీరును, రిజిస్టర్ నిర్వహణ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ %౯% రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించేందుకు



అన్ని చర్యలు తీసుకుంటాం. మోసపూరితంగా విత్తనాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని స్పష్టం చేశారు. జిల్లా కేంద్రంలో విత్తనాల సరఫరా, నాణ్యతపై నియంత్రణ కోసమై విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు, నిల్వల వివరాలు, నాణ్యత ప్రమాణాలు, ధరల పట్టికలు పరిశీలించారు. కచ్చితంగా ఈ పాస్ ద్వారానే విక్రయించాలని, ఎం ఆర్ పి ధరకే ఎరువులను విక్రయించాలని లేనిచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రైతులకు ఎరువులను అధిక ధరలకు అమ్మితే, కల్తీ ఎరువులను సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు, ఎరువుల షాపులలో లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ రిజిస్టర్, యూరియా, డిఏపి, తదితర పురుగుల మందులు ఫర్టిలైజర్స్ స్టాకులను సీడ్స్ డీలర్స్ పక్కాగా మెయింటైన్ చేయాలని, లేనిపక్షంలో సంబంధిత వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ అన్నారు, వ్యవసాయ అధికారుల నిబంధనలను తూచా తప్పకుండా దుకాణదారులు అమలు చేయాలని, మండల గ్రామస్థాయిలలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ ఫోర్స్ కమిటీ లు నిరంతరం నిఘా, తనిఖీలు చేయడం జరుగుతుందని రైతులు ఎటువంటి సందేహాలకైనా స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

# భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హై వే భూసేకరణ ప్రక్రియ పై వివిధ శాఖల అధికారులతో సమీక్ష



హనుమకొండ, మే 27(వుదయం జిల్లా ప్రతినిధి) : గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు.
మంగళవారం రోజున హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గౌరవెల్లి ప్రాజెక్ట్, గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హై వే భూసేకరణ ప్రక్రియ పై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.
ఈ సమావేశంలో గౌరవెల్లి ప్రాజెక్టు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ గురించి హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, పరకాల నియోజకవర్గ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే భూసేకరణ ప్రక్రియ పురోగతి పై పరకాల ఆర్డీవో డాక్టర్ నారాయణ జిల్లా కలెక్టర్ కు వివరించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూసేకరణ మొదటి దశ లో గుర్తించిన రైతులకు జూన్ 30నాటికి పరిహారం అందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వివిధ ప్రాంతాల్లో రైల్వే శాఖకు అందించాల్సిన భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. భూసేకరణ అయిన రైతులకు పరిహారం అందించాలన్నారు. ఈ సమావేశంలో గౌరవెల్లి ప్రాజెక్ట్ డీఈ చైతన్య, ఆర్ అండ్ బీ ఈఈ సురేష్ బాబు, నేషనల్ హైవే అధికారులు, తహసీల్దార్లు విజయ లక్ష్మీ, జ్యోతివరలక్ష్మి దేవి, జగన్ మోహన్ రెడ్డి, బావ్ సింగ్, సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ధాన్యం దిగుమతులలో అలసత్వం వహిస్తున్నరైస్ మిల్లులపై చర్య తీసుకోవాలి.

## రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారో.

## మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు.



ఖానాపురం మే27(వుదయం ప్రతినిధి): ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతన్నల వరి ధాన్యం దిగుమతులలో మిల్లర్లు అలసత్వం వహిస్తూ ధాన్యం దిగుమతులలో అనేక రకాల ఇబ్బందులకు రైతులను గురి చేయడంతో రైతులతో కలిసి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో శ్రీనివాస పారా బాయిల్డ్ రైస్ మిల్ ఎదుట ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిపై రాస్తారో కో నిర్వహించారు. జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించడంతో రోడ్డుకు ఇరువైపులా ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. ఇట్టి విషయం తెలుసుకున్న హెడ్ కానిస్టేబుల్లు రమేష్, జంపయ్య సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని రహదారిపై రాస్తూరోకో నిర్వహిస్తున్న పార్టీ నాయకులను రైతులను రాస్తారోకోను విరమించుకోవాలని జాతీయ రహదారిపై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపిన వినకపోవడంతో స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి ట్రైన్ ఎస్ఐ పవన్ సంఘటన స్థలానికి చేరుకొని నాయకులతో రైతులతో మాట్లాడి ధాన్యం దిగిమతులు అయ్యే విధంగా చూస్తానని ఎస్ఐ హామీ ఇవ్వడంతో రాస్తారోకోను నాయకులు రైతులు విరమించుకున్నారు. అనంతరం స్థానిక ఎస్ఐ మిల్లు యజమానితో మాట్లాడి రైతుల ధాన్యం దిగుమతులను త్వరగా అయ్యే విధంగా చూడాలని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మిల్లర్లు రైతుల ధాన్యం దిగుమతులలో కటింగులు కోతలు విధించకుండా రైతుల ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని డిమాండ్ చేస్తూ, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయడంలో విఫలమయ్యారని తెలుపుతూ అధికారులు ధాన్యం పర్యవేక్షణ చేయడంలో జాతీయ రహదారి వెంట ఉన్న వరి ధాన్యాన్ని తప్ప మిగిలిన గ్రామాల్లోని ఉన్న వరి ధాన్యాన్ని పరిశీలించిన పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తూ, గ్రామాలలోని కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యాన్ని అధికారులు పరిశీలించి తక్షణమే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తూ, మిల్లర్స్తో సివిల్ సప్లై అధికారులు ఏమైనా కుమ్మక్కయ్యారనే అనుమానం వస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా మిల్లు యజమాని సత్యనారాయణ మాట్లాడుతూ మంగళవారిపేట శివారులో ఉన్న గోదాంను లీజుకు తీసుకున్నామని గోదాం వద్ద విద్యుత్ లైన్లు ట్రాక్టర్లకు తాకే ప్రమాదం ఉ ందని ప్రస్తుతం ఆ గోదాం వద్దకు ధాన్యాన్ని పంపించడం లేదని తెలుపుతూ గత వారం రోజుల క్రితం విద్యుత్ శాఖ అధికారులకు ఇట్టి విషయాన్ని తెలిపిన నేటి వరకు వారు విద్యుత్ లైన్లు సరి చేయలేదని తెలుపుతూ, విద్యుత్ లైన్లు సరి చేసిన వెంటనే అక్కడి ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటామని మిల్లు యజమాని తెలిపారు. ఇదే విషయాన్ని స్థానిక ఎస్ఐ విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి త్వరగా పనులు పూర్తి అయ్యే విధంగా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రేణుకరాజా, ఏఎస్ఓ సుగుణ, ఆర్ ఐ స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ గౌడ్, మాజీ సర్పంచులు వల్లే సోమయ్య, గుగులోతు సుమన్, సొసైటీ మాజీ డైరెక్టర్ ఆబోతు అశోక్, నాయకులు రైతులు తేజావత్ బాలునాయక్, బోడాసు యాకయ్య,గౌడుగు నాగరాజు, తేజావత్ ఈర్యానాయక్, ఆబోతు కుమారస్వామి, దున్నపోతుల ఎల్లస్వామి, బోదాసు వెంకన్న, బానోత్ భీమానాయక్ పోలీస్ సిబ్బంది సుమన్, చందర్, ప్రదీప్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వెనకబాటు తనం పోవాలంటే చదువు ఎంతో అవసరం

## నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి







నారాయణపేట టౌన్ మే 27 (వుదయం ప్రతినిధి) సమాజంలో వెనకబాటుతనానికి గురైన వారు అన్ని రంగాల్లో రాణించాలంటే చదువు ఎంతో అవసరమని నారాయణపేట నియోజకవర్గం లో ఉన్న ముదిరాజుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో తొలిసారిగా ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ నారాయణపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో అభినందన్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ముదిరాజుల అభినందన సన్మానోత్సవ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు రాఘవేందర్ నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, మెప రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్, రాష్ట్ర ముదిరాజ్ కమీషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, పేట జిల్లా అధ్యక్షులు నాగరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యంగా బాలికలు ఉన్నత చదువులు చదవాలని మధ్యలో చదువు అపవద్దని దీనికి తల్లిదండ్రులు కూడా సహకరించాలన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచినా కూడా డాక్టర్ పీజీ చేస్తున్నట్లు తెలిపారు. చదువుకున్న ప్రాముఖ్యత ఎంతో గొప్పదన్నారు. రాష్ట్ర ముదిరాజ్ కమిషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అందించిన ఈ రాష్ట్ర ప్రభుత్వంపై మాకు ఇచ్చిన మాట ప్రకారం మమ్మల్ని బిసి( డి)నుండి బిసి(ఏ)లోకి మారుస్తారన్న నమ్మకం ఉందని తెలిపారు. తమ సామాజిక వర్గ విద్యార్థులను సన్మానించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.
మెప రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ మాట్లాడుతూ ఎంత డబ్బు సంపాదించిన చిరస్థాయిగా ఉండదని కేవలం చదివే మనతో చిరస్థాయిగా ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. అనంతరం జిల్లా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో రూ. 5వేల కోట్లతో ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, నారాయణపేట జిల్లా కేంద్రంలో ముదిరాజ్ భవన్ ఏర్పాటు కోసం కృషి చేయాలని అదేవిధంగా ముదిరాజ్ సామాజిక వర్గ విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాల్లో అధిక సీట్లు కల్పించేలా అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. కాగ సరఫ్ శివకుమార్ ను ముదిరాజ్ జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో భాగంగా పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులు, ఉద్యోగులు, రిటైర్డ్ ఉ ద్యోగులను ఘనంగా సన్మానించారు. మార్కెట్ చైర్మన్ సదాశివరెడ్డి, రాష్ట్ర నాయకులు సంజీవ్, జిల్లా మత్స్య శాఖ అధ్యక్షులు కాంతు కుమార్, భోగేశ్వర్లు, గోవిందరాజులు, నర్సిములు నాయుడు, ఏఎంసి వైస్ చైర్మన్ కొనంగెరి హన్మంతు, మెప జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, పోషల్ రాజేష్, గౌరవ అధ్యక్షులు జులు వెంకటేష్, పోలేమోని గోవింద్, సుగప్ప, ఆకుల బాలప్ప, సంతోష్, వేణుగోపాల్, మిర్చి వెంకటయ్య, కోళ్ల వెంకటేష్, వేణుగోపాల్, పోషల్ వినోద్, టీచర్, నరహరి, కాకర్ల భీమయ్య, నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజన్స్ డిమాండ్లను పరిష్కరించాలి...

## రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

జగిత్యాల మే 27 (వుదయం ప్రతినిధి) కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సీనియర్ సిటీజన్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ డిమాండ్ చేశారు మంగళవారం సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో డివిజన్ మండల గ్రామ ప్రతినిధులకు వయోవృద్ధుల సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 పై అవగాహన కల్పించారు అనంతరం అసోసియేషన్ ముద్రించిన సీనియర్ సిటీజన్స్ పిలుపు పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ సంఘ సభ్యులకు వివిధ సంఘాల ప్రతినిధులకు అందజేశారు



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన తమ అసోసియేషన్ సేవలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారన్నారు సీనియర్ సిటీజన్స్ కోసం ప్రత్యేక సంక్షేమ శాఖ కేంద్రంలో రాష్ట్రంలో ఏర్పాటు చేయాలన్నారు వృద్ధుల సమావేశ భవనం కోసం హైదరాబాద్ లో జిల్లా కేంద్రాల్లో ప్రభుత్వ భూమి కేటాయించి భవన నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని ఆర్టీసీ బస్సుల్లో వృద్ధులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని అన్నీ ప్రభుత్వ ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందించాలన్నారు రైల్వే ఛార్జీల్లో వృద్ధులకు ఆపి వేసిన రాయితీలు పునరుద్ధరించాలని పెన్షనర్ల కు ఆదాయపు పన్ను రద్దు చేయాలని తల్లిదండ్రుల వృద్ధుల పోషణ సంక్షేమ చట్టము 2007 లో ప్రతిపాదించిన సవరణ బిల్లు 2019 ని కేంద్రం పార్లమెంట్ లో పెట్టి ఆమోదింపజేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం కోశాధికారి వేల్ముల ప్రకాశ్ రావు కౌన్సెలింగ్ అధికారి పిసి హన్మంత్ రెడ్డి కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం జగిత్యాల డివిజన్ అధ్యక్షులు బి రాజేశ్వర్ మెట్ పల్లి డివిజన్ అధ్యక్షులు వొజ్జెల బుచ్చిరెడ్డి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కే సత్యనారాయణ నాయిని సంజీవ రావు రాజ్ మోహన్ టి రాజయ్య డివిజన్ ల మండలాల గ్రామాల సీనియర్ సిటీజన్స్ వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# నూతన బాల పెద్దమ్మతల్లి జీవధ్వజ, విగ్రహ ప్రతిష్టా మహెూత్సవం

అన్నపురెడ్డిపల్లి మే 27 :(వుదయం ప్రతినిధి ) అన్నపురెడ్డిపల్లి మండలంలోని తొట్టిపంపు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ బాల పెద్దమ్మతల్లి జీవద్వజ, విగ్రహ ప్రతిష్టా మహెూత్సవంకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు ఆలయ అభివృద్ధి వ్యయ ప్రధాత, ధర్మకర్త హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ మారగాని శ్రీనివాసరావు పేర్కొన్నారు.



స్వస్తిశ్రీ చాంద్రమానేనశ్రీ విశ్వావసు నామ సంవత్సర జ్యేష్ఠమాస శుద్ధ పంచమి అనగా ది: 31-05-2025 శనివారం ఉదయం గం? 08:31ని?లకుజీవ ధ్వజ, పోతురాజు మరియు శ్రీ బాల పెద్దమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని అనంతరం “నారాయణసేవ” గణాచారులు అమ్మవారి సేవలో హాజరుకానున్నారు. ది. 29-05-2025 నుండి 31-05-2025 వరకు ప్రతిష్ఠా మహెూత్సవములు జరుపబడును. 29-05-2025 న గురువారం. ఉదయం గం? 09:00లకుమంగళ తోరణం, గణపతి పూజ, పుణ్యాహవచనం, రక్షా బంధనం, 30-05-2025న శుక్రవారం ఉదయం గం? 09:00లకు జలాధివాసం, యాగశాల ప్రవేశం, ప్రధాన దేవతా పూజ కార్యక్రమలు జరుగును అని పేర్కొన్నారు. ?విగ్రహా విశిష్టత:తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ లో తమిళనాడు శిల్పులచే ఏకశిల రూపకల్పన అమ్మవారి విగ్రహం జీవకళ ఉట్టిపడేల 5 అడుగుల విగ్రహం తీర్చి దిద్దారు. నూతన ఆలయం 30 లక్షల వ్యయం తో నిర్మిచబడిన విశాలమైన బహు సుందరమైన ప్రాకారం పై విగ్రహాలు ఆకట్టుకొనున్నాయి. అతి మహిమగల దేవాలయంగా విరాజిల్లుతున్న బాల పెద్దమ్మతల్లి కాబోతోంది అని కొలిచిన వారికి సుఖ సంతోషాలు ప్రసాదించే కోరికలు తీర్చే తల్లి బాల పెద్దమ్మ తల్లి. కొలిచిన భక్తుల కోరికలు తీర్చే ఆరాధ్యదైవం గ్రామదేవత శ్రీ బాల పెద్దమ్మతల్లికి మూడు రోజుల పాటు నిర్వహించే పూజ కార్యక్రమలు ప్రతిష్టాత్మకంగా చేపట్టినట్లు ఆలయ నిర్వహణక కమిటీ సభ్యులు పనిలో నిమగ్నమయ్యారు. నూతన పెద్దమ్మతల్లి ఆలయాన్ని ఆలయ పరిసరాలను సర్వంగా సుందరంగా విద్యుదీపాలతో అలంకరించారు. మొదటి రోజు వేద పండితులచే గ్రామ సేవ ప్రజల్లోకి అమ్మకు విశేష పూజలు నిర్వహించేందుకు పురవీధుల్లో ఊరేగించనున్నారు. యాగశాల ప్రవేశం కానున్నది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ఆలయాల నిర్మాణం తో పాటు పడి నిర్మించడం వల్ల గ్రామాలలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందని అన్నారు. 5 వేల మంది భక్తులకు అన్న సంతర్పణ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు,అమ్మవారి కమిటీ సభ్యులు,గిరిజన కులస్తులు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు...

# మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గంగాసాగర్ కు సన్మానం..



మెట్ పల్లి మే 27 (వుదయం విలేఖరి) ఇటీవల ఐఎంఏ జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ కమిటీ మెంబర్ గా నియమితులైన మెట్పల్లి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ గంగసాగర్ ని లయన్స్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ లయన్స్ క్లబ్ సభ్యులు శాలువాతో సన్మానించాడు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన చేసిన వైద్య సేవలకు మంచి గుర్తింపు వచ్చిందన్నారు ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఇల్లెందుల శ్రీనివాస్ సెక్రెటరీ గూండా రాకేష్ క్యాషియర్ నాంపల్లి వేణు గోపాల్ పోలీస్ శ్రీనివాస్ వెల్మల శ్రీనివాస్ అరుణ్ దీప్ గౌడ్ పలువురు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# నిరుపేదలందరికీ ఇందిరమ్మ డబుల్ బెడ్రూం ఇండ్లు

సిరిసిల్ల,మే27(వుదయం ప్రతినిధి): విడతలవారీగా నిరుపేదలందరికీ ఇందిరమ్మ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందిస్తామని వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ అందించే కార్యక్రమానికి కలెక్టర్ సందీప్ కుమార్ ఝతో కలిసి స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇచ్చిన మాట ప్రకారం నిరుపేదలందరికీ ఇండ్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

# ఎలాంటి షరతులు లేకుండా రెన్యువల్ చేయాలి

ఆసిఫాబాద్, మే27(వుదయం ప్రతినిధి): ఎలాంటి షరతులు లేకుండా పార్ట్ టైం ఉద్యోగులను రెన్యువల్ చేయాలని ఎమ్మెల్సీ దండే విట్టల్ కి ఆదివారం పార్టీ కార్యకర్తల సమావేశంలో కలిసి వినతి పత్రం అందజేశారు. పార్ట్ టైం ఉద్యోగులు మాట్లాడుతూ తమను కక్షపూరితంగా తీసివేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఉద్యోగులు వాపోయారు. ఎమ్మెల్సీ గురుకులాల కార్యదర్శి అలుగు వర్షినితో మాట్లాడి మీ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇయ్య డంతో ఉద్యోగులు ఆనందం వ్యక్తం చేశారు.

# కగార్ ఆపరేషన్ పై న్యాయ విచారణ జరుపాలి!

- ఎన్ కౌంటర్ లను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలి
- బూటకపు ఎన్ కౌంటర్ వల్లే శవాలను ఇచ్చేందుకూ భయం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




హసన్ పర్తి, మే 27(వుదయం జిల్లా ప్రతినిధి) : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కగార్ ఆపరేషన్ పై న్యాయ విచారణ జరుపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభల రెండవ రోజు హసన్ పర్తి మండల కేంద్రంలో జరిగిన ప్రతినిధుల సభను ఉద్దేశించి కూనంనేని సాంబశివరావు మాట్లాడారు. కేంద్రం చేసిన బూటకపు ఎన్ కౌంటర్ లపై సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలని కోరారు. చత్తీస్ ఘడ్ లో జరిగింది బూటకపు ఎన్ కౌంటర్ అయినందు వల్లనే నక్సల్ శవాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించేందుకు భయపడుతున్నారని విమర్శించారు. ఈ దేశ పౌరులను చంపిన టెర్రరిస్టులను పట్టుకోవడంలో బిజెపి ప్రభుత్వం విఫలం అయిందని, అందుకే దేశ పౌరులైన మావోయిస్టులను చంపి ప్రధాని నరేంద్ర మోడీ సంబురాలు చేసుకుంటున్నారని అన్నారు. దేశ పౌరులను చంపిన టెర్రరిస్టులతో చర్చలకు సిద్దపడిన కేంద్రం ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరిపేందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నించారు. టెర్రరిస్టులకంటే మోడీకి కమ్యూనిస్టులంటేనే భయమని, అందుకు ఎన్ కౌంటర్ ల తరువాత శవాలను ఇచ్చేందుకూ భయపడుతున్నాడని అన్నారు. ఇటీవల కాలంలోనే వందలమంది మావోయిస్టులను చంపివేశారని, కమ్యూనిస్టులను తుడిచి పారేస్తామని మోడీ, అమిత్ షా ప్రగల్భాలు పలుకుతున్నారని, అలాంటి వారందరికి హిట్లర్, ముస్సోలినీ గతే పడుతుందని హెచ్చరించారు. దేశంలో అన్ని ఎర్రజెండా పార్టీలు ఏకం కావాలని, అందరూ ఏకమైతే ఎదుర్కొనే శక్తి బూర్జువా పార్టీలకు ఉండదని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ తో జత కట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నం చేస్తున్నదని, అది కేసిఆర్ కు కవిత రాసిన లేఖతో స్పష్టం అయిందని అన్నారు. దేశంలో అంబానీ, ఆదానీలకు ఊడిగం చేసే మోడీతో జతకట్టేందుకు సిద్దపడుతావా కేసిఆర్ అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టులేనని, కమ్యూనిస్టులను బతికించుకోవాల్సిన అవసరం ప్రజలకు ఉందని అన్నారు. ఎన్నో పార్టీ లు పుట్టి కనుమరుగు అయ్యాయని, ప్రజాప్రయోజనాలకే నిలబడి ఉండడం వల్లనే అధికారం లేకున్నా కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల పాటు నిలబడిందని అన్నారు. సిపిఐ ఆవిర్భవించి ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి వందేళ్లు కావస్తుందని, వందేళ్ల ముగింపు బహిరంగ సభను ఖమ్మంలో ఐదు లక్షల మందితో నిర్వహించనున్నట్లు తెలిపారు.

**అంబేద్కర్ వాదులు, కమ్యూనిస్టులు ఏకం కావాలి!**
**– సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

రెండవ రోజు సిపిఐ మహాసభల సందర్భంగా జరిగిన ప్రతినిధుల సభను ప్రారంభించిన అనంతరం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి మూడవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత అంబేద్కర్ అందించిన రాజ్యాంగాన్ని మార్చివేసి మను వాదాన్ని తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నదన్నారు. అలాగే ఆపరేషన్ కగార్ పేరుతో, వక్ఫ్ బిల్లు పేరుతో దాడి తీవ్రం చేస్తూ ముస్లింలు, క్రిష్టియన్ లను, కమ్యూనిస్టులను శత్రువులుగా చూస్తున్నారన్నారు. అందుకే దేశంలో అంబేద్కర్ వాదులు, కమ్యూనిస్టులు ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో తలసరి ఆదాయం పెరిగిందని, ప్రపంచంలో మన దేశం నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, తప్పుడు లెక్కలు చెబుతున్నారని, దొంగ లెక్కలు, మాయమాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. దేశంలో పేదల సంపద రెట్టింపు కాలేదని, కేవలం అంబానీ, ఆదానీ లాంటి కార్పొరేట్ శక్తుల ఆదాయమే పెరిగిందని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో మన పాత్ర ఉందని, అసెంబ్లీలో సిపిఐకి ఒక్క ఎమ్మెల్యే ఉన్నప్పటికీ ప్రజల సమస్యలపై గళమెత్తడంలో ముందున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేదంటే సిపిఐ ఆద్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరంగా ఉన్న వరంగల్ ను రాష్ట్ర రెండో రాజధానిగా ఏర్పాటు చేసేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని, హైదరాబాద్ మాదిరిగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పేదల ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ రావాలని, సాఫ్ట్ వేర్ కంపెనీలు రావాలని, స్థానికులకు ఉద్యోగాలు రావాలన్నారు. వీటి సాధన కోసం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం గ్రామ గ్రామాన సిపిఐని బలోపేతం చేసి ఉద్యమాలు నిర్మించాలని కోరారు. మహాసభల ఆహ్వాన సంఘం అద్యక్షుడు నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ హసన్ పర్తి మండలంలో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర సిపిఐకి ఉందన్నారు. మండలంలో ఎందరో కమ్యూనిస్టు వీరులు ప్రజల కోసం పోరాడి అమరులయ్యారని చెప్పారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి ఇప్పటి వరకు పార్టీ నిర్వహించిన కార్యకలాపాల నివేదికను ప్రవేశ పెట్టగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్ రెడ్డి ప్రతినిధుల సభను ఉద్దేశించి ప్రసంగించారు. తొలుత సిపిఐ జిల్లా మహాసభల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సిపిఐ పతాకాన్ని సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి ఎగురవేశారు. ఈ మహాసభకు అధ్యక్షవర్గంగా మంచాల రమాదేవి, బత్తిని సదానందం, మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, ఉట్కూరి ప్రణీత్ గౌడ్, వేల్పుల సారంగపాణి, మాలోతు శంకర్ వ్యవహరించగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ బాష్ మియా,పనాస ప్రసాద్, తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, ఎన్. అశోక్ స్టాలిన్, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను డిప్యూటీ సీఎం కు వివరించిన అధికారులు



హైదరాబాద్,మే27(వుదయం పతినిధి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతాధికారులతో ఓ బృందాన్ని ఏర్పాటు చేసింది. సి సి ఎల్ ఏ కార్యదర్శి నవీన్ మిట్టల్, పంచాయత్ రాజ్ సెక్రెటరీ లోకేష్ కుమార్, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ లతో రాష్ట్ర ప్రభుత్వం కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఇటీవల ఉద్యోగ సంఘాల నేతలతో సమావేశమై వారి సమస్యలపై విజ్ఞాపనలు స్వీకరించారు. ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన సమస్యలకు సంబంధించిన సమాచారాన్ని మంగళవారం ప్రజాభవన్లో డిప్యూటీ సీఎం, ఉద్యోగుల సమస్యల పరిష్కార సబ్ కమిటీ చైర్మన్ మల్లు భట్టి విక్రమార్క కు వివరించారు. ఈనెల 29న సబ్ కమిటీ సమావేశం నిర్వహిస్తాం, ఆ సమావేశంలో ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన అంశాలు, వాటి పరిష్కారానికి సంబంధించిన సమాచారాన్ని సబ్ కమిటీ సమావేశంలో వివరించాలని అధికారుల కమిటీకి డిప్యూటీ సీఎం సూచించారు.

## లక్షెట్టిపేట సీ ఐ గా రమణ మూర్తి

లక్షెట్టిపేట, మే 27 (వుదయం ప్రతినిధి): లక్షెట్టిపేట సీ ఐ గా రమణ మూర్తి బదిలీపై రానున్నారు. ఇప్పటి వరకు ఇక్కడ సీ ఐ గా బాధ్యతలు నిర్వర్తించిన అల్లం నరేందర్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హైదరాబాద్ కు, హైదరాబాద్ లోని ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయం నుంచి రమణ మూర్తిని లక్షెట్టిపేట కు బదిలీ చేసినట్లు ఐ జీ చంద్రశేఖర్ రెడ్డి ( మల్టీ జోన్ –1 ) సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ నేపథ్యంలో ఇప్పటి వరకు ఇక్కడ విధులు నిర్వర్తించిన సీ ఐ నరేందర్ కు పోలీస్ సిబ్బంది మంగళవారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. సీ ఐ నరేందర్ సేవలు మరువలేనివని కొనియాడారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ...

**కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**





కోరుట్ల మే 27 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం కుస్తాపూర్ రత్నా పూర్ గ్రామాలలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద 23 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు అనంతరం మల్లాపూర్ మండల కేంద్రంలో రెండు లక్షల రూపాయలతో బోరుబావి పనులకు భూమి పూజ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని వర్గాల సంక్షేమ కోసం కృషి చేస్తుందన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక

**– పాఠశాలల ప్రారంభానికి ముందే పాఠ్యపుస్తకాలు సిద్ధం**
**– కాంగ్రెస్ పట్టణ లీడర్ శీలం శ్రీనివాస్ యాదవ్**



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/(వుదయం ప్రతినిధి)తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి బీద కుటుంబానికి గూడు కల్పించాలన్న సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిందని పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శీలం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ ఆవరణంలో ఇందిరమ్మ కమిటీలతో సమావేశమై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ విద్యావ్యవస్థలో నూతన వరవడికి శ్రీకారం చుట్టారని అన్నారు. బడుల ప్రారంభానికి ముందే దాదాపు 24 లక్షల మంది విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు కేంద్రాలకు చేరుకున్నాయని తెలిపారు. తద్వారా విద్యార్థులు ముందుగానే చదువు ప్రారంభించి ఎక్కువ సమయం కేటాయిస్తారని అన్నారు. సబ్జెక్టుల గురించి మంచి అవగాహన కలుగుతుందని స్పష్టం చేశారు. తక్కువ సమయంలోనే పాఠ్యపుస్తకాలను పూర్తి చేయగలరని అభిప్రాయపడ్డారు. పరీక్షలకు బాగా సిద్ధమై మంచి ఫలితాలు సాధిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ సాధనాల వెంకటేశ్వర్లు,తారాచందు, మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా, మాదా శ్రీనివాస్,అంబేద్కర్ సేవా సంఘ నాయకుడు ఏపూరి రమణయ్య,మాజీ కౌన్సిలర్ అశోక్,కాసిం,పాషా,నాని యాదవ్,వీరస్వామి,ప్రవీణ్,అశ్వక్,శ్రీధర్,రహీం,రామ్ కోటేష్, రాము,పవన్,చొక్క రావు, రాంబాబు,స్వామి,కోడూరి నరేష్,ఆర్ వి,వీరాభాయ్, తదితరులున్నారు.

# చలో మెట్పల్లి పోస్టర్ ఆవిష్కరణ...

**చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి**



మెట్ పల్లి మే 27 (వుదయం విలేఖరి) జూన్ 4వ తేదీన కోరుట్ల నియోజకవర్గ మెట్పల్లి పట్టణంలో జరిగే మాలల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను చెన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి మంగళవారం హైదరాబాదులో ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ మాల కుల బాంధవులందరూ అధిక సంఖ్యలో విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రజాకవి గాయకులు షాన్ రేంజర్ల రాజేష్ భక్తుల నరేష్ ఎస్ ఎస్ డి రాష్ట్ర అధ్యక్షులు కారం ఇంద్రయ్య దోస గణేష్ తలారి ఆనందం భక్తుల భరత్ శేఖర్ రుద్ర బోడ ప్రశాంత సతీష్ రాహుల్ తదితరులు పాల్గొన్నారు

# సాయిరామ దేవాలయం హుండీ లెక్కింపు...

కోరుట్ల మే 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీ సాయిరామ దేవాలయం హుండీ లెక్కింపు మంగళవారం దేవాలయ మండపంలో దేవాదాయ శాఖ పరిశీలకులు ఎం రాజమౌళి పర్యవేక్షణలో హుండీలు విప్పి లెక్కించగా 2 లక్షల 2 వేల 62 రూపాయలు వచ్చినట్లు దేవాదయ కార్యనిర్వాహణాధికారి కే కాంతరెడ్డి తెలిపారు ఇట్టి హుండీ లెక్కింపులో దేవాదాయ శాఖ పరిశీలకులు ఎం రాజవౌళి దేవాలయ ఇన్చార్జి కార్యనిర్వాణాధికారి కే కాంతరెడ్డి ఆలయ ధర్మకర్తలు అర్చక సిబ్బంది సేవాసమితి భక్తులు తదితరులు పాల్గొన్నారు



## పోలీసు ప్రజావాణికి 12 దరఖాస్తులు

సిర్పూర్, మే27(వుదయం ప్రతినిధి): పోలీసు ప్రజావాణికి 12 ఫిర్యాదులు వచ్చినట్లు కొమురంభీం జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు తెలిపారు. ఫిర్యాదుదారులతో ఆయన మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. వచ్చిన ఫిర్యాదుల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యులపై దాడి

చెన్నూరు, మే27(వుదయం ప్రతినిధి): చెన్నూరు మండలంలోని లంబడి పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అలోతు లక్ష్మీ ప్రియా ఆమెకు కుటుంబ సభ్యులపై కొందరు స్థానికులతో పాటు వేరే గ్రామానికి చెందినవారు దాడికి పాల్పడ్డారు.

పాత కక్షలను మనసులో పెట్టుకొని ఆమె ఇంట్లో చొరబడి ఆమెతో పాటు కుటుంబ సభ్యులపై దాడి చేయడమే కాకుండా ఇంట్లోని సామాగ్రిని ధ్వంసం ప్ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు పోలీసులు మంగళవారం తెలిపారు.

## పేకాట శిబిరంపై దాడి

మంచిర్యాల, మే27(వుదయం ప్రతినిధి): లక్షెట్టిపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామ శివారులో రహస్య ప్రదేశంలో పేకాట ఆడుతున్న శిబిరంపై ఎస్సై సురేష్ తెలిపారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా తిరుపతి పరారీలో ఉన్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 1860 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మంగళవారం తెలిపారు.

# విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి...

**సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలి...**
**వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ...**
**జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**






జగిత్యాల మే 27 (వుదయం ప్రతినిధి) విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరుతూ మంగళవారం వెల్గటూర్ పోలీస్ స్టేషన్ ను జిల్లా సూపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ స్టేషన్ పరిసరాలను పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ 5ఎస్ అమలు చేసిన తీరును విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వారి యొక్క డ్యూటీ ల గురించి అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదే విధంగా ఫైల్స్ క్రమ పద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు రికార్డ్ రూమ్ రైటర్ రూమ్ తదితర అన్ని విభాగాలను తిరిగి క్షుణ్ణంగా పరిశీలించారు విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు పాత నేరస్థుల పై నిఘా ఉంచాలన్నారు నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు ప్రజలతో సత్సంబంధాలను మెరుగు పరచుకుంటూ ప్రజలకు యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరగాలపై వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు తరుచూ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలన ఆక్సిడెంట్ జోన్ లుగా బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని బ్లూకోల్ట్స్ పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్పి అశోక్ కుమార్ తో పాటు డిఎస్పి రఘు చంధర్ ఎస్ఐ లు ఉమా సాగర్ సతీష్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# మల్లారం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం



మే 27 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు మల్లారం గ్రామం దమ్మపేట మండలంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు, కళాశాల విద్యార్థులు, దాదాపు 100 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కే, నాగాంజలి, రైతు సోదరులు ఖరీఫ్లో చేపట్టవలసిన సాగు వివరాలు, భూసార పరీక్ష యొక్క ప్రాముఖ్యత మొదలైనటువంటి విషయాల గురించి రైతు సోదరులకు అవగాహన కలిగించారు. పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, యూరియాని తక్కువగా వినియోగించడం, పంట మార్పిడి గురించి అవగాహన కలిగించారు. డాక్టర్ మధుసూదన్ రెడ్డి విత్తనాల ఎంపిక, విత్తనం కొనుగోలు చేసిన రసీదురుని భద్రపరచడం, పర్యావరణాన్ని రక్షించడం, నీటి యాజమాన్యం, ఇంకుడు గుంతల ప్రాముఖ్యత, ఫామ్ పాండ్ యొక్క ఉపయోగాలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా వెటర్నరీ డాక్టర్ తేజ రాణి పశువులలో వేయించవలసిన టీకాల గురించి రైతులకు తెలియజేశారు. అదేవిధంగా దమ్మపేట వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి అనార్థాలపై యువతకు అవగాహన...



జగిత్యాల మే 27 (వుదయం ప్రతినిధి): జిల్లా సుపరేండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు యువతలో గంజాయి నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగా బీర్పూర్ మండలం తుంగూరు లోని ప్రైవేట్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్లో శిక్షణ తీసుకుంటున్న యువకులకు గంజాయి అనార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా బీర్పూర్ ట్రైనీ ఎస్సై రాజు మాట్లాడుతూ గంజాయి ఇతర డ్రగ్స్ త్రాగడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని దాని ద్వారా బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని యువకులకు తెలియజేశారు సెలవులలో దొరికిన సమయాన్ని కంప్యూటర్ శిక్షణ కోసం వినియోగిస్తున్నందుకు వారిని అభినందించారు మంచి అలవాట్లతో మంచి భవిష్యత్తు ఉంటుందని వారికి తెలియజేశారు యువతపై వారి తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవిస్తారని వారికి తెలియజేసి ఎవరు కూడా వారి తల్లిదండ్రుల ఆశలను వమ్ము చేయకుండా మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని చెడు అలవాట్లకు గురికాకుండా ఉండాలని తెలియజేశారు ఎవరైనా గంజాయి కి అలవాటు పడిన గంజాయి అమ్మిన కొన్న పోలీస్ వారికి తెలియజేయాలని తెలిపారు బీర్పూర్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656828 కి తెలియపరచాలన్నారు యువత ముఖ్యంగా ధూమపానం మద్యం గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని ఘంటా పథంగా చెప్పారు గంజాయి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భాగంగా యువతకు స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు ఇవ్వడం జరిగింది.

# 2 లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి అందజేత

## - ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల మే 26 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ 6వ వార్డుకి చెందిన కొలగాని గంగ భర్త రాజేందర్ వెన్నెముక సంబంధిత వ్యాధితో భాదపడుతుండగా గంగ ఆరోగ్య పరిస్థితి ని స్థానిక నాయకులు కోలగాని సత్యం జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నిమ్స్ లో శస్త్ర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి ద్వారా 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి మంజూరు చేసి మంగళవారం వారి కుటుంబ సభ్యులకి జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ 2 లక్షల 50 వేల ఎల్ఓసి రావడానికి కృషి చేసిన ఎమ్మెల్యే కి గంగ కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో కొలగాని సత్యం కూతురు రాజేష్ ఓద్ది రామ్మోహన్ రావు కత్రోజీగిరి కోటేశ్వర రావు చిట్ల మనోహర్ శ్రీనివాస్ రవిశంకర్ జంగిలీ శశి తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధితో ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది...



మెట్ పల్లి మే 27 (వుదయం విలేఖరి): ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు అండగా నిలుస్తుందని ఆనారోగ్య సమస్య వల్ల ఆర్థిక ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ మండల కేంద్రంలో మంగళవారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 14 లక్షల 72 వేల రూపాయల విలువ గల 40 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను జువ్వాడి నర్సింగరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అందజేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు గత ప్రభుత్వంలో ఇంత తొందరగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు వచ్చేవి కావాలని ఇది ప్రజా ప్రభుత్వం కాబట్టి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను త్వరగా లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కులగణన చేపట్టి భారత దేశానికి ఆదర్శంగా నిలిచారన్నారు దీనికి సానుకూలంగా స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ దేశ వ్యాప్తంగా గులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైన నిర్ణయమని కులగణన త్వరగా చేపట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కులగణనకు అనుకూలంగా రిజర్వేషన్లు చేపట్టాలని కోరుకుంటున్నామన్నారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు పలువురు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవు

## - ఎరువులు దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు



వెల్దండ మే 27 (వు దయం ప్రతినిధి): నకిలీ విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు అమ్మిన యెడల తగు చర్యలు తీసుకుంటామని సీఐ విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్, వ్యవసాయ శాఖ మండల అధికారి శోభారాణి లు హెచ్చరించారు మంగళవారం మండల కేంద్రంలో ఎరువుల దుకాణాలను వారు ముమ్మరంగా తనిఖీ చేశారు సందర్భంగా ధరల పట్టికలను, విత్తనాలను పరిశీలించారు నకిలీ విత్తనాలతో ఆరుగాలం కష్టపడి రైతులు తీవ్ర నష్టం ఎదుర్కొంటారని రైతులను మోసం చేయరాదని పలు సూచనలు సలహాలు అందజేశారు .

# మనోహర్ ను పరామర్శించిన నాగుర్ల.



పరకాల మే 27 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణం లోని సదాశివ ఫెర్టిలైజర్స్ ప్రొప్రైటర్ మనోహర్ అనారోగ్యంతో పరకాల లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నటువంటి తరుణంలో లితెలంగాణ రాష్ట్ర రైతు రుణ విముక్తి కమిషన్ మాజీ చైర్మన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ అండ్ డీలర్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పరకాల మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గందే వెంకన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి పట్టివేత



శాయంపేట 27 (వుదయం ప్రతినిధి): శాయంపేట మండల కేంద్రంలో స్టేజిపై శాయంపేట ఎస్సైపరమేశ్వర్ తన సిబ్బందితో కలిసి మందారిపేట సెంటర్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్కడే బస్టాండ్ వద్ద ఒక వ్యక్తి అనుమానస్పదంగా కనిపించగా వెంటనే అతని వద్దకు వెళ్లి విచారించి, తనిఖీ చేయగా అతని వద్ద ఉన్న బ్యాగ్ లో మొత్తం 6.085kgs ఎండు గంజాయి లభించిందని దాని విలువ దాదాపు 3,10,000/- రూపాయలు ఉంటుందని వెంటనే పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి నిందితుడి వివరాలు తెలుసుకోగా అతని పేరు సయ్యద్ షారుఖ్ జాకీరుద్దీన్ అహ్మద్ S /o జాకీరుద్దిన్, 29yrs R/o దత్ టెంపుల్, చంద్రాపూర్, మహారాష్ట్ర అని తెలిపి, అతను అక్రమంగా ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఉదేశ్యంతో ఒరిస్సా కి చెందిన జితేంద్ర కుమార్ అను వ్యక్తి దగ్గర గంజాయిని తక్కువ ధరకి కొని ఎక్కువ ధరకి అమ్ముకొనేవాడు ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కి పంపగా జితేంద్ర కుమార్ అనే నిందితుడు పరారిలో ఉన్నట్లు పరకాల CI P. రంజిత్ రావు గారు తెలిపినారు .

# సిపిఐ మండల కార్యదర్శి గా సారెడ్డి పాపిరెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

## - మేళ్లచెరువు హుజూర్నగర్



మే 27 (వుదయం ప్రతినిధి): సిపిఐ వేళ్లచెర్వు మండలమహాసభలో మండల కౌన్సిల్ కార్యవర్గం ఎన్నిక. సూర్యాపేట జిల్లా వేళ్లచెర్వు మండలమహాసభలు ఈనెల 24న చింతలపాలెం లో జరిగినవి. మండలమహాసభలో సారెడ్డి పాపిరెడ్డి 2వ సారి ఏకగ్రీవంగా ఎన్నికైన్నారు. ఈసంద ర్భంగా పాపిరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండవసారి ఎన్నుకున్నందుకు సిపిఐ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతానికి, , పేదప్రజల సమస్యలకోసం నిరంతరం పోరాటంకొనసాగిస్తానని చెప్పారు. ఈ మహాసభలో తొమ్మిది మంది కౌన్సిల్ ఐదుగురితో కార్యవర్గం ఎన్నుకోబడింది.

# జర్నలిస్టు మునీర్ మృతి పత్రికా రంగానికి తీరని లోటు



కొత్తగూడ మే 27(వుదయం ప్రతినిధి ): సీనియర్ జర్నలిస్టు, కాలమిస్టు మునీర్ కు టీయూడబ్ల్యూజే(ఐజేయూ) కొత్తగూడ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ని గ్రామ పంచాయితీ ఆవరణంలో మునీర్ చిత్ర పటానికి నివాళ్ళు అర్పించి సంతాపం ప్రకటించింది.. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) మండల అధ్యక్షుడు ఎస్ .కె. సల్మాన్ పాషా మాట్లాడుతూ గత కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన మల్టీ ఆర్గాన్స్ ఫెయిల్యూర్ తో మృతిచెందారు. మునీర్ తన ఊపిరి కోల్పోయే నాలుగైదు రోజుల ముందువరకూ అనునిత్యం ప్రజా సమస్యలపై, జాతీయ, అంతర్జాతీయ పరిణామాలపై, సింగరేణి కార్మికుల ఇబ్బందులపై పనిచేశారు అని,దేశంలో ఏ మారుమూలన ప్రజలకు అన్యాయం జరిగినా తన కలంతో ప్రభుత్వాల తీరును ఎండగట్టారు. సింగరేణి ప్రాంతంలో దిక్కు మొక్కు లేని జనం మునీర్ మృతితో ఓ పెద్ద దిక్కును కోల్పోయినట్టయింది. ప్రజల కోసం, తెలంగాణ కోసం నిలబడి కొట్లాడినవాడు మునీర్. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగంగా హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 10 వేల మంది జర్నలిస్ట్ లతో నిర్వహించిన సభకు మునీర్ అధ్యక్షత వహించారు.తెలంగాణ ఉద్యమంలో సింగరేణి జేఏసీ చైర్మన్ గా పని చేశారు. ఆంధ్రజ్యోతి , వెలుగు, నమస్తే తెలంగాణ, జనం సాక్షి పత్రికలో బ్యూరో చీఫ్, కాలమిస్ట్ గా వ్యవహరించారు... హక్కుల సాధన కోసం సింగరేణి ఉద్యోగాన్ని సైతం వదులుకున్నారు. 'న్యూస్ ఈజ్ పీపుల్...పీపుల్స్ ఆర్ మై లైఫ్' అనే సరికొత్త నినాదాన్ని ఎత్తుకున్న మునీర్... లేకపోవడం జర్నలిస్టు లోకానికి తీరని లోటని సల్మాన్ అన్నారు..కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.. వర్కింగ్ జర్నలిస్టుల తో పాటు తుడుం దెబ్బ, ఎమ్మార్పీఎస్, పి వై ఎల్, రంగాల నాయకులు కూడా పాల్గొని మునీర్ చిత్రపటానికి నివాళు లర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా నాయకులు శెట్టి పరశురాం, మహమ్మద్ అజ్మీర్, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, తులం దెబ్బ మండల అధ్యక్షులు పూణెం సందీప్ కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి మిడతపల్లి యాకయ్య, పి వై ఎల్ నాయకులు రాయుడు, ఐజేయు ముఖ్య సలహాదారుడు బొజ్జ సునీల్, మండల ప్రచార కార్యదర్శి రాకేష్ వర్మ, చాపల శ్రీనివాస్,నాంపల్లి రాజ్ కుమార్, ఈక నరేష్ , తాటి సుదర్శన్, దేవేందర్, వినయ్, దేసూ వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి



కాసిపేట మే 27 (వుదయం విలేకరి): కాసిపేట మండలంలోని కొండాపూర్ యాప వద్ద గత 16 నెలలుగా రోడ్డు గుంతలు ఏర్పడి రోడ్డు ప్రమాదాలకు గురవుతూ ప్రజలు ఇబ్బందులు పాలవుతున్న ఆర్ అండ్ బి అధికారులు స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ మండల కాంగ్రెస్ నాయకులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ప్రజా సమస్యలపై దృష్టి సారించాడం లేదని మండిపడుతూ మంగళవారం కొండాపూర్ యాప గుంతల రోడ్డు ప్రదేశంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ జడ్పిటిసి పల్లె చంద్రయ్య బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమణారెడ్డి స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు మండల ప్రజల రాకపోకలకు ప్రధాన రహదారి అయిన రోడ్డు పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలు జరుగుతున్న మండల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందికి గురవుతున్న మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక ఎమ్మెల్యే ఈ సమస్యపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై తీవ్రంగా మండిపడ్డారు వెంటనే స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి శాశ్వత పరిష్కారం చూపాలని పర్మినెంట్ రోడ్డు వెయ్యాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సమీప నివాసి మాట్లాడుతూ రోడ్డు అధ్వానంగా మారడం వల్ల దుమ్ము దూళితో ఇబ్బంది పడుతున్నామని అలాగే డ్రైనేజీ ప్రాబ్లం వల్ల ఇబ్బంది పడడం జరుగుతుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ఎమ్మెల్యే సమస్యను పరిష్కరిస్తామని 40 లక్షలు నిధులు కూడా మంజూరు అవ్వడం జరిగిందని తెలిపారని వర్క్ అప్పగిస్తే పనిచేయడానికి గుత్తి దారుడు కూడా రెడీగా ఉన్నారని కానీ స్థానిక నాయకులు కమిషన్ల కోసం ప్రజలు ఎంత ఇబ్బంది పడ్డ తమ కమిషన్ ముఖ్యమని పనులు జరగకుండా ఆపుతున్నారని ఇలా ఆపడం ఎంతవరకు కరెక్ట్ అని అన్నారు కమిషన్ల కోసం ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని హెచ్చరించారు నెల రోజులలోగా రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం గా పర్మినెంట్ రోడ్డు నిర్మించనీ ఎడల ఆర్ అండ్ బి అధికారుల కార్యాలయం ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడించడం జరుజరుగుతుందని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం జరుపుటకు గులాబీ దళం సిద్ధంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎంపీ డాక్టర్ కడియం కావ్య చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ.






ధర్మసాగర్ 2025 మంగళవారం 27(వుదయం ప్రతినిధి): హనుమకొండ జిల్లా, ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎంపీడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మసాగర్, వేలేరు, కాజీపేట మండలాలకు సంబందించిన 18 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 18లక్షల 2 వేల 88 రూపాయల విలువగల చెక్కులను మరియు ధర్మసాగర్, వేలేరు మండలాలకు సంబదించిన 32మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 12లక్షల 75వేల 500రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలోని ప్రజా పాలనలోనే నిరుపేద వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేసే సంక్షేమ పథకాలను ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా అర్హులైన పేదలకు అందిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాలలో పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు. మీ అందరి సహకారంతో రానున్న రోజులలో మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడివోలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజినెస్

## తగ్గిన బంగారం ధరలు..



పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా గత నెల లక్ష మార్కు దాటాయి.. ఆ తర్వాత కొంత మేర తగ్గుతూ వచ్చినప్పటికీ.. మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. మళ్లీ నాలుగైదు రోజుల్లోనే 98వేల మార్క్‌కు చేరుకున్నాయి.. పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి.. గతంలో ఎన్నడూ లేని విధంగా గత నెల లక్ష మార్కు దాటాయి.. ఆ తర్వాత కొంత మేర తగ్గుతూ వచ్చినప్పటికీ.. మళ్లీ పెరుగుతున్నాయి.. ఇటీవల 95వేల వరకు దిగొచ్చిన పసిడి ధరలు.. మళ్లీ నాలుగైదు రోజుల్లోనే 98వేల మార్క్‌కు చేరుకున్నాయి.. ఈ క్రమంలోనే.. తాజాగా బంగారం ధర స్వల్పంగా తగ్గగా.. వెండి ధర పెరిగింది.. మే 27 2025 మంగళవారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. 24 క్యారెట్ల బంగారం ధర 97,630 ఉండగా.. 22 క్యారెట్ల ధర 89,490 లుగా ఉంది.. పది గ్రాముల బంగారంపై రూ.10 మేర ధర పెరిగింది. వెండి కిలో ధర రూ.100 పెరిగి.. రూ.1,00,100 లుగా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.97,630గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.89,490లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర హైదరాబాద్‌లో రూ.1,11,100లుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,630గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ. 89,490లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,11,100 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.97,780గా ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.89,640లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,00,100లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.97,630, 22 క్యారెట్ల ధర రూ.89,490 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,00,100లుగా ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.97,630, 22 క్యారెట్ల ధర రూ.89,490 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,11,100లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.97,630, 22 క్యారెట్ల ధర రూ.89,490 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,00,100లుగా ఉంది.



## టైర్లపై ఉన్న అక్షరాల్లో ఇంత అర్థం ఉంటుందా?

ఇటీవల కాలంలో వాహనాలు వాడే వారి సంఖ్య బాగా పెరిగింది. ముఖ్యంగా తగ్గుతున్న ప్రజా రవాణా సౌకర్యాల నేపథ్యంలో ప్రతి ఇంటికి ఓ ద్విచక్ర వాహనం అనేది తప్పనిసరి అయ్యింది. ఈ నేపథ్యంలో వాహన వినియోగానికి అనుగుణంగా టైర్లను మార్చాల్సి వస్తుంది. అయితే మీరు టైరు కొనుగోలు చేసినప్పుడు ఎప్పుడైనా దానిపై ఉన్న కోడ్స్ చూశారా? వాహనం టైర్ మార్చేటప్పుడు దానిపై రాసిన ఆల్ఫాన్యూమరిక్ కోడ్‌ను మీరు ఎప్పుడైనా గమనించారా? కంపెనీలు టైర్లపై ఈ కోడ్‌ను ఎందుకు రాస్తాయి? దీని ద్వారా డ్రైవర్లకు ఏదైనా హెచ్చరిక ఉంటుందా? లేదా దీనికి వేరే అర్థం ఉందా? ఈ కోడ్స్ ద్వారా కంపెనీ పేరు, లోగో కాకుండా టైర్ గురించి కొన్ని ముఖ్యమైన సమాచారం తెలుసుకోవచ్చు. ఈ ఆల్ఫాన్యూమరిక్ కోడ్ ద్వారా టైర్ వెడల్పు, టైర్ నిర్మాణ రకం, బరువు, సామర్థ్యం మొదలైన వాటి గురించి తెలుసుకోవచ్చు. వాటిని ఎలా తెలుసుకోవాలో? ఓ సారి చూద్దాం. ఓ ప్రముఖ కంపెనీకు సంబంధించిన టైర్స్‌లో 195/65ఆర్15కు సంబంధించిన ఆల్ఫాన్యూమరిక్ కోడ్ ముద్రించి ఉంది. ఈ కోడ్‌లోని మొదటి మూడు అంకెలు టైర్ వెడల్పును సూచిస్తాయి. ఉదాహరణకు ఈ టైర్ వెడల్పు 195 మిల్లీమీటర్లు. ఎక్కువ ఇంజిన్ డిస్‌ప్లేస్‌మెంట్ ఉన్న కార్లు వెడల్పు టైర్లను ఉపయోగిస్తాయి. మెరుగైన రీతిలో శక్తిని బదిలీ చేయడానికి రోడ్డుపై మంచి పట్టు అవసరం. 3000 సీసీ లేదా అంతకంటే ఎక్కువ ఇంజిన్ ఉన్న వాహనాలకు సాధారణంగా వెడల్పు టైర్లు ఉంటాయి.

## యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డుదారులకు అలెర్ట్..

బ్యాంకింగ్ రంగంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా ఇటీవల కాలంలో క్రెడిట్ కార్డులను వాడే వారి సంఖ్య బాగా పెరిగింది. ముఖ్యంగా వివిధ బ్యాంకులు కస్టమర్లను ఆకట్టుకునేందుకు అనేక రివార్డులతో క్రెడిట్ కార్డులను జారీ చేస్తున్నాయి. ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు యాక్సిస్ బ్యాంకు వివిధ కార్డులను కస్టమర్లకు జారీ చేస్తుంది. అయితే ఈ కార్డులపై వచ్చే రివార్డుల నిబంధనలను ఇటీవల సవరించింది. ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన యాక్సిస్ బ్యాంక్ తన క్రెడిట్ కార్డుల ప్రయోజనాలు, నిబంధనలు,

షరతులకు సవరణలను ఇటీవల ప్రకటించింది. ఈ కొత్త నిబంధనలు జూన్ 20, 2025 నుంచి అక్టోబర్ 2025 మధ్య అమలులోకి వస్తాయి. ఈ మార్పులు క్రెడిట్ కార్డు




హోల్డర్లకు సానుకూల, ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. కొన్ని కార్డులు డౌన్‌గ్రేడ్‌లను ఎదుర్కొంటుండగా మరికొన్ని మెరుగైన ప్రయోజనాలను అందిస్తున్నాయి. ముఖ్యంగా అధికంగా వాడే మాగ్నస్ ఫర్ బర్గండి, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రసిద్ధ క్రెడిట్ కార్డులు గణనీయమైన డౌన్‌గ్రేడ్‌లను బ్యాంకు ప్రకటించింది. అయితే సెలెక్ట్, ప్రివిలేజ్ వంటి కార్డులు దాని కస్టమర్లకు మెరుగైన ప్రయోజనాలను అందిస్తున్నారు. జూన్ 20 నుంచి అమలులోకి వచ్చే విధంగా మాగ్నస్/మాగ్నస్ ఫర్ బర్గండి క్రెడిట్ కార్డ్ రివార్డులను అప్ డేట్ చేశారు. ఇకపై కార్డ్ హోల్డర్లు నెలకు రూ. 1.5 లక్షల వరకు ఖర్చు చేసే ప్రతి రూ. 200 కు 12 ఎడ్జ్ రివార్డు పాయింట్లను అందిస్తున్నారు. ఈ మొత్తాన్ని దాటి క్రెడిట్ పరిమితిని చేరుకునే వరకు రేటు రూ. 1.5 లక్షలతో కలిపి రూ. 200కు 35 పాయింట్లకు పెరుగుతుంది. ఆ తర్వాత అది రూ. 200 కు 12 పాయింట్లకు తిరిగి వస్తుంది. ఇకపై కస్టమర్‌లు ఇప్పుడు వారి వ్యక్తిగత క్రెడిట్ పరిమితి వరకు మాత్రమే వేగవంతమైన ప్రయోజనాలను పొందుతారు. ఈ పరిమితిని దాటి రివార్డులు బేస్ రేటు వరకు మాత్రమే వర్తిస్తాయి. వ్యక్తిగతం కాని లేదా వాణిజ్య ఉపయోగం కోసం నెలవారీ క్రెడిట్ పరిమితులను ముగించే కస్టమర్‌లు ఈ సదుపాయాలను దుర్వినియోగం చేయకుండా నిరోధించడం ఈ మార్పులు చేశామని యాక్సిస్ బ్యాంక్ ప్రకటించింది.

## మార్కెట్లకు తొలకరి పులకరింత



రుతుపవనాలు అంచనాల కన్నా ముందుగా ప్రవేశించిన ఉత్సాహంలో స్టాక్ మార్కెట్ సూచీలు వారం రోజుల గరిష్ఠ స్థాయికి దూసుకుపోయాయి. కేంద్రానికి ఆర్‌బీఐ రూ.2.69 లక్షల కోట్ల భారీ డివిడెండ్ పంచడం, భారత్ నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించనుందని నీతి ఆయోగ్ ప్రకటించడం, ఈయూపై 50 శాతం సుంకాల అమలును ట్రంప్ జూలై 9కి వాయిదా వేయడం ట్రేడింగ్ సెంటిమెంట్‌ను మెరుగుపరిచాయి. మదుపరులు ఆటో, ఐటీ షేర్లలో కొనుగోళ్లు పెంచడంతో సెన్సెక్స్ 455.37 పాయింట్ల లాభంతో 82,176.45 వద్ద ముగిసింది. ఒకదశలో సూచీ 771 పాయింట్లకు పైగా ఎగిసి 82,492 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని నమోదు చేసింది. నిఫ్టీ 148 పాయింట్లు పెరిగి 25,001.15 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మొత్తం మార్కెట్ క్యాపిటలైజేషన్ దాదాపు రూ.3 లక్షల కోట్లు పెరిగి రూ.444.79 లక్షల కోట్లకు చేరింది. డాలర్‌తో రూపాయి మారకం విలువ 35 పైసలు బలపడి రూ.85.10 వద్ద ముగిసింది. ఢిల్లీ మార్కెట్లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.550 పెరిగి రూ.99,300కు చేరగా.. కిలో వెండి రూ.1,170 పెరుగుదలతో రూ.1,00,370కి ఎగబాకింది. ఇంటర్నేషనల్ మార్కెట్లో ఔన్స్ (31.10 గ్రాములు) గోల్డ్ ఒకదశలో 25 డాలర్లు పెరిగి 3,332 డాలర్ల స్థాయిలో ట్రేడైంది. ఆన్‌లైన్ స్టాక్ బ్రోకింగ్ ప్లాట్‌ఫామ్ 'గ్రో' మాతృసంస్థ బిలియన్‌బ్రెయిన్స్ గ్యారేజ్ వెంచర్స్ తొలి పబ్లిక్ ఆఫరింగ్‌కు రాబోతోంది. ఇందుకు అనుమతి కోరుతూ సెబీకి ప్రాథమిక ముసాయిదా పత్రాలు(డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. ఐపీఓ ద్వారా కంపెనీ 70-100 కోట్ల డాలర్ల (రూ.5,950-8,500 కోట్లు) స్థాయిలో నిధులు సమీకరించే అవకాశం ఉందని ఇండస్ట్రీ వర్గాల సమాచారం.

## ఆ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు బంపర్ ఆఫర్.. ఏకంగా 40 శాతం జీతాల పెంపు?

భారతదేశంలో జనాభాకు అనుగుణంగా ఉద్యోగుల సంఖ్య కూడా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా వివిధ ప్రభుత్వ సంస్థల్లో పని చేసే వారు కూడా అధికంగా ఉంటారు. ఈ నేపథ్యంలో ఇంత మంది ఉద్యోగుల జీతాల పెంపు విషయలో కేంద్రం ఆచితూచి అడుగులు వేస్తూ ఉంటుంది. జీతాల పెంపును నిర్ణయించడానికి వేతన సంఘం వేస్తూ వారి సూచనలకు అనుగుణంగా జీతాలు పెంచుతూ ఉంటుంది. ఈ నేపథ్యంలో ఉద్యోగులు ఎనిమిదో వేతన సంఘ సిఫారసుల కోసం వేచి చూస్తున్నారు. ఆ సిఫారసుల మేరకు జీతాల పెంపు ఉంటుందని ఆశపడుతున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో పాటు రిటైర్ అయిన ఉద్యోగులు వారి జీతాలు, పెన్షన్లు భత్యాలను సవరించడానికి జనవరి 2024లో అధికారికంగా ప్రకటించిన 8వ వేతన సంఘం త్వరలో ఏర్పాటు చేస్తారు. భావిస్తున్నారు. వేతన కమిషన్లు దాదాపు ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జీతాలను సవరించాయి. ఆరో వేతన కమిషన్ (2006), ఏడో వేతన కమిషన్ (2016) మూల వేతనంతో భత్యాలలో గణనీయమైన పెరుగుదలను తీసుకువచ్చాయి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కనీస ప్రాథమిక జీతం ఆరో సీపీసీ కింద రూ. 2,750 నుంచి 7,000కి, ఏడో సీపీసీ కింద రూ. 7,000 నుంచి రూ. 18,000కి




పెంచారు. ఈ నేపథ్యంలో వారు ఎనిమిదో వేతన సంఘం ద్వారా వారి జీతం ఎంత పెరుగుతుంది? అనే లెక్కలు వేసుకుంటున్నారు.

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త వేతన సంఘం అమలు చేసినప్పుడు సవరించిన మూల వేతనాన్ని లెక్కించడానికి ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్‌ను ఉపయోగిస్తారు. ఇది పాత వేతనం నుంచి కొత్త వేతన వ్యవస్థకు మారే సమయంలో ఏకరీతి జీతాల పెంపును నిర్ధారిస్తుంది. కొత్త బేసిక్ పే = పాత బేసిక్ పే ఐ ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్. ఏడో వేతన సంఘం ప్రకారం ఫిట్‌మెంట్ ఫ్యాక్టర్ 2.57గా నిర్ణయించారు.

ఉదాహరణకు ఆరో సీపీసీ ప్రకారం ఒక ఉద్యోగి మూల వేతనం రూ. 10,000 అయితే వారి సవరించిన వేతనం రూ. 10,000 ఐ 2.57 అంటే రూ. 25,700కు చేరింది. అనేక నివేదికల ప్రకారం ఎనిమిదో వేతన సంఘంలో ఫిట్‌మెంట్ కారకం 1.96 కావచ్చని అంచాన వేస్తున్నారు. 2016లో ప్రవేశపెట్టిన ఏడో వేతన సంఘం పాత గ్రేడ్-పే వ్యవస్థను పే మ్యాట్రిక్స్ అనే కొత్త నిర్మాణంతో భర్తీ చేసింది. ఈ వ్యవస్థ లెవెల్-1 నుంచి లెవెల్- 8 వరకు ఉద్యోగ స్థానాల ఆధారంగా జీతాలను వర్గీకరిస్తుంది.

## రూ.16 వేల కోట్ల రికవరీ లక్ష్యం

**పిఎన్‌బి ఎండి అశోక్ చంద్ర వెల్లడి**

ప్రభుత్వ రంగంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) రుణ రికవరీలపై కీలక దృష్టి సారించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.16,000 కోట్ల అప్పులను రికవరీ చేయడం ద్వారా మొండి బాకీలను 1 శాతం దిగువకు చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పీఎన్‌బీ ఎండి, సీఈఓ అశోక్ చంద్ర వెల్లడించారు. గడిచిన 2024-25 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికంలో రూ.4,733 కోట్ల రికవరీ చేసినట్టు తెలిపారు. మున్ముందు కూడా గరిష్టంగా రికవరీలను పెంచడంతో పాటు తాజా మొండి బాకీలపై దృష్టి సారించనున్నామన్నారు. 2024-25లో మొత్తంగా రూ.14,000 కోట్ల మొండి అప్పులను రికవరీ చేయగలిగామన్నారు. ఈ ఏడాది రూ.16,000 కోట్లు లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతీ త్రైమాసికంలోనూ సగటున రూ.1500-1,700 కోట్ల మొండి బాకీలు చోటు చేసుకోవచ్చని అంచనా వేశామన్నారు. ముఖ్యంగా టెక్నికల్‌గా రద్దు చేయబడిన మొండి బాకీల వసూళ్ల రికవరీపై కసరత్తు జరుగుతుందన్నారు.

## సిమెంట్ రంగంలో మరిన్ని కొనుగోళ్లు

దేశీయ సిమెంట్ పరిశ్రమలో కన్సాలిడేషన్ కొనసాగుతుందని మూడీస్ రేటింగ్స్ ఒక నివేదికలో తెలిపింది. చిన్న కంపెనీలే ఇందుకు లక్ష్యమవుతాయని పేర్కొంది. గత ఐదేళ్లలో టాప్-10 కంపెనీలు రూ.89,000 కోట్ల పెట్టుబడితో 14 కోట్ల టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం ఉన్న ప్రాంతీయ చిన్న కంపెనీలను కొనుగోలు చేసిన విషయాన్ని గుర్తు చేసింది. మార్కెట్‌పై పట్టు బిగించేందుకు అల్ట్రాటెక్, అంబుజా సిమెంట్ వంటి పెద్ద కంపెనీలు ఇక ముందు కూడా తక్కువ ఉత్పత్తి సామర్థ్య వినియోగం, అరకొర లాభాలతో పని



చేసే చిన్న చిన్న కంపెనీల కొనుగోళ్లు కొనసాగిస్తాయని మూడీస్ రేటింగ్స్ అంచనా. ఒక్క దక్షిణ భారతంలోనే ఇలాంటి చిన్న కంపెనీలు 70 వరకు ఉన్న విషయాన్ని గుర్తు చేసింది. పెరుగుతున్న గృహ నిర్మాణం, ప్రభుత్వ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో 2030 వరకు దేశంలో సిమెంట్ గిరాకీ ఏటా ఆరు నుంచి ఏడు శాతం వరకు పెరుగుతుందని అంచనా వేసింది. డిమాండ్‌ను తట్టుకునేందుకు కంపెనీలు వచ్చే ఐదేళ్లలో తమ ఉత్పత్తి సామర్థ్యాన్ని మరో 30 శాతం (20 కోట్ల టన్నులు) పెంచాల్సి ఉంటుందని మూడీస్ స్పష్టం చేసింది. ఇందులో 17 కోట్ల టన్నుల ఉత్పత్తి సామర్థ్యం 2028 మార్చి నాటికి అందుబాటులోకి రానుంది. 2030 నాటికి ఏర్పడే 20 కోట్ల అదనపు ఉత్పత్తి సామర్థ్యంలో 30 శాతం (ఆరు కోట్ల టన్నులు) అల్ట్రాటెక్, అంబుజా సిమెంట్ కంపెనీల ద్వారానే అందుబాటులోకి రానుంది. మరో 25 శా తం ఉత్పత్తి శ్రీ సిమెంట్, దాల్మియా భారత్ కంపెనీల ద్వారా అందుబాటులోకి వస్తుందని అంచనా.

# జాతీయం – అంతర్జాతీయం



## ప్రధానిగా మోడీ ఏ11ఏళ్లు


న్యూఢిల్లీ: ప్రదాని నరేంద్ర వెూడీ అధికారంలోకి వచ్చి సోమవారం (11మే 26)తో 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. ఈ 11 ఏండ్లు దేశ ప్రగతి పథంలో మైలురాళ్లు అని , ఆయన ఇన్నేళ్ల పాలనలో విరామం తెలియక చేపట్టిన పలు కార్యక్రమాలు , క్షేత్రస్థాయి చర్యలు జాతి ఆత్మస్థయిర్యాన్ని పెంపొందింపచేశాయని బిజెపి తరఫున అధికారిక ప్రకటన వెలువరించారు. సరిగ్గా ఇదే రోజున 2014లో మోడీ దేశ ప్రధానిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత రెండు విజయాలను ఆయన ఆధ్వర్యంలో బిజెపి మిత్రపక్షాలతో కలిసి సాధించింది.

ఘనమైన పనులు, మహత్తర సంవిధానాలు, వ్యూహాత్మక చర్యలు ఈ త్రిస్థాయి విజయం మోడీని త్రివిక్రముడిని చేశాయని బిజెపి వర్గాలు స్పందించాయి. గత ఏడాది జూన్ 9న ఆయన మూడోసారి పిఎంగా ప్రజల ముందుకు వచ్చారు. వరుసగా మూడు విజయాలు సాధించడం వెనుక మోడీ విశేష కృషి , ప్రజల సేవలో ఆయన ముందుకు వెళ్లడం ఇందుకు తగ్గట్లుగానే జనం ఆదరించారని బిజెపి జాతీయ అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర సామాజిక మాధ్యమంలో స్పందించారు. దేశ ప్రజల కోసం పనిచేస్తే ప్రజల కోసం ఫలితం ఆశిస్తే , దీనికి అనుగుణంగానే ప్రజా ప్రతిస్పందన కూడా ఉంటుందని స్పష్టం అయిందని తెలిపారు. ఈ నేపథ్యంలో సాధించిన విజయాలకు, తీసుకున్న తీసుకుంటున్న చొరవకు ప్రధాని మోడీకి హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు అని తెలిపారు. ప్రధానిగా మోడీ నేటికి 11 సంవత్సరాల పాలన ముగించుకున్నారనేది పార్టీకి గర్వకారణం అని పాత్ర పేర్కొన్నారు. కేంద్ర మంత్రి జువల్ ఓరావ్ఁ ఎక్స్ సావూజిక మాధ్యమంలో స్పందిస్తూ నరేంద్ర మోడీజి సారధ్యంలో దేశ అత్యంత పరివర్తిత భారత్ దశకు చేరిందని తెలిపారు. మే 26న ప్రధాని మోడీ ప్రధాని కావడం దేశాన్ని మలుపు తిప్పిన రోజు అని కేంద్ర మంత్రి కొనియాడారు.

## హక్కుల కోసం సంఘటితంగా పోరాటాలు

దేశవ్యాప్తంగా విద్యా సంస్థల్లో మతం ప్రాతిపదికన విద్యార్థులను చీలుస్తున్నారని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్ఎఫ్ఐ) ప్రధాన కార్యదర్శి మయూఖ్ బిశ్వాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ అండమాన్ నికొబార్ దీవుల రాష్ట్ర సదస్సు ఆదివారం ఇక్కడి షాహీద్ భవన్‌లో జరిగింది. సదస్సును ప్రారంభిస్తూ మయూఖ్ ప్రసంగించారు. అండమాన్, నికొబార్ దీవుల్లోని కాలేజీలు ఇప్పటివరకు పుదుచ్చేరి యూనివర్శిటీకి అనుబంధంగా వున్నాయని, ఇప్పుడు దాన్ని రద్దు చేసి కొత్తగా ఏర్పాటు చేసిన డీమ్డ్ యూనివర్సిటీకి అఫిలియేట్ చేశారని విమర్శించారు. అండమాన్ దీవుల్లోని విద్యార్థులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, వాటి పరిష్కారానికై, విద్యార్థుల చట్టబద్ధమైన హక్కుల కోసం ఆందోళనలు, పోరాటాలు నిర్వహించాలని పిలుపిచ్చారు. ఇందుకోసం విద్యార్థులందరినీ సంఘటితం చేయాల్సిందిగా అండమాన్, నికొబార్ దీవుల ఎస్ఎఫ్ఐ కమిటీని బిశ్వాస్ కోరారు. అందరికీ విద్య, అందరికీ ఉపాధి అన్నది ఎస్ఎఫ్ఐ నినాదమంటూ సంస్థ లక్ష్యాలు, ఉద్దేశాలను వివరించారు. రాష్ట్ర నిర్వాహక కమిటీ కన్వీనర్ అబ్దుల్ వారిష్ ప్రసంగిస్తూ దీవుల్లోని విద్యార్థుల డిమాండ్లను వివరించారు.

రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఒక శక్తిగా అవతరిస్తుందని అన్నారు. జెఎన్ఆర్ఎం పూర్వ విద్యార్థుల సమాఖ్య చైర్మన్ డి.అయ్యప్పన్, దీవుల డీవైఎఫ్ఐ కార్యదర్శి డిజోలు కూడా సదస్సులో విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. దీవుల్లోని వివిధ విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో సదస్సుకు హాజరయ్యారు. విద్యార్థులకు సంబంధించిన పలు అంశాలపై సదస్సు అనేక తీర్మానాలను ఆమోదించింది.



## వెనిజులాలో మదురో 82శాతం ఓట్లతో ఘన విజయం

వెనిజులా ఎన్నికల్లో అధ్యక్షుడు నికొలస్ మదురో నేతృత్వంలోని యునైటెడ్ సోషలిస్టు పార్టీ ఆఫ్ వెనిజులా (పీఎస్‌యూవీ) ఘనవిజయం సాధించింది. నేషనల్ ఎలక్టోరల్ కౌన్సిల్ (సీఎన్ఈ) సోమవారం ప్రాథమిక ఫలితాలను విడుదల చేయగా.. పాలక పీఎస్‌యూవీ, దాని మిత్రపక్షాలు 82.68శాతం ఓట్లను గెలుచుకున్నాయి. ఈ ఫలితాలతో అటార్నీ జనరల్ కార్యాలయంతో సహా దేశంలోని కీలకమైన అధికార స్థానాలపై నియంత్రణ పాలక పార్టీకే కొనసాగనుంది. 24 రాష్ట్ర గవర్నర్ల స్థానాలకుగానూ 23 స్థానాలను ప్రభుత్వమే గెలుచుకుంది. ఇది ప్రతిపక్షానికి తీవ్రమైన ఎదురు దెబ్బే. మొత్తంగా 2.1కోట్ల మంది ఓటర్లకు గానూ ఆదివారం జరిగిన పార్లమెంట్, ప్రాంతీయ ఎన్నికల్లో 42శాతం మంది ఓటర్లు (89లక్షలు) పాల్గొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిపక్షం బహిష్కరించింది. గతంలో నాలుగు రాష్ట్రాలపై ప్రతిపక్షాలకు పట్టు ఉండేది. గతేడాది జులైలో జరిగిన అధ్యక్ష ఎన్నికలపై నిరసన వ్యక్తం చేస్తూ ఎన్నికలను బహిష్కరించాలని ప్రధాన ప్రతిపక్ష నేతలు ఓటర్లను కోరారు. ప్రతిపక్ష నేత మరియా కొరినా మచడొ ఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత ఎక్స్‌లో పోస్టు పెడుతూ దేశంలోని కొన్ని ప్రాంతాల్లో దాదాపు 85శాతం మంది ఓటర్లు ఎన్నికలను బహిష్కరించారని ఆరోపించారు. ప్రతిపక్షాల బహిష్కరణను మదురో తోసిపుచ్చారు. ఎన్నికల బరి నుంచి ప్రత్యర్థి వైదొలగినపుడు తాము ముందుకు చొచ్చుకుపోతామని వ్యాఖ్యానించారు. ఆదివారం నాటి పోలింగ్‌లో ఉద్రిక్తతలు సృష్టించేందుకు చేసిన ప్రయత్నాలను పోలీసులు అడ్డుకున్నారు. 70మందికి పైగా ఆందోళనకారులను అరెస్టు చేశారు. ఓటింగ్‌ను అడ్డుకోవడానికి ఉగ్రవాద నెట్‌వర్క్‌తో విధ్వంసం సృష్టించడానికి ప్రతిపక్ష సభ్యుడు జువాన్ పాబ్లో గుయానిపా ప్రయత్నించడంతో అదుపులోకి తీసుకున్నారు. విదేశాలతో కలిసి వెనిజులాలో కుట్రలు పన్నేందుకు ప్రతిపక్షం ప్రయత్నిస్తోందంటూ ప్రభుత్వం హెచ్చరిస్తూనే వస్తోంది. డజన్ల సంఖ్యలో కిరాయి మూకలు కొలంబియా నుంచి దేశంలోకి ప్రవేశించాయనీ, పొరుగుదేశంతో బిజీగా వుండే సరిహద్దును మూసివేయడానికి ప్రయత్నించాయని ప్రభుత్వం విమర్శించింది.

## కేరళ తీరంలో భారీ సరుకు నౌక మునక

కేరళ తీరానికి భారీ స్థాయి పరిణామంలో చమురు తెట్టు ముప్పు తలెత్తింది. లైబేరియా రవాణా నౌక ఎంఎస్ఇ ఎల్సా 3 కేరళ తీరపు దక్షిణ ప్రాంతంలోని కొల్లాంకు సమీపంలో సముద్రంలో మునిగింది. ఈ భారీ స్థాయి రవాణా నౌక అత్యంత ప్రమాదకర, సముద్ర జలచరాల ప్రాణాంతకమైన పదార్థాలు ఉన్నాయి. మొత్తం 13 కంటైనర్లలో 12 వరకూ విష ప్రమాదకర కాల్షియం కార్బైడ్ రసాయనాలు ఉన్నాయని వెల్లడైంది. సముద్ర పర్యావరణానికి ఇక్కడ విస్తరించుకునే చమురు తెట్టు పొరలు నష్టం కల్గిస్తాయని ఆందోళన చెందుతున్నారు. ట్యాంకులో వందలాది టన్నుల ఇంధనం కూడా ఉందని కోస్ట్ గార్డు తెలిపారు. ఈ భారీ నౌక క్రమేపీ సముద్రంలోకి కూరుకుపోతూ ఉండటాన్ని గుర్తించిన తీర ప్రాంత రక్షక



దళాలు సకాలంలో రంగంలోకి దిగాయి. దీనితో నౌక సిబ్బంది ప్రాణాపాయం నుంచి గట్టెక్కింది. నౌక అదుపు తప్పడంతో కంటైనర్లు సముద్రంలోకి ఒరిగిపొయ్యాయి. నౌక ఎందుకు మునిగిపోయిందని వెంటనే తెలియలేదు. ఈ ప్రాంతంలో కాలుష్య విస్తరణ నివారణకు వెంటనే భారతీయ నౌకదళం, తీర ప్రాంత రక్షక దళం వెంటనే రంగంలోకి దిగింది. ముందుగా ఈ ప్రాంతంలోకి కాలుష్య నివారణ యంత్రాలతో కూడిన సాక్షం నౌకను ప్రవేశపెట్టారు. ఎప్పటికప్పుడు ఈ ప్రాంతంలో చమురు తెట్టెలు విస్తరించకుండా చేసేందుకు అవసరం అయిన చర్యల గురించి సిబ్బంది కార్యక్షేత్రంలోకి దిగింది. ఆదివారం రాత్రి పొద్దుపోయిన తరువాత నౌక మునిగిన ఘటన జరిగింది. సోమవారం కొల్లాం తీరంలో నౌకా దళం పెద్ద ఎత్తున జాగ్రత్తలకు దిగింది కొన్ని కంటైనర్లు తీర ప్రాంతం వైపు విషపూరిత చమురుతో కొట్టుకుంటూ రావడంతో స్థానికులు జాగ్రత్తగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. నౌక సిబ్బందిలో రష్యా, ఉక్రెయిన్ జార్జియాకు చెందిన వారు ఉన్నారని వెల్లడైంది.

## గాజాపై ఇజ్రాయిల్ దాడులు

పాలస్తీనీయులపై ఇజ్రాయిల్ పాశవిక దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ సైన్యం చేసిన దాడుల్లో 52 మంది మరణించారు. వీరిలో 36 మంది పునరావాస శిబిరంలో తలదాచుకుంటున్న వారే. నిద్రలో ఉండగానే వీరంతా ఇజ్రాయిల్ దాడుల్లో కన్నుమూశారు. గాజా నగరంలో దరాజ్‌లోని పాఠశాలపై జరిగిన దాడిలో వదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారని అధికారులు తెలిపారు.



ఈ ఏడాది మార్చి నుంచి ఇజ్రాయిల్ తన దాడులను మరింత ఉధృతం చేసిన సంగతి తెలిసిందే. అలాగే దాదాపు 3 మూడు నెలలుగా గాజాలోకి ఆహారం, మందులు, ఇంధనం.. వంటి అనేక ఇతర వస్తువులు ప్రవేశించకుండా అడ్డుకున్న ఇజ్రాయిల్ ఇటీవలే వాటి రవాణాకు అనుమతించింది. అంతర్జాతీయ సంస్థలు, సహాయ బృందాలు గాజాలో కరువు గురించి హెచ్చరించడంతో ఇజ్రాయిల్ తప్పనిసరిగా ఈ నిర్ణయం తీసుకుంది. అయితే గాజాలోకి వస్తున్న ఈ సహాయం ఇక్కడి అవసరాలకు సరిపోదని సంస్థలు చెబుతున్నాయి. కాగా, గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకుని, ఇక్కడ ఉన్న 2 మిలియన్లకు పైగా ప్రజల్ని బలవంతంగా వలస వెళ్లేవిధంగా చేసే ఉద్దేశంతోనే ఇజ్రాయిల్ దాడులను కొనసాగిస్తుంది. ఇప్పటికే గాజాలోని అనేక ప్రాంతాలను ఇజ్రాయిల్ నాశనం చేసింది. దాదాపు 90 శాతం ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇజ్రాయిల్ దాడుల్లో ఇప్పటి వరకూ 54వేల మంది పాలస్తీనీయులు మరణించారు.

## సుప్రీంలో మహిళలకు దక్కని సముచిత ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో మహిళల ప్రాతినిధ్యం చాలా స్వల్పంగా ఉంటోంది. ఇప్పటి వరకూ అత్యున్నత న్యాయస్థానంలో పనిచేసిన న్యాయమూర్తుల్లో కేవలం నాలుగు శాతం మంది మాత్రమే మహిళలు ఉండడం విచారకరం. పురుష న్యాయమూర్తులతో పోలిస్తే వారి పదవీ కాలం కూడా తక్కువే. ఈ నెల 24న జస్టిస్ అభరు ఎస్.ఓకా పదవీ విరమణ చేయడంతో ప్రస్తుతం సుప్రీంకోర్టు న్యాయమూర్తుల సంఖ్య 31కి తగ్గిపోయింది. సుప్రీంకోర్టుకు 34 మంది న్యాయమూర్తులను ప్రభుత్వం మంజూరు చేయగా ప్రస్తుతం మూడు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం ఫుల్ బెంచ్‌లో ఇద్దరు మహిళా న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. వీరిలో బేలా ఎం.త్రివేది ఈ ఏడాది జూన్ 9న పదవీ విరమణ చేస్తారు. వేసవి సెలవల నేపథ్యంలో ఈ నెల 16వ తేదీన ఆమె చివరిసారిగా బాధ్యతలు నిర్వర్తించారు. దీంతో జస్టిస్ బీవీ నాగరత్న మాత్రమే ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉన్న ఏకైక మహిళా న్యాయమూర్తి. అయితే సుప్రీంకోర్టులో ఎప్పుడూ నలుగురికి మించి మహిళా న్యాయమూర్తులు విధుల్లో లేరు. వాస్తవానికి 2011 సెప్టెంబర్ 13న ఒకే సమయంలో ఒకరి కంటే ఎక్కువ మంది మహిళా న్యాయమూర్తులు పనిచేశారు. అప్పుడు జస్టిస్ రంజనా పి.దేశారుని పదోన్నతిపై సుప్రీంకోర్టుకు పంపగా అప్పటికే జస్టిస్ జ్ఞాన్ సుధా మిశ్రా అక్కడ పనిచేస్తున్నారు.

2014 ఏప్రిల్ 27 వరకూ వీరు పదవిలో కొనసాగారు. ఆ రోజు జస్టిస్ జ్ఞాన్ సుధా మిశ్రా పదవీ విరమణ చేశారు. 2018 ఆగస్ట్ 7వ తేదీన సుప్రీంకోర్టులో తొలిసారిగా ముగ్గురు మహిళా న్యాయమూర్తులు విధులు నిర్వర్తించారు. వారు సుమారు రెండు సంవత్సరాల పాటు బాధ్యతలు నిర్వర్తించారు. 2020 జూలై 19న జస్టిస్ బానుమతి పదవీ విరమణ చేయడంతో తిరిగి ఇద్దరు మహిళా న్యాయమూర్తులు మాత్రమే మిగిలారు. సుప్రీంకోర్టులో 2011 సెప్టెంబర్ 13 నుండి 2014 ఏప్రిల్ 27 వరకూ ఇద్దరు, 2018 ఆగస్ట్ 7 నుండి 2020 జూలై 19 వరకూ ముగ్గురు, 2021 ఆగస్ట్ 31 నుండి 2022 సెప్టెంబర్ 23 వరకూ నలుగురు మహిళా న్యాయమూర్తులు పనిచేశారు.




## గాజాపై దురాగతాలను ఖండించిన మలేషియా విదేశాంగ మంత్రి

గాజాపై దురాగతాలను మలేషియా విదేశాంగ మంత్రి మొహమ్మద్ హసన్ ఆదివారం ఖండించారు. అవి పాలస్తీనా ప్రజల దుస్థితి పట్ల ఉదాసీనత, ద్వంద్వ ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. ఈ చర్యలు అంతర్జాతీయ చట్టం పవిత్రత క్షీణించడం యొక్క ప్రత్యక్ష ఫలితమని అన్నారు. సోమవారం కౌలాలంపూర్‌లో జరగనున్న ప్రాంతీయ ఏసియన్ శిఖరాగ్ర సదస్సుకి ముందు ఆయన మాట్లాడారు. యుద్ధంతో దెబ్బతిన్న గాజాలో ఈ నెలలో ఇజ్రాయిల్ తన ప్రచారాన్ని ముమ్మరం చేసిన తరుణంలో ఆయన వ్యాఖ్యలు వచ్చాయి. పాలస్తీనా ప్రజలపై జరిగిన దారుణాలు ఉదాసీనత, ద్వంద్వ ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. ఈ దురాగతాలపై ఆసియన్ దేశాలు మౌనంగా ఉండకూడదని స్పష్టం చేశారు.

ఫిబ్రవరిలో 10మంది సభ్యుల సంఘంలోని విదేశాంగ మంత్రులు పాలస్తీనా ప్రజల హక్కులకు తమ దీర్ఘకాలిక మద్దతును ప్రకటించిన సంగతి తెలిసిందే. 2023 అక్టోబర్‌లో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి కౌలాలంపూర్ గాజాలోని పాలస్తీనియన్లకు 10 మిలియన్ డాలర్లకు పైగా విరాళాలు మరియు మానవతా సాయాన్ని అందించింది.

## క్రికెటర్ సౌరవ్ గంగూలీ అన్న వదినకు తృటిలో తప్పిన ప్రమాదం

క్రికెటర్ సౌరభ్ గంగూలీ అన్న స్నేహాశీష్ గంగూలీ, ఆయన భార్య అర్పిత ఒడిశాలోని పూరీ తీరం సముద్రంలో స్పీడ్‌బోట్‌లో వాటర్ స్పోర్ట్ ఆనందిస్తుండగా ఓ పెద్ద సముద్రపు అల వారి బోట్‌ను తలక్రిందులు చేసింది. అయితే తృటిలో వారికి ప్రమాదం తప్పిందని పోలీసులు సోమవారం తెలిపారు. లైట్‌హౌస్ వద్ద శనివారం సాయంత్రం వారు స్పీడ్‌బోట్ రైడ్‌ను ఆస్వాదిస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. 'దేవుని దయవల్ల మేము బతికిబయటపడ్డాము. పెద్ద ఎత్తుతో అల రావడంతో మా పడవ తిరగబడింది. సముద్రంలో వాటర్‌స్పోర్ట్‌ను నిర్వాహకులు సరిగా రెగ్యులేట్ చేయడం లేదు. పది మంది ఎక్కాల్సిన స్పీడ్‌బోట్‌లో డబ్బుకు ఆశపడి ముగ్గురు, నలుగురినే ఎక్కించుకుంటున్నారు. బోటు తేలికగా ఉండటంతో భారీ అలకు తట్టుకోలేక తిరగబడింది. ఈ విషయంపై నేను కోల్‌కతా చేరకున్నాక పూరీ ఎస్పీకి, ఒడిశా ముఖ్యమంత్రికి రాస్తాను' అని అర్పిత పిటిఐ వీడియోలో తెలిపింది. 'మమ్మల్ని సకాలంలో కాపాడిన లైఫ్ గార్డ్‌కు కృతజ్ఞతలు' అని కూడా అన్నది. 'సముద్రం అల్లకల్లోలంగా ఉండడంతో మేము సముద్రంలో వాటర్ స్పోర్ట్‌కు సందేహించాము.



అయితే ఆపరేటర్లు ఏమి కాదు అంటూ భరోసా ఇవ్వడంతో సముద్రంలోకి వెళ్లాము. కానీ మేమ సముద్రంలోకి వెళ్లిన కొద్దిసేపటికే పెద్ద అల పడవను తలకిందులు చేసింది' అర్పిత వివరించారు. కాగా ఓ ప్రయివేట్ కంపెనీ ఆధ్వర్యంలో శిక్షణ లేని సిబ్బంది స్పీడ్‌బోట్లను ఆపరేట్ చేస్తున్నారని, పెద్ద అల వచ్చినప్పుడు ఏమి చేయాలన్న నైపుణ్యం స్పీడ్‌బోట్ నడిపేవారికి(క్ర్యూ) లేదని, పూరీ జిల్లా పాలకుల నుంచి తగిన అనుమతి లేకుండానే కంపెనీ వాటర్ స్పోర్ట్ నిర్వహిస్తుందని స్థానికులు తెలిపారు.

## కరోనా.. విజృంభణ వెయ్యి దాటిన కేసులు

దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కరోనా కొత్త కేసులు నమోదవుతుండడం కలవరం కలిగిస్తోంది. క్రియాశీల కేసుల సంఖ్య 1009 వరకు ఉండగా, వారం వ్యవధి లోనే 752 మందికి కొత్తగా కరోనా సోకిందని సోమవారం ఆరోగ్య మంత్రిత్వశాఖ వెల్లడించింది. ఢిల్లీలో ప్రస్తుతం 104 మంది వైరస్‌తో బాధపడుతున్నారు.

ఒక వారం లోనే 99 మంది దీని బారిన పడడం ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం రాష్ట్రాల వారీగా కొవిడ్ కేసులు ఇలా ఉన్నాయి. కేరళలో అత్యధికంగా 430 క్రియాశీల కేసులు ఉండగా, మహారాష్ట్రలో 209,ఢిల్లీలో 104,గుజరాత్‌లో 83, తమిళనాడులో 69, కర్ణాటకలో 47, ఉత్తరప్రదేశ్‌లో 15, రాజస్థాన్‌లో 13, పశ్చిమబెంగాల్‌లో 12. పుదుచ్చేరిలో 9, హర్యానాలో 9,ఆంధ్రప్రదేశ్‌లో 4, మధ్యప్రదేశ్‌లో 2, తెలంగాణ, గోవా, ఛత్తీస్‌గఢ్‌ల్లో ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. తాజాగా బీహార్‌లో ఒక కేసు నమోదైనట్టు సమాచారం. అయితే కేసులు నమోదవుతున్నప్పటికీ, తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపిన సంగతి తెలిసిందే.

# చక్కని ఆరోగ్యం



## గుప్పెడు పల్లీలు తింటే చాలు.. లెక్కకు మించి లాభాలు..!

పల్లీలు.. దాదాపు అందరికీ ఇష్టమైన స్నాక్ ఐటమ్. ఎక్కువగా ప్రయాణ సమయాల్లో చాలా మంది వీటిని ఇష్టంగా తింటూ ఉంటారు.. ప్రశాంతమైన సాయంత్రం వేళల్లో కూడా కొందరు పల్లీలను వేయించుకుని, ఉడికించుకుని తింటూ ఉంటారు. పల్లీలతో కూడా వెరైటీ వంటకాలు చాలానే తయారు చేస్తుంటారు. అయితే, పల్లీలు కేవలం టైమ్‌పాస్ స్నాక్ ఐటమ్‌గానే చూసే వాళ్లకు ఇదో షాకింగ్ న్యూస్..! ఎందుకంటే.. పల్లీలు కేవలం రుచికరమైనవి మాత్రమే కాదు.. ఎంతో ఆరోగ్యకరమైనవి అంటున్నారు పోషకాహార నిపుణులు. నిజం చెప్పాలంటే..ఖరీదైన కాజు, బాదం, పిస్తాల్లో ఉండే పోషకాలు పల్లీల్లో కూడా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. రోజూ గుప్పెడు పల్లీలు తినటం వల్ల మీరు ఊహించని లాభాలు ఉన్నాయని చెబుతున్నారు. కరోనా అనంతరం ప్రజల్లో ఆహారం, ఆరోగ్యం పట్ల అవగాహన పెరిగింది. దీంతో చాలా మంది ఆరోగ్యానికి అవసరమైన ఆహారాలపై ఎక్కువగా దృష్టిపెడుతున్నారు. ఇందులో భాగంగా పండ్లు, కూరగాయలతో పాటు నట్స్, సీడ్స్, డ్రైఫ్రూట్స్‌ని కూడా ఎక్కువగా తీసుకుంటున్నారు. బాదం, పిస్తా వంటి ఖరీదైన డ్రై ఫ్రూట్స్‌కి బదులుగా తక్కువ ధరకు లభించే పల్లీలు తింటే అంతే ప్రయోజనం అంటున్నారు నిపుణులు. సరైన మోతాదులో ప్రతినిత్యం పల్లీలు తినటం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయని చెబుతున్నారు. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ ని కరిగించడంలో పల్లీలు అద్భుతంగా సహాయపడతాయి. గుండె ఆరోగ్యంగా పని చేయడానికి, ముఖ్యంగా గుండె ధమనుల్లో కొవ్వు పేరుకుపోకుండా నిరోధించడంలో పల్లీలు సహాయం చేస్తాయి. ఫలితంగా గుండె పోటు ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పల్లీలు తినటం వల్ల ట్రిప్టోఫాన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తుంది. ఇది తరచుగా హ్యాపీ హార్మోన్ అని పిలువబడే సెరోటోనిన్ స్థాయిలను పెంచుతుంది. ఇది మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. నిరాశను తగ్గిస్తుంది. జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. జింక్ పుష్కలంగా ఉండే వేరుశెనగలు తినటం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. అల్జీమర్స్ వ్యాధిని నివారిస్తుంది. పల్లీలల్లో విటమిన్ ఈ పుష్కలంగా లభిస్తుంది. దీన్ని వల్ల మెదడు చురుగ్గా ఆరోగ్యంగా ఉంటుంది. కాబట్టి చిన్నపిల్లలు, పెద్దలు పల్లీలను తినడం వల్ల మెదడును చురుగ్గా ఉంటుంది. గర్భిణులు నిత్యం పల్లీలు తీసుకుంటే అవసరమైన పోషకాలు అందుతాయని వైద్యులు చెబుతున్నారు. కాబట్టి పల్లీలను ఆహారంలో భాగం చేసుకోండి. కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, మెడ నొప్పి వంటి సమస్యలతో బాధపడే వారు పల్లీలు తినడం వల్ల ఉపశమనం లభిస్తుంది.

## ఈ జ్యూస్ తాగితే బోలెడన్నీ బెనిఫిట్స్



బీట్‌రూట్ జ్యూస్.. ఇది ఒక అద్భుతమైన ఆరోగ్య నిధి. బీట్‌రూట్‌లో ఉండే పోషకాలు శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. బీట్‌రూట్‌లో విటమిన్ సి, ఇతర యాంటీఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడతాయి. అంతే కాదు.. బీట్‌రూట్‌లోని యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షించి.. ఆరోగ్యంగా, మెరిసే అందంతో కనిపించేలా చేయడానికి సహాయపడతాయి. బీట్‌రూట్‌లో నైట్రేట్లు అధికంగా ఉంటాయి. ఇవి రక్తనాళాలను విశాలం చేసి, రక్తపోటును తగ్గించడానికి సహాయపడతాయి. ఇది గుండె జబ్బులను తగ్గించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. బీటాసైనిన్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ ఉంటుంది. ఇది ఫ్రీ రాడికల్స్‌తో పోరాడి, క్యాన్సర్ కణాల పెరుగుదలను తొలగిస్తుంది. బీట్‌రూట్‌లో ఉండే విటమిన్లు, ఖనిజాలు చర్మం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఇది చర్మాన్ని మృదువుగా, మెరిసిపోయేలా చేస్తుంది. ఇందులో ఐరన్ అధికంగా ఉంటుంది. ఇది రక్తహీనతను నివారించడంలో సహాయపడుతుంది. బీట్‌రూట్‌లో ఉండే పోషకాలు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. బీట్‌రూట్‌లో బీటైన్ అనే పోషకం ఉంటుంది. ఇది కాలేయం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో సహాయపడుతుంది. ఇందులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది రక్తహీనత, జీర్ణ సమస్యలు, గుండె జబ్బులు వంటి అనేక ఆరోగ్య సమస్యల నివారణలో సహాయపడుతుంది. బీట్‌రూట్‌లో నైట్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తనాళాలను వెడల్పు చేసి రక్త ప్రసరణను మెరుగుపరుస్తాయి. తద్వారా రక్తపోటు తగ్గుతుంది. ఉదయం ఖాళీ కడుపుతో బీట్‌రూట్ జ్యూస్ తాగడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఇందులో ఉండే సహజ చక్కెరలు రోజంతా ఉత్సాహంగా ఉంచుతాయి. బీట్‌రూట్ జ్యూస్ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను నివారిస్తుంది.

బీట్‌రూట్‌లో ఐరన్ ఉంటుంది. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడానికి సహాయపడుతుంది. రక్తహీనతను నివారిస్తుంది.

## వంటల్లో ఎండు కొబ్బరి వాడుతున్నారా?





దక్షిణాది వంటకాల్లో కొబ్బరి ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. కొబ్బరి లేకుండా వంట చేయడం అసాధ్యం. ముఖ్యంగా చేపలు, ఇతర మాంసాహార వంటకాలల్లో ఎండు కొబ్బరి ఇష్టం తింటారు. వంటకే కాదు ఆరోగ్యానికి కూడా ఎండు కొబ్బరి చాలా ముఖ్యమైనది. ఇది ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. దాదాపు ప్రతి ఇంటికి వంట గదిలో కొబ్బరి ఉంటుంది. ముఖ్యంగా దక్షిణాది వంటకాల్లో కొబ్బరి ప్రాముఖ్యత అంతా ఇంతా కాదు. కొబ్బరి లేకుండా వంట చేయడం అసాధ్యం. ముఖ్యంగా చేపలు, ఇతర మాంసాహార వంటకాలల్లో ఎండు కొబ్బరి ఇష్టం తింటారు. వంటకే కాదు ఆరోగ్యానికి కూడా ఎండు కొబ్బరి చాలా ముఖ్యమైనది. ఇది ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఎండు కొబ్బరి ఆరోగ్య ప్రయోజనాల విషయానికి వస్తే.. ఇందులో ఫైబర్, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మెదడు పనితీరు, పేగు ఆరోగ్యం, హార్మోన్లు, రోగనిరోధక శక్తికి సహాయపడతాయి. దీని వినియోగం అధిక కేలరీలు, సంతృప్త కొవ్వు వంటి ప్రమాదాలను నివారిస్తుంది. కొబ్బరిలో ఆరోగ్యకరమైన కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. అదనంగా, కొబ్బరి ఆరోగ్యకరమైన కొవ్వుకు మంచి మూలం. లారిక్ యాసిడ్ వంటి ఫైబర్ పేగు చలనశీలతను మెరుగుపరుస్తుంది. రాగి, సెలీనియం, జింక్ వంటి ఖనిజాలు వృద్ధాప్యంలో వచ్చే వాపు, వ్యాధులను తొలగించడంలో సహాయపడతాయి. మెదడు, నరాల పనితీరును మెరుగుపరుస్తుంది. మెదడుకు ప్రత్యామ్నాయ శక్తి వనరు. లారిక్ ఆమ్లం తేలికపాటి యాంటీమైక్రోబయల్ లక్షణాలను కలిగి ఉంటుంది. మొత్తం న్యూరోఇన్ఫ్లమేషన్‌ను నియంత్రించడంలో సహాయపడుతుంది. తక్కువ కార్బ్ లేదా మానసిక స్పష్టత కలిగిన వారు కొబ్బరి తప్పనిసరిగా తినాలి. జీర్ణక్రియకు సహాయపడుతుంది. రక్తంలో చక్కెరను స్థిరీకరిస్తుంది. కొవ్వు ఆక్సీకరణను పెంచుతుంది. నెమ్మదిగా ప్రేగు కదలికలు, తక్కువ చక్కెర స్థాయిల నియంత్రణకు సహాయపడుతుంది. ఎండు కొబ్బరి కొలెస్ట్రాల్ స్థాయిలను మెరుగుపరుస్తుంది. కొవ్వు పదార్థం టెస్టోస్టెరాన్, కార్టిసాల్, ఈస్ట్రోజెన్ సమతుల్యతను కాపాడుకునే స్టెరాయిడ్ హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. ఇది పురుషుల సంతానోత్పత్తికి కూడా సహాయపడుతుంది. ఇందులోని యాంటీఆక్సిడెంట్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మాన్ని లోపలి నుంచి పోషిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. పేగు వృక్షజాలం దెబ్బతినకుండా కాపాడుతుంది.

## అధిక యూరిక్ యాసిడ్‌తో అవస్థ పడుతున్నారా..?

శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో పచ్చి బొప్పాయి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, ఫైబర్, మెగ్నీషియం, కాల్షియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడానికి పచ్చి బొప్పాయి కషాయాన్ని తయారు చేసి ఉదయం ఖాళీ కడుపుతో తాగవచ్చు. అధిక యూరిక్ యాసిడ్ ఇటీవలి కాలంలో ఒక సాధారణ సమస్యగా మారింది. ఇటీవలి ఆహారపు అలవాట్లు, జీవనశైలి అలవాట్ల కారణంగా అధిక యూరిక్ యాసిడ్ సమస్య చాలా మందిని వేధిస్తోంది. యూరిక్ యాసిడ్ అనేది మన శరీరంలోని ప్యూరిన్ అనే రసాయనం విచ్ఛిన్నం కావడం వల్ల ఏర్పడే వ్యర్థ పదార్థం. కీళ్ల నొప్పులు, వాపులు, నడవడానికి ఇబ్బంది వంటి సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. కొన్నిసార్లు అది తీవ్రంగా పెరిగితే ఇంటి నివారణలు కాకుండా చికిత్స అవసరంగా మారుతుంది. అయితే, శరీరంలో యూరిక్ యాసిడ్ పెరిగినప్పుడు పాటించాల్సిన కొన్ని చిట్కాలు అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడంలో పచ్చి బొప్పాయి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, ఫైబర్, మెగ్నీషియం, కాల్షియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడంలో సహాయపడతాయి. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడానికి పచ్చి బొప్పాయి కషాయాన్ని తయారు చేసి ఉదయం ఖాళీ కడుపుతో తాగవచ్చు. పచ్చి బొప్పాయిని చిన్న ముక్కలుగా కోయండి. ఇప్పుడు ఒక గిన్నెలో ఒక గ్లాసు నీరు పోయాలి. బొప్పాయి ముక్కలు వేసి దాదాపు 5 నిమిషాలు ఉడికించాలి. తరువాత మిక్సీలో వేసి రుబ్బుకోవాలి. ఇప్పుడు ఈ కషాయాన్ని ఒక కప్పులోకి వడకట్టండి. దానికి కొంచెం రాతి ఉప్పు వేసి తాగాలి.



## పరగడుపున వేపాకులు తింటే.. ఈ అద్భుతాలు జరుగుతాయ్..!

వేపాకు.. ఆయుర్వేదంలో ఇదో అద్భుత సంజీవని .. సర్వరోగ నివారణిగా పరిగణిస్తారు. వేప ఆకు ప్రయోజనాల గురించి చాలా తక్కువ మందికి మాత్రమే తెలిసి ఉంటుంది. కానీ, వేపాకుల్లో యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటి హైపర్ గ్లైసెమిక్, యాంటి అల్సర్, యాంటి మలేరియల్, యాంటి ఫంగల్, యాంటి బ్యాక్టీరియల్, యాంటి వైరల్, యాంటి ఆక్సిడెంట్, యాంటి మ్యుటాజెనిక్, యాంటి కార్సినోజెనిక్ లక్షణాలు పుష్కలంగా ఉంటాయని ఆయుర్వే ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వేపలో విటమిన్–ఎ, సి, కెరోటినాయిడ్స్, లినోలియిక్, ఒలియిక్ లాంటి సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. పరగడుపున వేపాకులు తినడం వల్ల లివర్ డీటాక్స్ అవుతుంది. ఆర్థరైటిస్ సమస్య నుంచి విముక్తి పొందేందుకు వేపాకులు చాలా బాగా ఉపయోగపడతాయి. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. వేపాకులు నమిలి తినడం వల్ల శరీరం మెటబోలిజం మెరుగుపడుతుంది. ఆకలి క్రమబద్ధీకరణ అవుతుంది. బరువు నియంత్రణకు దోహదపడుతుంది. వేప ఆకుల సారాన్ని ప్రతిరోజూ తాగడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీనివల్ల ఎన్నో రకాల అంటువ్యాధులు, అనారోగ్యాలు రాకుండా ఉంటాయి. వేపాకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అలాగే వీటిలో యాంటీ మైక్రో బయల్ లక్షణాలు కూడా ఎక్కువ. వివిధ ఇన్ఫెక్షన్లతో పోరాడే శక్తిని ఈ వేపాకుల రసం శరీరానికి అందిస్తుంది. డయాబెటిస్ రోగులకు వేపాకులు చాలా మంచివి. బ్లడ్ షుగర్ లెవెల్స్ తగ్గుతాయి. వేపాకులు తినడం వల్ల గ్యాస్, మలబద్ధకం, బ్లోటింగ్ వంటి సమస్యలు క్రమంగా దూరమవుతాయి. రోజూ పరగడుపున వేపాకులు తినడం వల్ల ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు సంక్రమణ వ్యాధుల ముప్పు తొలగిస్తుంది. వేపాకుల్లో ఉండే పోషకాలతో నాడీ వ్యవస్థ రిలాక్స్ అవుతుంది. మెదడుకు ఉపశమనం కలుగుతుంది. వేపాకులను ప్రతిరోజూ నమలడం వల్ల నోరు పరిశుభ్రంగా మారుతుంది. పరగడుపున వేపాకులు తినడం వల్ల సెలైవా ఉత్పత్తి పెరుగుతుంది. దాంతో నోట్లో బ్యాక్టీరియా ఉండదు. కేవిటీ సమస్య పోతుంది. వేపాకుల్లో చేదు సమ్మేళనాలు ఉంటాయి. ఇవి రక్తంలోని టాక్సిన్స్, మలినాలను బయటకు పంపేందుకు సహాయపడతాయి. రక్తాన్ని శుద్ధి చేస్తాయి. వేపాకులు తినడం వల్ల శరీరంలోపల ఉండే విష పదార్థాలు శుభ్రమౌతాయి. వేపాకులు తినడం వల్ల కొన్ని రోజుల్లోనే చర్మం నిగారింపు వస్తుంది. పింపుల్స్ సమస్య ఎక్కువగా ఉన్నవారికి ఇది చాలా మంచిది.

## వాతావరణ మార్పులతో భయంకరమైన ఫంగల్ ఇన్ఫెక్షన్లు!



మాంచెస్టర్ విశ్వవిద్యాలయం అధ్యయనం ప్రకారం, వాతావరణ మార్పుల వల్ల ప్రమాదకరమైన శిలీంధ్ర సంక్రమణలు పెరుగుతున్నాయి. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు ఆస్పెర్గిల్లస్ వంటి శిలీంధ్రాలను కొత్త ప్రాంతాలకు విస్తరించడానికి సహాయపడుతున్నాయి. ఇది లక్షలాది మంది ప్రజలను ప్రమాదంలోకి నెట్టివేస్తుంది. ఆస్పెర్గిలోసిస్ వంటి తీవ్రమైన అనారోగ్యాలకు ఇది దారితీస్తుంది. వాతావరణ మార్పుల కారణంగా ఫంగల్ ఇన్ఫెక్షన్‌ల ముప్పు పెరుగుతోందని మాంచెస్టర్ విశ్వవిద్యాలయ పరిశోధకులు వెల్లడించారు. పెరుగుతున్న ప్రపంచ ఉష్ణోగ్రతలు ప్రమాదకరమైన శిలీంధ్రాలు, ముఖ్యంగా ఆస్పెర్గిల్లస్ జాతులు కొత్త భౌగోళిక ప్రాంతాలలోకి వ్యాపించడానికి సహాయపడుతున్నాయని, దీనివల్ల లక్షలాది మంది ప్రజలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని అధ్యయనం పేర్కొంది. తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే సాధారణ బూజు అయిన ఆస్పెర్గిల్లస్ ఫ్యూమిగాటస్, ప్రస్తుత వేడెక్కడం ధోరణులు కొనసాగితే 2100 నాటికి యూరప్‌లో దాని పరిధి 77 శాతం వరకు విస్తరిస్తుందని అంచనా. ఈ విస్తరణ అదనంగా తొమ్మిది మిలియన్ల మందిని సంక్రమణకు గురి చేస్తుంది. పంటలను ప్రభావితం చేసే హానికరమైన అఫ్లాటాక్సిన్‌లను ఉత్పత్తి చేసే ఆస్పెర్గిల్లస్ ఫ్లేవస్.. వ్యాప్తిలో 16 శాతం పెరుగుదల కనిపించవచ్చు. దీని వలన యూరప్‌లోనే మరో మిలియన్ మంది వ్యక్తులు ప్రమాదంలో పడ్డారు. అలాగే కీమోథెరపీ చేయించుకుంటున్నవారు, అవయవ మార్పిడి గ్రహీతలు లేదా దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు ఉన్నవారు వంటి బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారికి ఈ శిలీంధ్రాలు చాలా ప్రమాదకరమైనవి. ఇన్ఫెక్షన్లు ఆస్పెర్గిలోసిస్ వంటి తీవ్రమైన అనారోగ్యాలకు దారితీయవచ్చు. వీటిని వెంటనే నిర్ధారణ చేసి చికిత్స చేయకపోతే ప్రాణాంతకం కావచ్చు.

ఈ శిలీంధ్ర వ్యాధికారకాల విస్తరణకు వాతావరణ మార్పు ఒక ముఖ్యమైన కారకం అని అధ్యయనం చెబుతుంది. వెచ్చని ఉష్ణోగ్రతలు, మారుతున్న పర్యావరణ పరిస్థితులు శిలీంధ్రాలకు మరింత ఆతిథ్యమిచ్చే ఆవాసాలను సృష్టిస్తాయి. ఇవి గతంలో వాటి మనుగడకు అనుకూలం కాని ప్రాంతాలలో వృద్ధి చెందడానికి వీలు కల్పిస్తాయి. ఈ మార్పు మాత్రమే కాదు, మానవ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని పెంచుతుంది. కానీ వ్యవసాయంపై ప్రభావం కారణంగా ప్రపంచ ఆహార భద్రతకు కూడా ముప్పు వాటిల్లుతుంది.



# సినిమా








## కన్నప్పలో ప్రభాస్..
## రెబల్ స్టార్ పాత్ర నిడివిపై మంచు విష్ణు కామెంట్స్

టాలీవుడ్ హీరో మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా తెరకెక్కించిన చిత్రం కన్నప్ప. ఈ మూవీ ఇప్పటికే రిలీజ్ కావాల్సి ఉండగా.. ప్రీ ప్రొడక్షన్ కారణంగా వాయిదా పడింది. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా వచ్చేనెల 27న థియేటర్లలో సందడి చేయనుంది. రిలీజ్‌కు ఇంకా నెల రోజుల సమయం మాత్రమే ఉండడంతో ఈ సినిమా ప్రమోషన్లతో బిజీగా ఉన్నారు మంచు విష్ణు. తాజాగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన మంచు విష్ణు.. ప్రభాస్ రోల్ గురించి ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. ఈ చిత్రంలో ప్రభాస్ 30 నిమిషాల పాటు అతిథి పాత్రలో కనిపిస్తారని మంచు విష్ణు తెలిపారు. కన్నప్ప 3 గంటల 10 నిమిషాల రన్‌టైమ్‌ను కలిగి ఉందని అన్నారు. కన్నప్ప పరివర్తనలో కీలక పాత్ర పోషించే దైవిక వ్యక్తిగా ప్రభాస్ నటించారని వెల్లడించారు. ఈ సినిమాను ఆధ్యాత్మిక మార్గంలో బయలుదేరే ఒక నాస్తికుడి గురించిన పౌరాణిక కథగా తెరకెక్కించినట్లు తెలిపారు. ప్రభాస్‌కు మోహన్ బాబుతో ముఖ్యమైన సన్నివేశాలు ఉన్నాయని వివరించారు. మోహన్ లాల్ పాత్ర 15 నిమిషాలకే పరిమితం అయినప్పటికీ.. బలమైన భావోద్వేగాన్ని కలిగి ఉంటుందని పేర్కొన్నారు. కాగా.. ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ అతిథి పాత్రలలో కనిపించనున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి శ్రీ-కాళహస్తి అనే పాటను విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సాంగ్ మే 28న విడుదల కానుంది. ఈ భక్తి గీతంలో విష్ణు కుమార్తెలు అరియానా, వివియానా పాడారు. ఈ పాటకు స్టీఫెన్ దేవస్సీ సంగీతం అందించారు. ఆధ్యాత్మికంగా ఈ పాట ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని మేకర్స్ భావిస్తున్నారు. ఈ సినిమాకు ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించగా.. 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, అవా ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్లపై నిర్మించారు. ఈ సినిమాలో మోహన్ బాబు, శరత్‌కుమార్, అర్పిత్ రంకా, ప్రీతి ముఖుందన్ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## నవీన్ పొలిశెట్టి అనగనగా ఒక రాజు థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్

మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమా తర్వాత జాతి రత్నాలు ఫేం నవీన్ పొలిశెట్టి కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమాల్లో ఒకటి అనగనగా ఒక రాజు ఇప్పటికే లాంచ్ చేసిన ప్రీ వెడ్డింగ్ వీడియో వైరల్ అవుతోంది. ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సిన ఈ సినిమా నవీన్ పొలిశెట్టికి ప్రమాదం కారణంగా ఆలస్యమైంది. తాజాగా మేకర్స్ చాలా రోజులకు రిలీజ్ అప్‌డేట్ అందిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా జనవరి 26న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ విడుదల చేసిన పోస్టర్‌లో నవీన్ పొలిశెట్టి లుంగీ, బనియన్ వేసుకుని, మెడలో రుమాలు వేసుకొని రాయల్ ఎన్‌ఫీల్డ్ బైకుపై వెళ్తుండటం చూడొచ్చు. ఈ పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. సితార ఎంటర్‌టైన్ మెంట్స్ నిర్మిస్తున్న ఈ మూవీలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రాన్ని ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ కో ప్రొడ్యూస్ చేస్తుంది. మిక్కీ జే మేయర్ మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు.

**ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా..?**

రాజుగారి పెళ్లి విందులో చమ్మక్ చంద్ర అరేయ్ ఇది రాజుగారి పెళ్లి.. గెస్టులందరికీ గోల్డ్ ప్లేట్స్ మాత్రమే పెట్టండి.. అంటూ చెప్పే డైలాగ్స్‌తో మొదలైంది ప్రీ వెడ్డింగ్ వీడియో. అతిథుల్లో ఓ వ్యక్తి ఏంటండి వీళ్ల ప్లేటు గోల్డ్.. స్వీటు గోల్డ్ అంటున్నారు.. ఇదేమైనా మలబార్ గోల్డ్ వాళ్ల పెళ్లా అని అడుగుతుంటే.. మరో వ్యక్తి ఏవండి ఇది మా రాజుగారి పెళ్లండి అని అంటున్నాడు. నవీన్ పొలిశెట్టి ముఖేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీ వెడ్డింగ్ క్యాసెట్ చూస్తూ.. ముఖేశ్ అంబానీకి ఫోన్ చేసి.. ముఖేశ్ మామయ్యా ఈవెంట్‌కు వచ్చిన సెలబ్రిటీల ఫోన్ నంబర్లు పెట్టు చెబుతా.. ఈ ఇయర్ అంతా అంబానీ పెళ్లి.. వచ్చే ఏడాదంతా రాజుగారి పెళ్లి అంటున్నాడు. జాతి రత్నాలు హీరో స్టైల్ ఆఫ్ హ్యూమర్ టచ్‌తో సాగుతున్న వీడియో సినిమాపై అంచనాలు అమాంతం చేస్తోంది.




## మ్యాడ్ స్క్వేర్ తర్వాత గ్యాంబ్లర్స్.. టీజర్ చూశారా?




మ్యాడ్, మ్యాడ్ స్క్వేర్ చిత్రాల ఫేమ్ సంగీత్ శోభన్ హీరోగా రూపొందిన చిత్రం 'గ్యాంబ్లర్స్'. తాజాగా ఈ సినిమా నుంచి టీజర్ విడుదలైంది. ఒక ఐలాండ్‌లో జరిగే జూదం చుట్టూ ఈ మూవీ కథ తిరుగుతుంది. కేఎస్‌కే చైతన్య దర్శకత్వం వహించిన ఈ సినిమాలో ప్రశాంతి చారులింగ హీరోయిన్‌గా, రాకింగ్ రాకేశ్ ముఖ్యపాత్రలో నటించారు. సునీత, రాజ్‌కుమార్ బృందావనం నిర్మించారు. నిర్మాణానంతర పనులు తుది దశకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 6న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. టీజర్ చూస్తే కథలో అనేక థ్రిల్లింగ్ అంశాలతో పాటు ట్విస్ట్‌లు ప్రేక్షకులను ఆశ్చర్యపరిచేలా ఉన్నాయి.

## అంచనాలు పెంచేసిన అడివి శేష్ డెకాయిట్




టాలీవుడ్ యంగ్ టాలెంటెడ్ హీరోస్‌లో అడివి శేష్ ఒకరు. ఇప్పటి వరకు ఆయన చేసిన చిత్రాలన్నీ కూడా వైవిధ్యంగా ఉంటాయి. అయితే ఈ హీరో నుండి సినిమా వచ్చి చాలా కాలమవుతుంది. ప్రస్తుతం మనోడు రెండు సినిమాలతో బిజీగా ఉన్నాడు. అందులో ఒకటి గూఢచారి సినిమాకు సీక్వెల్ గా జీ2 కాగా, మరొకటి డెకాయిట్. ఈ రెండు సినిమాలు ఇప్పుడు షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఈ రెండు సినిమాల్లో ముందుగా జీ2 ముందు మొదలు కాగా, ఆ చిత్రమే ఫస్ట్ రిలీజవుతుందని అందరూ అనుకున్నారు. కాని జీ2 కన్నా ముందు డెకాయిట్ రిలీజ్ అవుతుంది. ఈ మూవీని డిసెంబర్ 25న విడుదల చేయనున్నట్టు గ్లింప్స్ ద్వారా తెలియజేశారు. మోస్ట్ అవెయిటెడ్ యాక్షన్ డ్రామాగా 'డెకాయిట్' రూపొందుతుండగా, దీనికి ఒక ప్రేమ కథ అనేది ట్యాగ్‌లైన్. షానిల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుంది. అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందిస్తున్నారు. తాజాగా మూవీ నుండి గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో అడివి శేష్ తన నటనతో మరోసారి ఆకట్టుకున్నాడు. గ్లింప్స్ అయితే మూవీపై భారీ అంచనాలు పెంచేసింది. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం కోసం సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. శేష్ నటించిన క్షణం , గూఢచారి సినిమాలకు సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేసిన షానియల్ డియో డైరెక్టర్ గా ఈ డెకాయిట్ చిత్రం తెరకెక్కుతుండడం విశేషం.. సుప్రియ యార్లగడ్డ , సునీల్ నారంగ్ సంయుక్తంగా ఈ చిత్నాన్ని నిర్మిస్తున్నారు. మూవీ మాత్రం పెద్ద హిట్ అవుతుందనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు. ఆ మధ్య శృతి హాసన్ ఇందులో నటిస్తుందని పోస్టర్ ద్వారా తెలిపారు. కాని తర్వాత ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుందని తెలిసింది. డేట్స్ ఇష్యూతో పాటు అడివి శేష్ కూడా కారణం అని తెలుస్తోంది. అడవి శేష్, శృతి హాసన్‌ను కలిసి స్క్రీన్‌పై చూడొచ్చని అంచనాలు పెంచుకున్న ప్రేక్షకులకు నిరాశే మిగిలింది.



# టీపీసీసీలో సామాజిక న్యాయం సాధ్యమా?

**హైదరాబాద్ :** తెలంగాణలో కుల గణన ఇటీవలే జరిగింది. ఇది దేశమంతటా అమలు చేయాలని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ప్రతీ వేదికపైన "జిత్నీ ఆబాదీ, ఉత్నా హక్" (ఎంత జనాభా ఉంటే అంత హక్కు) కల్పించాలని ఆ పార్టీ అగ్రనేత , లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ ప్రవచిస్తున్న విషయం తెలిసిందే. అయితే తెలంగాణ సర్కార్ తమ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా కుల గణన విషయంలో రాకెట్ వేగంతో పని చేసింది. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన పూర్తి చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపంది. తెలంగాణ మోడల్ అనుసరించి దేశ వ్యాప్తంగా జన గణన సమయంలోనే కుల గణన జరపాలని డిమాండ్ చేసింది. ముందు ససేమిరా అన్న ఎన్డీఏ ప్రభుత్వం జన గణనతో పాటు కుల గణన చేస్తామని చెప్పి ఓ కొత్త రాజకీయ వ్యూహాన్ని ముందుకు తెచ్చింది. అయితే ఇప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరో సాహసోపేతమైన నిర్ణయానికి సిద్ధమవుతుందా లేదా అన్న చర్చ సాగుతోంది. టీపీసీసీ కమిటీల నియామకంలో కుల గణనకు అనుగుణంగా కమిటీల కూర్పు ఉంటుందా లేదా అన్న ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీలో ఉన్నారు. ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్ చార్జ్ కేసీ వేణుగోపాల్ తో పీసీసీ కమిటీల కూర్పు, మంత్రి వర్గ విస్తరణపై చర్చలు జరుపుతున్నారు. అయితే ఇప్పుడు ఆ కమిటీలు రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్లు జనభా ప్రాతిపదికన ఉంటుందా , రాష్ట్రంలో కుల గణనకు అనుగుణంగా సామాజిక వర్గాల నేతలకు న్యాయం చేస్తారా లేదా అన్నదే ఇప్పుడు ముందున్న ప్రశ్నతెలంగాణ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు అనేది అప్పటి పరిస్థితులను బట్టి, ఆశావాహులను బట్టి, పార్టీలో అసంతృప్త నేతలను సంతృప్తి పరచాల్సి ఉంటుంది , ఈ కారణాలను బట్టి టీపీసీసీ స్వరూపం తరచూ మారూతూ ఉంటుంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు - ఇది తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించే అత్యంత కీలకమైన పదవి. ప్రస్తుతం బీసీ నాయకుడు అయిన బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఈ పదవిలో కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రసిడెండ్ లేదా కార్యనిర్వాహక అధ్యక్షులు - పార్టీ అధ్యక్షుడికి పార్టీ కార్యక్రమాల్లో సహాయకారిగా ఉండేందుకు ఈ పదవిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం నలుగురు వర్కింగ్ ప్రసిడెంట్లను నియమిస్తున్నారు. ఇందులో పార్టీ సీనియారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ కోటాలను పరిగణలోకి తీసుకుని వర్కింగ్ ప్రసిడెంట్లను పార్టీ



నియమిస్తుంది. వైస్ ప్రసిడెంట్స్ లేదా ఉపాధ్యక్షులు - టీపీసీసీలో వర్కింగ్ ప్రసిడంట్స్ తర్వాత కీలక పదవి ఇది. వీరు పార్టీ కార్యకలాపాల్లో కీలక పాత్ర వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు. అటు పీసీసీ చీఫ్ తో పాటు వర్కింగ్ ప్రసిడెంట్లతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను నిర్వర్తిస్తారు. దాదాపు 10 నుండి 20 మంది వరకు పార్టీ ఉపాధ్యక్షులుగా ఉండే అవకాశం ఉంది. సందర్భానుసారంగా ఈ సంఖ్య మారే అవకాశం ఉంది.పార్టీ జనరల్ సెక్రటరీస్ లేదా ప్రధాన కార్యదర్శులు - పార్టీలో మరో కీలకమైన పదవి ప్రధాన కార్యదర్శి పదవి. వీరు పార్టీలోని అంతర్గత, సంస్థాగత వ్యవహాలను చూస్తారు. ప్రతీ జిల్లా నుంచి ఇద్దరు ప్రధాన కార్యదర్శుల ఉండే అవకాశం ఉంది. ఆ జిల్లాను సమన్వయం చేయడానికి . ఇక హైదరాబాద్, రంగా రెడ్డి నుండి ఎక్కు మంది ప్రధాన కార్యదర్శులు ఉండే అవకాశం ఉంది. దాదాపు 80 మంది ప్రధాన కార్యదర్శులుగా ఉండే అవకాశం ఉంది. పార్టీ సెక్రటరీస్ లేదా కార్యదర్శులు - పార్టీ ఇచ్చే కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో వీరు కీలకంగా పని చేస్తారు. క్షేత్ర స్థాయిలో అటు ప్రజలు, ఇటు పార్టీ కార్యకర్తలతో కలిసి పని చేస్తారు. పార్టీ తీసుకునే నిర్ణయాలను వీరు అమలు చేస్తారు. దాదాపు 40 మందిని ఈ పదవుల్లో నియమించే అవకాశం ఉందిపార్టీ అఫీషియల్ స్పోక్స్ పర్సన్స్ లేదా పార్టీ అధికార ప్రతినిధులు - వీరు పార్టీ తీసుకున్న నిర్ణయాలను, పార్టీ కార్యక్రమాలను, ఆయా అంశాలపై పార్టీ తీసుకునే స్టాండ్ ను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తారు. వీరు దాదాపు ఐదు నుండి పది మంది ఉండే అవకాశం ఉందిపార్టీ క్యాంపెయిన్ కమిటీ లేదా ప్రచార కమిటీ - ఈ కమిటీ పార్టీ కి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను రూపొందించడం, వాటిని అమలు చేయడం ప్రధాన విధి. ఇది ఎన్నికల అవసరాలను బట్టి ప్రచార కమిటీ సభ్యుల సంఖ్య మారుతూ ఉంటుంది. డిసిప్లినరీ యాక్షన్ కమిటీ లేదా క్రమ శిక్షణ కమిటీ - ఇది పార్టీ సభ్యులు, పార్టీ నియమాలకు అనుగుణంగా ఉండేలా చూస్తుంది. ఎవరైనా పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే ఆ సభ్యులను విచారిస్తుంది. తప్పని తెలితే తీసుకోవాల్సిన క్రమ శిక్షణ చర్యలను పార్టీ అధ్యక్షునికి సిఫారసు చేస్తుంది. ఇందులో పార్టీలోని సీనియర్లను నియమిస్తారు. దాదాపు 7గురి వరకు అవకాశం కల్పించ వచ్చు.ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ రూపొందించిన దేశ వ్యాప్త కార్యక్రమాలు లేదా ప్రచార కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేసేలా చూస్తుంది. ఏఐసీసీ చేసే సూచనలను, ఆదేశాలను పార్టీలోను, రాష్ట్రంలో పార్టీ తరపున అమలు చేసే కమిటీ. ఏఐసీసీకి, రాష్ట్ర పార్టీకి మధ్య అనుసంధాన కర్తగా ఈ కమిటీ పని చేస్తుంది.రాజకీయ వ్యవహారాల కమిటీ (పొలిటికల్ అఫైర్స్ కమిటీ ) - ఈ కమిటీలో పార్టీ సీనియర్ నేతలు సభ్యులుగా ఉంటారు. వీరు పార్టీకి సంబంధించి రాష్ట్రంలో తీసుకోవాల్సిన రాజకీయ నిర్ణయాలను ఈ కమిటీ తీసుకుంటుంది. అవసరమైన సలహాలు సూచనలను పార్టీకి అందిస్తుంది. ఈ కమిటీలతో పాటు చేరికల కమిటీ, ఎన్నికల సమయంలో పార్టీ మ్యానిఫెస్టో తయారు చేసే కమిటీల వంటి?వి ఉంటాయి. ఇక క్షేత్ర స్థాయిలో జిల్లా కమిటీలు, బ్లాక్, మండల, గ్రామ కమిటీలు ఉంటాయి. కార్మిక, రైతు, విద్యార్థి , యువత, మహిళ, మైనార్టీ వంటి అనుబంధ కమిటీలు ఉంటాయి. ఈ కమిటీల కూర్పు పార్టీ సీనియారిటీ, వారి పని తీరు, కుల సమీకరణలను బట్టి జరుగుతుంది.

# ఆధార్ ఈ-సిగ్నేచర్ సిస్టమ్

**నల్గొండా:** తెలంగాణలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తాజాగా మరో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆధార్-ఈ సంతకం విధానం అమలు చేయనుంది. తొలుత ఆర్మూర్, కూసుమంచి కార్యాలయాల్లో ఆధార్ -ఈ సంతకం అమలు కానుంది.అవినీతిరహితంగా, పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో.. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆధార్ -ఈ సంతకం విధానాన్ని కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని.. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశివంచారు. ఈ ఆధార్-ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు సచివాలయంలోని తన కార్యాలయంలో.. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి.. స్లాట్ బుకింగ్ విధానం, పనిభారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్లాట్ బుకింగ్‌తోపాటు.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా.. ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని వెల్లడించారురాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో.. ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని




పొంగులేటి అధికారులకు సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్‌ఆర్‌వోలను నియమించారు. అవినీతి లేకుండా.. ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ.. ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచే విధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలని శ్రీనివాస రెడ్డి సూచించారురిజిస్ట్రేషన్ల వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం.. స్లాట్ బుకింగ్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్యాలయాల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. మంచి ఫలితాలు రావడంతో మే 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేశారు. ఈ రెండు విడతలు కలిపి.. 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని మంత్రి పొంగులేటి వివరించారు.

# ఇక మంచిర్యాలకు పరుగులు..

**అదిలాబాద్ :** తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ప్రయాణాన్ని సులభతరం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న హైదరాబాద్-కరీంనగర్-రామగుండం రహదారి (హెచ్‌కేఆర్ రోడ్డు), లేదా రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా కొత్త గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నూతన రహదారికి సంబంధించి మూడు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో ఒక ప్రతిపాదనకు సూత్రప్రాయ ఆమోదం లభించింది.ప్రస్తుతం హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న 207 కిలోమీటర్ల నాలుగు వరుసల రాజీవ్ రహదారి ప్రైవేటు కాంట్రాక్టర్ ఆధీనంలో ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2010లో పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో ఈ రోడ్డు నిర్మాణం, నిర్వహణ కోసం ఒక సంస్థకు 25 ఏళ్ల కాలానికి (2036 ఫిబ్రవరి 14 వరకు) అప్పగించారు. ఈ సంస్థ టోల్ వసూలు, రోడ్డు నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుంది. అయితే.. కాలక్రమేణా వాహనాల సంఖ్య గణనీయంగా పెరగడంతో.. ఈ రోడ్డుపై ట్రాఫిక్ సమస్య అధికమైంది.ముఖ్యంగా జూబ్లీ బస్ స్టాండ్ నుంచి శామీర్‌పేట వరకు.. ఆ తర్వాత మంచిర్యాల వరకు ప్రయాణం కష్టతరంగా మారింది. అంతేకాకుండా.. ఈ రోడ్డులో ఉన్న మలుపుల కారణంగా ప్రమాదాలు కూడా ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత రోడ్డుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది. ఎన్‌హెచ్‌ఏఐ, ఆర్‌అండ్‌బీ అధికారులు మూడు ప్రతిపాదనలను ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో వివరించారు. ఈ ప్రతిపాదనల్లో మూడో ప్రతిపాదనకు సీఎం సూత్రప్రాయ ఆమోదం తెలిపారు.మొదటి ప్రతిపాదనల్లో.. ప్రస్తుత రోడ్డుకు ఎడమవైపున 188 కిలోమీటర్ల దూరంతో ఉండే ఈ మార్గం శామీర్‌పేట నుంచి మొదలై తుర్కపల్లి, వర్గల్, దుబ్బాక, హరిదాసనగర్, కోనాయిపల్లి, దాతోజీపేట, అంతర్గాం మీదుగా మంచిర్యాల దగ్గరున్న ఎన్‌హెచ్-63కి అనుసంధానమవుతుంది. ఈ మార్గంలో శామీర్‌పేట చెరువు, అప్పర్ మానేరు డ్యామ్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుల పరిధిలో నిర్మాణం చేపట్టాల్సి ఉన్నందున నిర్మాణ వ్యయం రూ. 4,700 కోట్లు అవుతుందని అంచనా.ప్రతిపాదనల్లో.. ఇది శామీర్‌పేట నుంచే ప్రారంభమై నారాయణపూర్, ఎర్రవల్లి, తిమ్మాపూర్, కొమురవెల్లి, అంకుశాపూర్, నగునూర్, బస్వాపూర్, నవాబ్‌పేట, చిగురుమామిడి, తడికాల, మానేరు రివర్ క్రాసింగ్, కొలనూర్, వెన్నంపల్లి, ఏదులాపురం, లక్కారం నుంచి పుట్టపాక, కిస్టాపూర్, శ్రీరాంపూర్ మీదుగా మంచిర్యాల దగ్గరున్న ఎన్‌హెచ్-63కి కలుపుతారు. గ్రీన్‌ఫీల్డ్ విధానంలో 160 కి.మీ., జాతీయ రహదారుల అనుసంధానంగా మరో 46 కి.మీ. నిర్మాణం ఉంటుంది. ఈ మార్గంలో కొంతమేర అటవీ భూమి కావాల్సి ఉండగా, నిర్మాణానికి రూ. 4,000 కోట్లు అవసరమని పేర్కొన్నారు. మూడో ప్రతిపాదనలో.. ఈ మార్గం శామీర్‌పేట నుంచి మొదలై నారాయణపూర్, కొమురవెల్లి దగ్గర ఎన్‌హెచ్-365బీ వరకు ఆప్షన్-2లో ఉన్న విధంగానే ఉంటుంది. ఆ తర్వాత చేర్యాల దగ్గరి నుంచి భైరాన్‌పల్లి, కన్నారం, ముల్కనూర్, ఎల్కతుర్తి, కమలాపూర్, మర్రిపల్లిగూడెం, టేకుమట్ల.. ఆ తర్వాత మానేరు డ్యామ్ క్రాస్ అయి ముత్తారం, పుట్టపాక, కిస్టాపూర్, శ్రీరాంపూర్ మీదుగా మంచిర్యాలకు దగ్గర్లోని ఎన్‌హెచ్-63కి కలుపుతారు.దీని నిర్మాణానికి రూ. 3,000 కోట్ల నిధులు కావాల్సి ఉంటుందని అంచనా. ఈ మూడు ఆప్షన్లలో ఇదే ఉత్తమంగా ఉందని అధికారులు పేర్కొనడంతో సీఎం దీనికి సూత్రప్రాయ ఆమోదం తెలిపారు. మంచిర్యాల వరకు నిర్మించబోయే ఈ రోడ్డును భవిష్యత్తులో నాగ్‌పూర్ నుంచి విజయవాడ వరకు పలు భాగాలుగా నిర్మితమవుతున్న జాతీయ రహదారికి అనుసంధానం చేయనున్నారు. ఇది తెలంగాణతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య రవాణాను మెరుగుపరుస్తుంది..

## ఒకేసారి మూడు నెలల సన్న బియ్యం పంపిణీ

-మొదటిపేజీ తరువాయి

జిల్లాలో ఒకటి లేదా రెండు నెలల కోటాను పంపిణీ చేసేందుకు మెకానిజం ఉండగా మూడు నెలల కోటా ఒకేసారి పంపిణీ చేయాలంటే మాత్రమే పలు సమస్యలను అధిగమించాల్సి ఉంది. కోటా నిల్వకు సరిపడా గోదాములను సమకూర్చుకోవాల్సి ఉంది. ఇదే సమయంలో గ్రామాల్లో డీలర్ల దగ్గర కూడా మూడు నెలల కోటా ఒకే సారి నిల్వ చేయటానికి సరపడా స్థలాలు లేకపోవటం కూడా సమస్య కానుంది. అయితే ఇతర జిల్లాల నుంచి వచ్చిన బియ్యం వచ్చినట్టు గ్రామాలకు చేరవేయటం ద్వారా గోదాముల కొరతను అధిగమించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎప్పటిలాగే నెలలో 15రోజులు కాకుండా నెల మొత్తం బియ్యం పంపిణీ చేసేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**హైదరాబాద్ :** జూన్ 2వ తేదీన తెలంగాణ భవన్‌లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. అన్ని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాలతో పాటు నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాల్లో జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఎగురవేసి, పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించాలి అని పిలుపునిచ్చారు. పార్టీ సీనియర్ నాయకులు, శ్రేణులంతా పాల్గొనాలని, ప్రజలతో కలిసి అవతరణ వేడుకలు ఘనంగా జరపాలని సూచించారు. 14 ఏళ్ల అలుపెరగని పోరాటంతో, ఉద్యమ రథసారథి కేసీఆర్ సారథ్యంలో సాధించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జూన్ 2వ తేదీన పార్టీ వ్యవస్థాపక సభ్యులు, శాసనమండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనా చారి పాల్గొని జాతీయ జెండాను, పార్టీ పతాకాన్ని ఆవిష్కరిస్తారని, ఈ వేడుకల్లో పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. అలాగే తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లా పార్టీ కార్యాలయాల్లో పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాలను ఎగరేసి సంబరాలు జరపాలని కోరారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజకవర్గాలు, మున్సిపాలిటీలు, పట్టణాలు, మండలాలలో జాతీయ పతాకంతో పాటు గులాబీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ అవతరణ సంబరాలను ప్రజలతో కలిసి జరుపుకోవాలని అన్నారు. అమరుల త్యాగాలు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థుల పోరాటాలు, సబ్బండ వర్గాల సమిష్టి కృషితోనే ఆరు దశాబ్దాల కల సాకారం అయిందని గుర్తు చేశారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ తొలి పదేళ్ల ప్రస్థానం యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రతి ఆలోచన అనేక రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్ర సర్కార్ కు కూడా దిక్సూచిగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై పురుడు పోసుకున్న రైతు బంధు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి పథకాలు దేశానికే దారిచూపే దీపస్తంభంలా నిలవడం ప్రతి తెలంగాణ బిడ్డకు గర్వకారణమని కేటీఆర్ స్పష్టం చేశారు.

## జూన్ 2న కవిత కొత్త పార్టీ ప్రకటిస్తారు

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఆయన కుమార్తె, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాసిన లేఖ తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ లేఖపై ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ నేతలు విమర్శలు గుప్పిస్తుండగా, తాజాగా మెదక్ ఎంపీ, బీజేపీ నేత రఘునందన్ రావు మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. జూన్ 2వ తేదీన ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీని ప్రకటించబోతున్నారని రఘునందన్ రావు జోస్యం చెప్పారు. ఆ తర్వాత ఆమె తెలంగాణ వ్యాప్తంగా వైఎస్ షర్మిల మాదిరి పాదయాత్ర కూడా చేపడతారని ఆయన వ్యాఖ్యానించారు. "కవిత గెలిచినప్పుడు కేసీఆర్ దేవుడయ్యారు. మరి ఇప్పుడు ఆయనే దెయ్యం ఎలా అయ్యారు?" అంటూ రఘునందన్ రావు సందేహం వ్యక్తం చేశారు. "అలాంటి దెయ్యాల మధ్య పదేళ్ల పాటు రాజకీయం ఎందుకు చేసినట్లు?" అంటూ కవితను ఉద్దేశించి ఆయన చురకలంటించారు. కవిత వద్దకు కేసీఆర్ మధ్యవర్తులను పంపించారని... తండ్రీకూతుళ్ల మధ్య మధ్యవర్తులు ఎందుకని ప్రశ్నించారు.

## మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారు..



మల్లికార్జున ఖర్గే 11 ఏళ్ల మోదీ పాలనను పీడకలగా చెప్పడం సరికాదని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. ఎమర్జెన్సీని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అది ఓ పీడకల అని విమర్శించారు. ఓబీసీ రిజర్వేషన్‌ను అడుగు అడుగునా అడ్డుకుంది ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనే అని లక్ష్మణ్ విమర్శించారు. హైదరాబాద్: మోదీ పాలనలో న్యాయవ్యవస్థ బలోపేతం అయిందని బీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ ఉద్ఘాటించారు. కాంగ్రెస్ హయాంలో దేశం ఎకానమీలో పదోస్థానంలో ఉండేదని.. మోదీ పాలనలో 4వ అతిపెద్ద ఎకానమీ దేశంగా ఎదిగిందని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మూడుసార్లు ఎన్నికల్లో ఓడిపోయిందని.. అయినా ప్రధానిగా మోదీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పోతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడమనేది తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానంగా చూడాలని తెలిపారు లక్ష్మణ్. గతంలో అంజయ్యకు అవమానం జరిగిందని.. ఇప్పుడు రేవంత్‌రెడ్డికి జరుగుతుందని లక్ష్మణ్ గుర్తుచేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో లక్ష్మణ్ మీడియాతో మాట్లాడారు. మావోయిస్టులు ఆయుధాలు వదిలి జనజీవన స్రవంతిలో కలిస్తే చర్చలు ఉంటాయని స్పష్టం చేశారు. కొంతమంది ఆపరేషన్ సిందూర్‌ను, ఆర్మీని అవమానించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ రాసిందని తెలుస్తోందని అన్నారు లక్ష్మణ్. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా ఈటల రాజేందర్ నోటీసులకు సమాధానం ఇస్తారని లక్ష్మణ్ చెప్పుకొచ్చారు. మల్లికార్జున ఖర్గే 11 ఏళ్ల మోదీ పాలనను పీడకలగా చెప్పడం సరికాదని అన్నారు. ఎమర్జెన్సీని తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అది ఓ పీడకల అని విమర్శించారు. ఓబీసీ రిజర్వేషన్‌ను అడుగు అడుగునా అడ్డుకుంది ప్రతిపక్షనేత రాహుల్ గాంధీనే అని విమర్శించారు. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో చేయలేనిది మోదీ 11 ఏళ్లలో చేశారని అన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పించడంలో దేశం అగ్రస్థానంలో ఉందని లక్ష్మణ్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ రూ. 50లక్షల కోట్లలో.. కేవలం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు రూ. 11లక్షల కోట్లను మోదీ కేటాయించారని లక్ష్మణ్ స్పష్టం చేశారు. మోదీ హయాంలో దేశం వందశాతం అభివృద్ధి చెందితే కాంగ్రెస్ హయాంలో 50శాతం కూడా అభివృద్ధి చెందలేదని విమర్శించారు. మోదీ హయాంలో 7.4శాతం జీడీపీ వృద్ధి చెందిందని గుర్తుచేశారు. అతి త్వరలోనే మూడో ఆర్థిక దేశంగా భారతదేశం అవతరించపోతుందని ఉద్ఘాటించారు. ఇప్పటికైనా మల్లికార్జునఖర్గే ఆలోచించి మాట్లాడాలని లక్ష్మణ్ హితవు పలికారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.

# కీటక జనిత వ్యాధులపై జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం...

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్






జగిత్యాల మే 27 (వుదయం ప్రతినిధి) గ్రామ పట్టణంలో వివిధ శాఖల సమయంతో పనిచేసి సీజనల్ వ్యాధులను సమర్ధవంతంగా ఎదుర్కోవాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ ఆదేశించారు స్థానిక ఐడి ఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధ్యక్షతన కీటక జనతా సీజనల్ వ్యాధులపై వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు గత సంవత్సరం తో పనిచేసే డెంగ్యూ ఇతర సీజనల్ వ్యాధులను ఎదుర్కొనడంలో సఫలీకృతమయ్యామని తెలిపారు ఇంటింటికి తిరిగి నిర్వహించడంతో పాటుగా ప్రతిరోజు ఫ్రైడే పాటించాలని కేవలం జ్వరాలని కాకుండా ఇంటి పరిసరాలలో నీటిని నిలువలు ఏమైనా ఉన్నచో వెంటనే తొలగించాలని ప్రజలకు అవగాహన పరిచారని తెలిపారు వారానికి ఒకసారి సర్వే ఫలితాలను క్రోడీకరించి తీసుకోవాల్సిన చర్యల గురించి నివేదికలను తయారు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు లోతట్టు ప్రాంతాలు వరదల వల్ల ఇతర ప్రాంతాలలో సంబంధాలు తెగిపోయే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి చేపట్టాల్సిన చర్యలు ఈటీడీ సమీపంలో ఉన్న గర్భనీలను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు చేర్చి తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు గ్రామ సెక్రటరీలు మున్సిపల్ కమిషనర్లు పాగింగ్ మిషన్ సిద్ధంగా ఉంచుకోవాలని ఏమైనా రిపేర్లు ఉంటే వెంటనే చేయించాలని ఆదేశించారు వాటర్ లీకేజెస్ గుర్తించడం వాటిని సరి చేయడం వరదల సమయంలో ఏమైనా ప్రాంతాలు ముంపు గురైనట్లయితే వారిని తరలించడానికి అనుకూలమైన సురక్షణ ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని హైరిస్కు ప్రాంతాలను గుర్తించి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు చర్యలను వెంటనే చేపట్టాలని ఆదేశించాడు ఇప్పటినుండి ప్రతి సమావేశంలో అధికారులందరూ సీజనల్ వ్యాధులు డెంగ్యూ నివారణ చర్ల గురించి మాట్లాడుతూ ప్రజలను అవగాహన కల్పించాలని తెలిపారు హాస్టల్స్ పాఠశాలలో పరిసరాల పరిశుభ్రత గురించి ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించాడు జిల్లా పంచాయతీ అధికారి మాట్లాడుతూ జిల్లాల మొత్తం 296 పాగింగ్ మిషన్స్ 336 హ్యాండ్ పంపులు ఉన్నాయని అదే మాదిరిగా ఇప్పటివరకు 31 వేల బాల్స్ తయారు చేయడం జరిగిందని తెలిపారు అన్ని గ్రామాలు పట్టణాలు వాటర్ ట్యాంక్ శుభ్రపరచడం క్లోరినేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు నేటి నిల్వలలో పిచికారి చేయడానికి టి మోపాస్ పాగింగ్ చేయడానికి మలాథీయాన్ అన్ని గ్రామ పంచాయతీలు అందించడం జరిగిందని తెలిపారు అన్ని ప్రభుత్వ ఆఫీసులు సంఘ భవనాలు పబ్లిక్ ప్రదేశాలలో నీటి నిలువాలని తొలగించేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని తెలిపారు జిల్లా పరిషత్ సీఈవో మాట్లాడుతూ అన్ని మండలాల్లో వివిధ శాఖలతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసుకోవాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు వైద్యాధికారులు ఎంపీ ఓ లు మున్సిపల్ కమిషనర్లు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాలలో మెరిట్స్ స్కాలర్షిప్ల పంపిణీ...



కోరుట్ల మే 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ చేతుల మీదుగా మెరిట్స్ స్కాలర్షిప్ పంపిణీ చేయడం జరిగింది ఒక్కొక్క విద్యార్థికి సెమిస్టర్ కి 8400 చొప్పున 20 మంది విద్యార్థులకు 1లక్ష 60 వేల రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది సెమిస్టర్లు అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఈ స్కాలర్షిప్ ను అందజేశారు ఇలాంటి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి వారికి చెక్కులు పంపిణీ చేశారు ఇలాంటి చెక్కులు ఇప్పించడంలో విద్యార్థులను ప్రోత్సహించిన ప్రిన్సిపాల్ ని ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అభినందించారు అలాగే ఇంటర్మీడియట్ రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించిన పిఆర్బిఎం కాలేజ్ విద్యార్థులు అంజుమ్ బైపిసి 993/1000 కార్తికేయ ఎంపీసీ 992/1000 అక్ష 978/1000 సిఇసి మొదటి సంవత్సరంలో భువనశ్రీ 436/440 బైపిసి అబ్దుల్ కరీం ఎంపీసీ 458/470 అక్షయ సిఇసి 474/ 500 సాధించిన విద్యార్థిని విద్యార్థులను ఎమ్మెల్యే సత్కరించారు ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ ప్రిన్సిపల్ నవీన్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ భవాని అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ఆయిల్ ఫామ్ పంట సాగుపై రైతులు దృష్టి సారించాలి...

జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్






జగిత్యాల మే 27 (వుదయం ప్రతినిధి) రైతులు పండించే వరి నిల్వలు అవసరానికి మించి ఉన్నాయని కూలీల కొరత అధికంగా ఉందని వారికి వచ్చే చీడపీడల సమస్యలు ఎక్కువగా ఉండటం వల్ల లాభసాటి పంటలు పండించాలని ఆయిల్ ఫామ్ పంటనే దానికి ప్రత్యామ్నాయమని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఉద్యాన శాఖ లోహియా ఎడిబుల్స్ ఆయిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ లో అరటి బొప్పాయి వక్క కోకో వంటి అంతర పంటలు వేసుకొని అదన పాదాయం పొందవచ్చని ఈ సంవత్సరం 3750 ఎకరాలలో ఆయిల్ ఫామ్ నాట్ ఎలక్షన్ ఉందని తెలిపారు ఈ సందర్భంగా ప్రతి గ్రామంలో పెంపొందించడానికి లోహియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రచార రథాలను కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు అనంతరం శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ మొక్క నాటిన మూడు సంవత్సరాల నుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు వస్తుందని తెలిపారు మొక్కలను 90 సబ్సిడీపై 20 రూపాయలకే ఇస్తున్నామని డ్రిప్ పై 80 – 100 శాతం సబ్సిడీ అందిస్తున్నామని ప్రతి ఎకరాకి సంవత్సరానికి 4,200 వేల చొప్పున నాలుగు సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని జిల్లాలో ఇప్పటివరకు 4700 ఎకరాలలో ఆయిల్ ఫామ్ శాతం తోటలు ఉన్నాయని వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు వడగళ్ల వాన వల్ల నష్టం ఉండదని కోతుల బెడద ఉండదని 1993 ఆయిల్ ఫామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్ధారించిన రేటుకు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు అనంతరం డీఈవో భాస్కర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 30 సంవత్సరాల నుండి ఆయిల్ ఫామ్ సాగు చేస్తూ అధిక ఆదాయాన్ని పొందుతున్నారని ఇక్కడి రైతులు కూడా వరి విస్తీర్ణాన్ని తగ్గించి ఆయిల్ ఫామ్ సాగు చేయాలని సూచించారు లోహియా సీఈవో సిద్ధాంత్ లోహియా మాట్లాడుతూ యశ్వంత్ రావు పేట గ్రామంలో సెప్టెంబర్ 4న ఫ్యాక్టరీ శంకుస్థాపన చేస్తున్నామని రైతు రైతును బంగారు రైతుగా చేసే దిశగా కంపెనీ తోడ్పాటు అందిస్తుందని తెలిపారు ఎల్ డి యం మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పెట్టే రైతులకు ఎకరాకు 50 వేల టర్మ్ లోన్ ఇస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్న ఆదర్శ రైతులను సన్మానించారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ ఉద్యాన పట్టు పరిశ్రమల అధికారి శ్యాంప్రసాద్ ఆర్డిఓ మధుసూదన్ గౌడ్ ప్రదీప్ పట్నాయక్ ఏడిఏ తిరుపతి నాయక్ ఉద్యాన అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ఆధ్వర్యంలో లెజెండరీ అవార్డు గ్రహీతకు సన్మానం...





కోరుట్ల మే 27 (వుదయం ప్రతినిధి) విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో జగిత్యాల నివాసి అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చింతల రాజేశ్వర్ కు లెజెండ్ అవార్డు పొందిన సందర్భంగా విశ్వబ్రాహ్మణ మనమయ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు ఈకార్యక్రమంలో జిల్లా అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ ప్రధాన కార్యదర్శి బొమ్మెన విజయ్ అధ్యక్షులు మండలోజీ పవన్ కుమార్ ఉపాధ్యక్షులు కతిరాజ్ శంకర్ ప్రధాన కార్యదర్శి వనతడుపుల సంజీవ్ కుమార్ ప్రధాన సలహాదారులు గుండోజి శ్రీనివాస్ బెజ్జారపు సత్యం గుండోజి మురళి గుండోజీ రాజశేఖర్ పోలాస లక్ష్మీనారాయణ రాజోజి శ్రీనివాస్ గుండోజి శివ రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న కొండికర్ల కల గ్రామ ప్రజల కల...

**ఎట్టకేలకు నెరవేరిన కొండ్రికర్ల గ్రామ ప్రజల కళ...**

**కల నెరవేర్చిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**





కోరుట్ల మే 27 (వుదయం ప్రతినిధి) ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న కొండ్రికర్ల బ్రిడ్జి నిర్మాణానికి మహర్దశ వచ్చింది గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మంగళవారం బ్రిడ్జి నిర్మాణానికి 6 కోట్ల 80 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం ద్వారా విడుదల చేయించడం జరిగింది ఇట్టి నిధుల మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు గెలుపైన ఓటమైన ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం అనే నినాదంతో ముందుకు వెళుతున్న జువ్వాడి బ్రదర్స్ కు గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు

# వీధి వ్యాపారుల సర్వే నిర్వహించడంలో అధికారుల వైఫల్యం.

**– జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్**




తిరుపతి మే 27 (వుదయం ప్రతినిధి). తిరుపతి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీలలో మరియు తిరుపతి కార్పొరేషన్ పరిధిలో వీధి వ్యాపారుల ఆర్థిక స్థితిగతులపై సర్వే నిర్వహించడంలో పూర్తిగా అధికారులు వైఫల్యం చెందారని వీధి వ్యాపారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ ఓ ప్రకటన లో తెలియజేశారు. జిల్లాలో వ్యాపారుల సర్వే ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని అధికారులు తెలియజేస్తున్నప్పటికీ ఈ సర్వే నిర్వహించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపణ చేశారు. సుప్రీంకోర్టు గైడ్లైన్స్, అదేవిధంగా హైకోర్టు ఆదేశాలు, 2014 వీధి వ్యాపారుల చట్టం ప్రకారం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వీధి వ్యాపారుల సర్వే నిర్వహించాలన్నారు. ప్రస్తుతం జిల్లాలో సర్వే నిర్వహించే విధానం పట్ల పూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలో మెప్మా ఆధ్వర్యంలో ఫీల్డ్ లెవల్లో ప్రతి వ్యాపారి వద్దకు వచ్చి ఏం వ్యాపారం చేస్తున్నారు?... ప్రభుత్వం నుంచి రుణాలు ఏమైనా తీసుకున్నారా?... ఇన్నేళ్ల నుంచి ఈ వ్యాపారం చేస్తున్నారు?... వంటి అంశాలతో సర్వే నిర్వహించి వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేశారు. ప్రస్తుతం వెల్ఫేర్ సెక్రటరీస్ చేస్తున్న సర్వే పూర్తిగా భిన్నంగా ఉందని ఆఫీసుల వద్దకు వ్యాపారులను రమ్మని చెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. జిల్లా లోని మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో అధికారులందరూ కూడా ఫీల్డ్ లెవల్లో కీ వచ్చి రోడ్డుపై వ్యాపారం చేస్తున్న ప్రతి విక్రయదారుడును గుర్తించి అందరికీ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ఆ రకంగా సర్వే ని పూర్తి చేయాలని కోరారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల మే 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల శ్రీ అరుణోదయ డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియట్ డిగ్రీలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సీతారామ్ జిందాల్ ఫౌండేషన్ వారు అర్హులైన మెరిటోరియస్ విద్యార్థులకు ఆర్థికంగా సహాయం చేయడానికి రూపొందించిన మెరిట్ కమ్ మీన్స్ ఆధారిత స్కాలర్షిప్ పథకం ద్వారా వచ్చిన చెక్కులను విద్యార్థులకు అందించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఇంటర్మీడియట్ డిగ్రీ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థును అభినందించారు రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తోపాటు కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్ ప్రిన్సిపల్ పోతాని నవీన్ కుమార్ అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## బదిలీపై వెళ్తున్న పోలీస్ కానిస్టేబుల్స్ కు సత్కారం ఘనంగా వీడ్కోలు



మధిర మే 27 (వుదయం ప్రతినిధి)

మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నందు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న సత్యనారాయణ, శ్రీనివాస్ రాజ్, వెంకటేశ్వరరావు లకు మధిర టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.రమేష్ మరియు పిఎస్ఐ నవిత మరియు సిబ్బంది పోలీస్ స్టేషన్ నందు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ డి.రమేష్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల విషయంలో సిబ్బంది ఎంతో నీతి నిజాయితీగా పని చేశారని ఎక్కడున్నా విధుల పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ ఉన్నత స్థానాలకు అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధిర టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.రమేష్ , పిఎస్ఐ నవిత,పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి.

**మహిళా సంఘాల సభ్యులకు 10 కోట్ల 20 లక్షల బ్యాంకు రుణాల చెక్కుల పంపిణీ.**

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**







ఖానాపురం మే 27 వుదయం ప్రతినిధి.బ్యాంకు రుణాలను ఉపయోగించుకొని స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సంఘంలోని మహిళలకు నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. చైతన్య మండల సమైక్య 16వ వార్షిక సర్వసభ్య సమావేశంను మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో ఏర్పాటు చేయగాఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని తెలుస్తూ ప్రారంభంలో మహిళా సంఘాలకు పావులా వడ్డీకి రుణాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని మరల వడ్డీ లేని రుణాలు అందించే ఘనత కూడా కాంగ్రెస్ పార్టీదెనన్నారు, మహిళా సంఘాల్లోని సభ్యులు సొంతంగా వ్యాపారం చేసుకొని అభివృద్ధి చెందుతున్న తుడి ప్రభావతి, తుడి దేవిక, ఎస్ కే యాకోబిలను నియోజకవర్గ ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించారు. అలాగే వీరిని ఆదర్శంగా తీసుకొని ఇంకా ఎక్కువ మంది మహిళలు సొంతంగా వ్యాపారం నిర్వహించుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులకు మంజూరైన 10 కోట్ల 20 లక్షల రూపాయల బ్యాంకు రుణాల చెక్కులను సంఘసభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు. సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే దొంతుకి చైతన్య మండల సమైక్య ఆధ్వర్యంలో పూల బొకేను ఎమ్మెల్యేకు అందించి ఘనంగా స్వాగతం పలికాపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, డిఆర్డిఏ అధికారి రేణుకాదేవి, ఎస్ఐ సిహెచ్ రఘుపతి, ఇన్చార్జ్ ఎంపీడీవో సునీల్ కుమార్ రాజ్, ఐపీఏపిఎం వేణుగోపాల్, ఏపీఎం సుధాకర్, మండల సమైక్య అధ్యక్షురాలు పోలోజు కవిత, కోశాధికారి పరిటాల కృష్ణకుమారి, కార్యదర్శి బండి జ్యోతి, డిప్యూటీ తాసిల్దార్ రేణుకరాజా, ఏఎస్ఓ సుగుణ, ఏవో భోగా శ్రీనివాస్, పిసిసి సభ్యుడు పెండెం రామానంద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, నాయకులు మండవ ప్రసాదరావు, మూడు పూల్ సింగ్, ఎస్.కె లాల్ సాబ్, చాంద్ పాషా, జాటోత్ పూలియా, బొమ్మగాని నవీన్ గౌడ్, ఎస్ కే కమాలుద్దీన్, కోరే రాములు, భూక్య నరసింహ సిబ్బంది సీసీలు బొమ్మిడి కరుణ, ఎండి నూర్నీస బేగం, నల్ల నరసయ్య, అకౌంటెంట్ బొమ్మగాని సంధ్యరాణి, కంప్యూటర్ ఆపరేటర్ ఏరుకొండ శ్రీను, వివో ఏలు కరుణ, శ్రీదేవి, శ్రీలత, సునీత, పద్మ, వివో అధ్యక్షులు, సభ్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యూజే (హెచ్-143) ప్రెస్ క్లబ్ సభ్యులకు సన్మానం...

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**



మెట్ పల్లి మే 27 (వుదయం విలేఖరి) టియుడబ్ల్యూజే (హెచ్–143) మెట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన లక్కం మల్లేశ్ యాదవ్ (ఆంధ్రప్రభ) ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ (10టీవీ) కోశాధికారి హరీష్ (సాక్షి) లను కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెట్ పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం నాయకులు కొమ్ముల రాజేశ్వర్ రెడ్డి వెల్ముల శ్రీనివాస్ రావు తధితరులు పాల్గొన్నారు

## విత్తనాల దుకణాల్ని తనిఖీ చేసిన అధికారులు



చంద్రుగొండ, మే27:( వుదయం ప్రతినిధి )మండల కేంద్రమైనా చంద్రుగొండలోని ఎరువులు, విత్తనాల విక్రయ దుకణాల్ని మంగళవారం వ్యవసాయశాఖ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అశ్వరావుపేట వ్యవసాయశాఖ ఏడిఏ రవికుమార్ మాట్లాడుతూ...... ప్రభుత్వ నిబంధనల ప్రకారం లైసెన్సుదు విత్తన కంపెనీ విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని, ప్రతి రైతుకు రశీదును ఇవ్వాలన్నారు. ఎరువులు, పురుగుమందులు, విత్తనాల స్టాకు డీలర్లు తమ షాపుల ఎదుట స్టాక్బోర్డులో వివరాలు ప్రతిరోజూ ఉంచాలన్నారు. రైతులు అడిగిన విత్తనాలను మాత్రమే ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఏఓ వినయ్, ఏఈఓలు పాల్గొన్నారు...